# ప్రజాభూమి

ఇది ప్రజల వెలుగు

Prajabhoomi Telugu Daily

www.prajabhoomi.com




ఒంటిమిట్ట శ్రీ కోదండరామ స్వామి ఆలయంలో మహా సంప్రోక్షణ ఉత్సవాలు వైభవంగా ప్రారంభం


విజయవాడ | సంపుటి:13 | సంచిక:268 | గురువారం | మార్చి 06, 2025 | ఎడిటర్:రామమోహన్ రెడ్డి అంకిరెడ్డిపల్లి | పేజీలు :8 | వెల:రూ 5/-


published from Vijayawada,Kakinada, Ananthapuramu, Kadapa, Eluru Circulated at AndhraPradesh & Telangana






-లవ్ యూ రాజాకు లాఠీ దెబ్బలు తప్పక పోయేనే..
-పోసాని ఇంకెన్ని పోలీస్ స్టేషన్ లు తిరగాలో..
-నోటి దూల ఇంత ప్రమాదమా రాజా..
-ఐ లవ్ యూ రాజా అంటుంటూ అడ్డంగా కూతలు కూస్తే..
-ఇంకెన్ని కోర్టు మెట్లక్కాలో కూడా తెలియక పోయా..
-హనీమూన్ ట్రిప్ లాగా జైల్ ట్రిప్ అయ్యగా రాజా..
-నిజ జీవితం సినిమా తీస్తే సూపర్ డూపర్..
-సినిమా నే నిజజీవితం అనుకుంటే సీటు చిరిగి పోలా
-విమర్శించాలి అది సహేతుకంగా ఉండాలి..
-మాట మాట్లాడాలి పద్దతి తప్పి కాదుగా..
-రాజకీయాలు శాస్వితం పదవులు శాస్వితం కాదుగా..

# ఓ రాజా..అతివీడకపోతే అనర్ధాలే రాజా!




-రాజకీయాలు రాజకీయాల్లాగే చూడాలి..
-అధికారం అన్నది శాస్వితం కాదు..
-ప్రజాస్వామ్య వ్యవస్థ శాస్వితం..
-స్వేచ్ఛ ఉందని చించుకుంటే చిత్తు చిత్తు అవ్వక తప్పదే..
-నాడు మీది... నేడు వారిది..రేపన్నది...?
-ఎంత పొరపాటు చేసావు పోసాని...
-నాడు మీది... నేడు వారిది..రేపన్నది...?
-ఎంత పొరపాటు చేసావు పోసాని...

(రామమోహన్ రెడ్డి, సంపాదకులు)

అతి వినయం ధూర్త లక్షణం అనే మాట వినే వుంటాం. ఎక్కువ వినయంగా నటించే వారు మంచివారు కాదనే అర్ధంలో దీనిని వాడుతుంటారు. వినయమే కాదు ఏ విషయం, అంశంలోనైనా "అతి"గా వ్యవహరించడం విపరీత అర్ధాలకు, దుష్ఫలితాలకు, దుష్పరిణామాలకు, విపత్తులకు దారి తీస్తుంది. మన పురాణాల్లో దీనికి సంబంధించిన నిదర్శనాలు ఎన్నో వున్నాయి.అతిగర్వం వల్ల శ్రీరాముడి చేతిలో రావణుడు మరణించాడు. కొడుకు దుర్యోధనుడిపై ధృతరాష్ట్రునికి గల అతి ప్రేమ కురువంశ నాశనానికి కారణమయ్యింది.

మిగతా 2లో





## ఢిల్లీలో అమిత్ షా, నిర్మలా సీతారామన్ లను కలిసిన సీఎం చంద్రబాబు

న్యూఢిల్లీ: ముఖ్యమంత్రి చంద్రబాబు ఢిల్లీ పర్యటనకు వెళ్లారు. ఢిల్లీ ఎయిర్ పోర్టులో ఆయనకు టీడీపీ ఎంపీలు స్వాగతం పలికారు. అనంతరం చంద్రబాబు కేంద్ర హోంమంత్రి అమిత్ షా, కేంద్ర ఆర్థిక శాఖ మంత్రి నిర్మలా సీతారామన్ లను కలిశారు. ఏపీకి చెందిన పలు అంశాలపై వారితో చర్చించారు. రాష్ట్రానికి రావాల్సిన నిధులు, విభజనకు సంబంధించిన పెండింగ్ అంశాలు, అమరావతి, పోలవరం తదితర అంశాలపై కేంద్రమంత్రులతో మాట్లాడారు. ఈ పర్యటనలో చంద్రబాబు వెంట కేంద్రమంత్రులు కింజరాపు రామ్మోహన్ నాయుడు, డాక్టర్ పెమ్మసాని చంద్రశేఖర్, ఎంపీలు సీఎం రమేశ్, వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి తదితరులు ఉన్నారు.



- పీఐబీ ఏడీజీ రాజిందర్ చౌదరి మీడియా ప్రచార కార్యక్రమాల బలోపేతం కోసం ప్రెస్ టూర్లు, మీడియా ముఖాముఖి సమావేశాల విధానంపై చర్చ

## విశాఖపట్నంలో ఐఎంపీసీసీ సమావేశం

ప్రజాభూమిప్రతినిధి,విజయవాడ, విశాఖపట్నం :

విశాఖపట్నంలోని 'ఆల్ ఇండియా రేడియో' కేంద్రంలో బుధవారం 'ఇంటర్ మీడియా పబ్లిసిటీ కోఆర్డినేషన్ కమిటీ' (ఐఎంపీసీసీ) సమావేశం జరిగింది. ప్రెస్ ఇన్ఫర్మేషన్ బ్యూరో, ఆంధ్రప్రదేశ్ ఆధ్వర్యంలో జరిగిన ఈ సమావేశానికి పీఐబీ ఏపీ రీజియన్ అదనపు డైరెక్టర్ జనరల్ (ప్రాంతీయ) రాజిందర్ చౌదరి అధ్యక్షత వహించారు.ఈ సందర్భంగా మాట్లాడిన రాజిందర్ చౌదరి, వివిధ ప్రభుత్వ రంగ సంస్థల మధ్య మెరుగైన సమన్వయం & సమాచార మార్పిడితో పాటు కమ్యూనికేషన్‌లో అవాంతరాలు & ప్రతికూల వార్తలను తగ్గించేందుకు ఒక ఉమ్మడి వేదికను అందించేందుకు ఐఎంపీసీసీ సమావేశమైందని అన్నారు.

మిగతా 2లో



## కోడి కత్తికి ఎక్కువ... గొడ్డలికి తక్కువని మేము అనొచ్చు...

### జగన్‌కు మంత్రి నాదెండ్ల కౌంటర్

ప్రజాభూమిప్రతినిధి,అమరావతి:-

ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి, వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అధినేత వైఎస్ జగన్‌పై మంత్రి నాదెండ్ల మనోహర్ మండిపడ్డారు. వైఎస్ జగన్ ఇష్టానుసారం చేసే వ్యాఖ్యలను ఖండిస్తున్నామని మంత్రి నాదెండ్ల మనోహర్ అన్నారు. తాము ఆరోపణలు చేయలేక కాదని... తమకు సభ్యత ఉందని చెప్పారు. వైనాట్ 175 అని 11సీట్లు రావడంతో జగన్‌కు మతిభ్రమించిందని ఎద్దేవా చేశారు. ''కోడి కత్తికి ఎక్కువ... గొడ్డలికి తక్కువ'' అని తాము కూడా అనొచ్చు కదా అని అన్నారు.ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి, వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అధినేత వైఎస్ జగన్‌పై జనసేన నాయకులు తీవ్ర స్థాయిలో మండిపడుతున్నారు. తాడేపల్లిలోని వైసీపీ కేంద్ర కార్యాలయంలో జగన్ మీడియాతో మాట్లాడుతూ... కూటమి ప్రభుత్వంపై విమర్శలు గుప్పించారు. ఈ సందర్భంగా డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ గురించి ఓ మీడియా ప్రతినిధి అడిగిన ప్రశ్నకు స్పందిస్తూ... ''ఆ మనిషి కార్పొరేటర్‌కు ఎక్కువ... ఎమ్మెల్యేకు తక్కువ... జీవితకాలంలో ఇప్పుడు ఒక్కసారి ఎమ్మెల్యే అయ్యాడు'' అని జగన్ విమర్శించారు. ఈ క్రమంలోనే జనసేన ముఖ్య నేత, ఏపీ మంత్రి నాదెండ్ల మనోహర్ తీవ్రంగా స్పందించారు. వైఎస్ జగన్ ఇష్టానుసారం చేసే వ్యాఖ్యలను ఖండిస్తున్నామని మంత్రి నాదెండ్ల మనోహర్ అన్నారు. తాము ఆరోపణలు చేయలేక కాదని... తమకు సభ్యత ఉందని చెప్పారు. వైనాట్ 175 అని 11సీట్లు రావడంతో జగన్‌కు మతిభ్రమించిందని ఎద్దేవా చేశారు. ''కోడి కత్తికి ఎక్కువ... గొడ్డలికి తక్కువ'' అని తాము కూడా అనొచ్చు కదా అని అన్నారు. జగన్ వర్క్ ఫ్రమ్ బెంగళూరు ఎమ్మెల్యే అని విమర్శలు గుప్పించారు.

మిగతా 2లో

## జగన్ ను క్షమించి వదిలేస్తున్నాం.... అసెంబ్లీలో కీలక ప్రకటన చేసిన స్పీకర్

2

## డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ కంటే ఎక్కువ భద్రతను జగన్‌కు కల్పిస్తున్నాం..

-మంత్రి నారా లోకేశ్



# పవన్ కల్యాణ్ కార్పొరేటర్‌కు ఎక్కువ.. ఎమ్మెల్యేకు తక్కువ

-గవర్నర్ ప్రసంగంతో పాటు, బడ్జెట్‌లోనూ 'పరనింద, ఆత్మస్తుతి'
-సూపర్‌సిక్స్, మేనిఫెస్టోలో 143 హామీల గురించి అడిగితే సమాధానం రాదు.
-ఈ 9 నెలల్లో 4 లక్షల ఉద్యోగాలు ఇచ్చినట్లు గవర్నర్ ప్రసంగంలో చూపారు
-ప్రతి నిరుద్యోగికి ఇప్పటికే రూ.72 వేలు బకాయి
-ప్రతి మహిళకు చంద్రబాబు రూ.36 వేల బాకీ
-ప్రతి రైతుకు రూ.40 వేలు ఎగనామం
-సూపర్‌సిక్స్ రూ.79,867 కోట్లు కావాలి, ఈ బడ్జెట్‌లో కేటాయించి రూ.17,179 కోట్లు మాత్రమే
-హామీలన్నీ ఎగ్గొట్టడానికి ఇప్పుడు చంద్రబాబు మళ్లీ అబద్దాలు, తప్పుడు ప్రచారం
-క్యాంప్ ఆఫీస్‌లో రాష్ట్ర బడ్జెట్‌పై వైయస్ జగన్‌మోహన్‌రెడ్డి మీడియా సమావేశం

2



ప్రజాభూమిప్రతినిధి,తాడేపల్లి:-

జనసేన అధినేత, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్‌పై వైసీపీ అధినేత, మాజీ సీఎం వైఎస్ జగన్ ఘాటు వ్యాఖ్యలు చేశారు. పవన్ కల్యాణ్ కార్పొరేటర్‌కు ఎక్కువ.. ఎమ్మెల్యేకు తక్కువ అంటూ సెటైర్లు వేశారు. పవన్ కల్యాణ్ తన జీవిత కాలంలో ఇప్పుడు ఎమ్మెల్యే అయ్యారని ఆయనకు ప్రతిపక్ష హోదా గురించి ఏమీతెలుసు అని ప్రశ్నించారు. 'అసెంబ్లీలో రెండే పక్షాలు ఉంటాయి. ప్రతిపక్షాన్ని గుర్తించకపోతే ఎలా? 175 మందిలో ఒకరికి ఇచ్చినట్టు టైమ్ ఇస్తామంటే ఎలా? సభలో ఇంతమంది సభ్యులు ఉంటేనే.. ప్రతిపక్ష హోదా ఉంటుందని ఎక్కడా రూల్ లేదు'అని వైఎస్ జగన్ చెప్పుకొచ్చారు.'చంద్రబాబుకు ప్రతిపక్ష హోదా నేనే ఇచ్చా. ఎంతసేపైనా మాట్లాడమని చంద్ర బాబు కు మైక్ ఇచ్చా. ఎమ్మెల్సీ ఎన్నికల్లోనూ చంద్రబాబు రిగ్గింగ్ చేశారు. ఉత్తరాంధ్ర టీచర్ ఓటర్లు బుద్ధి చెప్పారు'అని వైఎస్ జగన్ పేర్కొన్నారు.

ప్రజాభూమి

## కొండమ్మ తల్లి ఆలయంలో హుండీ చోరీ

ప్రజాభూమి పలాస:



కాశిబుగ్గ పలాస పిఎస్ పరిధిలోని సూది కొండలో మంగళవారం సాయంత్రం దొంగతనం జరిగింది కొండమ్మ తల్లి ఆలయంలోని తాళాలు తెరిచి లోపలికి చొరబడ్డ దుండగులు ఉండిని పగలగొట్టి హుండీలోని సుమారు 10.000 వేల రూపాయలు అపహరించారు పట్టపగలు జరగడంతో స్థానికులు భయం చెందుతున్నారు సోమవారం కాశీబుగ్గ పోలీసు లు కు సమాచారం అందించారు వెంటనే పోలీసులు ఘటన స్థలానికి చేరుకొని విచారణ చేపట్టారు ఆలయ అర్చకుడు ఇచ్చిన ఫిర్యాదు మేరకు పోలీసులు దుండగలను పట్టుకు నేందుకు రంగంలోకి దిగారు.



# ఓ రాజా..అతివీడకపోతే అనర్థాలే రాజా !

మొదటిపేజీ తరువాయి

అతిగా తినటం వలన అనేక అనారోగ్యాలు కలిగి ఆయుష్షు తగ్గుతుంది.అతిగా మాట్లాడే వారిపై గౌరవభావం సన్నగిల్లుతుంది. తొందరగా చులకన పాలవుతారు.అతి దానం వల్ల బలి చక్రవర్తి, కర్ణుడు నష్టపోయారు.ధనం, కీర్తి, అధికారం ఇలా దేని గురించి అతిగా ఆశపడిన అనార్థాలే కలుగుతాయి. అందుకే అతి సర్వత్ర వర్జయేత్ అని అంటారు సరిగ్గా సినీనటుడు, ఏపీమాజీ ఫిలిం డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ పోసాని కృష్ణ మురళీ విషయంలో అదే జరిగింది.పోసాని కృష్ణ మురళి ప్రధానంగా తెలుగు సినిమాలో రంగంలో పనిచేసే రచయిత, నటుడు, దర్శకుడు, నిర్మాత. ఇతను 100 పైగా తెలుగు చిత్రాలకు రచయితగా పనిచేసాడు. వ్యాపారపరంగా విజయవంతమైన చిత్రాలకు దర్శకత్వం వహించాడు. 2009లో చిలకలూరి పేట నియోజకవర్గం నుండి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర శాసన ఎన్నికలలో పోటీ చేసి, ఓటమి పాలయ్యాడు. ఎదటి వ్యక్తి పేరేదైనా, రాజా అంటూ అతణ్ణి సంబోధించే ఒక మేనరిజమును సినిమాల్లో ప్రవేశపెట్టి దానికి ప్రాచుర్యం తెచ్చాడు. రాజా అనే నామవాచకానికి సర్వనామంగా ప్రాచుర్యం తెచ్చాడు.ఆ రాజా నామ వాచకమే అతన్ని సర్వ నాశనం చేసే స్థాయికి దిగజార్చింది. "అనువుగాని చోట నధికులమనరాదుకొంచెముండుటెల్ల కొదువగాదు కొండ అద్దమందు కొంచమై యుండదా..?విశ్వదాభిరామ.. వినుర వేమ..!"మనకు తగని ప్రదేశంలో, మనల్ని మనం గొప్పవారమని చెప్పుకోవడం ఎంతమాత్రం మంచిది కాదు. మనకు గల గొప్పతనమును, ఆధిక్యతను ప్రదర్శించకపోయినంత మాత్రాన మన ఔన్నత్యము నకు ఎలాంటి భంగమూ కలుగదు.కొండ ఎంత పెద్దదైననూ అద్దంలో చూసినప్పుడు చిన్నదిగానే కనిపిస్తుంది కదా..! అయినంత మాత్రాన కొండ చిన్నది అయిపోదు. అలాగే... మన గొప్పతనం, మనమే చెప్పుకోనంత మాత్రాన తగ్గిపోదని పై పద్యం యొక్క భావం.ఈ పరమార్థాన్ని మరిచిన పోసాని తన పదవి కాలంలో రాజా అంటూ రాజకీయ పరమైన అంశాలలో అతి ఎక్కువ గా ఆనాటి ప్రతిపక్ష పార్టీలపై పెద్ద ఎత్తున ప్రసంగాలు ఇచ్చారు.దాని ఫలితం పదే పదే కేసులు నమోదు కావడంతో పదే పదే పరాయి రాష్ట్రం నుంచి వచ్చి పదే పదే కోర్టులు చుట్టు తిరగాల్సిన పని వచ్చింది.

సినిమా ప్రపంచంలో చెరగని ముద్ర వేసుకుని ఉండి ఏది మాట్లాడిన అక్కడ చెల్లుబాటు అయ్యేదేమో... సర్దుబాటు అయ్యేదేమో. కానీ ఇక్కడ రాజకీయ జీవితం పూర్తిగా భిన్నంగా ఉంటుందనేది గ్రహించక గట్టిగా మాట్లాడితే ఇప్పుడు గూబగుయ్యి మనేల పరిస్థితి ఏర్పడింది. గత ప్రభుత్వం లో వైసీపీ అధినేత జగన్ మోహన్ రెడ్డి మరో 30 సంవత్సరాలు మనమే ఉండబోతున్నాం అంటుంటే అయ్యగారి కి ఒంటిమీద అంగీలు కూడా నిలవకుండా అతిగా మాట్లాడారు.అందుకు మూల్యం చెల్లించు కుంటున్నారు ఆనాడే వైసీపీ లో ఉంటూ ఏపీ ఫిల్మ్ డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ హోదాలో టీడీపీ అధినేత చంద్రబాబు నాయుడు, జనసేన అధినేత పవన్ కళ్యాణ్ పై అనుచితంగా వ్యాఖ్యలు చేశారు పోసాని కృష్ణమురళి. కాలం మారింది ప్రజలు కూటమి ప్రభుత్వం వైపు మొగ్గు చూపారు. నాడు సినిమా డైలాగ్ లాగా గొంతు చించు కున్నారు ఇప్పుడు సీటు చిరిగి పోయేలా పరిస్థితి తయారు అయ్యింది. ఆయినా పోసాని పవన్ కళ్యాణ్ గురించి అత్తారింటికి దారేది సినిమా లో చూసి కూడా అది సినిమాలే నిజ జీవితంలో అలా కొట్టడు లే అనుకుని కారుకూతలు కూస్తే చట్టం తన పని తాను చేసుకుంటూ పోతుంది. రాజంపేట తో మొదలైన పోసాని రాజా ప్రయాణం నరసరావుపేట నుండి కర్నూలు ఇలా మొత్తం 17 కేసులు నమోదయ్యాయి. దీనితో కొత్త పెళ్లికొడుకు హనీమూన్ ట్రిప్ కు పోయినట్లు పోసాని కూడా నవ్యాంధ్రప్రదేశ్ కోర్టుల చుట్టూ తిరగాల్సిన పరిస్థితి ఏర్పడింది.

# డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ కంటే ఎక్కువ భద్రతను జగన్‌కు కల్పిస్తున్నాం..

ప్రజాభూమిప్రతినిధి,అమరావతి:-

వైసీపీ అధినేత జగన్ భద్రతపై రాష్ట్ర విద్యాశాఖ మంత్రి నారా లోకేశ్ ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. వైఎస్ జగన్‌కు భారీ భద్రత కల్పిస్తున్నట్లు చెప్పుకొచ్చారు. జగన్‌కు కూటమి ప్రభుత్వం సరైన భద్రత కల్పించడం లేదు అంటూ వస్తున్న విమర్శలను అసెంబ్లీ సాక్షిగా ప్రకటించారు. వైసీపీ నేతలు.. .ఎమ్మెల్యేలు జగన్ భద్రతపై చేస్తున్న ఆరోపణలలో ఏమా త్రం వాస్తవం లేదు అని చెప్పుకొచ్చారు. డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ కంటే ఎక్కువ భద్రతను వైఎస్ జగన్‌కు కల్పిస్తున్నట్లు మంత్రి నారా లోకేశ్ తెలియజేశారు.వైసీపీ అధినేత, పులివెందుల ఎమ్మెల్యే వైఎస్ జగన్‌కు కూటమి ప్రభు త్వం జెడ్ ప్లస్ కేటగిరి సెక్యూరిటీ కల్పిస్తున్నాము అని రాష్ట్ర విద్యాశాఖ మంత్రి నారా లోకేశ్ తెలిపారు. జగన్ భద్రతపై వైసీపీ నేతలు చేస్తున్న ఆరోపణలు సత్యదూరం అని చెప్పుకొచ్చారు. కూటమి ప్రభుత్వం రాజకీయ కక్ష సాధింపు చర్యలకు పాల్పడదని చెప్పుకొచ్చారు. అలాంటిది వ్యక్తిగత కక్షలకు ఎందుకు వెళ్తుందని ప్రశ్నించారు. వైసీపీ అధినేత వైఎస్ జగన్‌కు పూర్తి భద్రత కల్పిస్తున్నట్లు చెప్పుకొచ్చారు. భద్రతపై ఆరోపణల్లో ఏమాత్రం వాస్తవం లేదు అని మంత్రి నారా లోకేశ్ ధ్వజమెత్తారు.వైఎస్ జగన్‌కు ప్రతిపక్ష హోదా ఇచ్చే అంశంపైనా మంత్రి నారా లోకేశ్ స్పందించారు. వైసీపీ హయాంలో ఐదుగురు ఎమ్మెల్యేలను లాగేస్తే చంద్రబాబుకు ప్రతిపక్ష హోదా కూడా పోతుందని శాసనసభ సాక్షిగా గతంలో వైఎస్ జగన్ చేసిన వ్యాఖ్యలను గుర్తు చేశారు. సంఖ్యాబలం లేకపోతే ప్రతిపక్ష హోదా ఇవ్వడం కుదరదని ఇది అందరికీ తెలిసిందేనని చెప్పుకొచ్చారు. ప్రతిపక్ష హోదాకు ఎంత బలం ఉండాలో పార్లమెంట్ 121సీ నిబంధనలో స్పష్టంగా ఉందని మంత్రి లోకేశ్ స్పష్టం చేశారు. ఎవరిని ఎక్కడ ఉంచాలో..ఎలా ఉంచాలో అనేది ప్రజలు డిసైడ్ చేస్తారని...గత ఎన్నికల్లో వైసీపీకి ప్రతిపక్ష హోదా కూడా ఇవ్వకుండా చేశారని మంత్రి లోకేశ్ చెప్పుకొచ్చారు. చట్టసభల్లో అర్థవంతమైన చర్చలు జరిగితేనే ప్రజలకు మేలు జరుగుతుందని అందులో ఎలాంటి సందే హం లేదు అని మంత్రి నారా లోకేశ్ అభిప్రాయపడ్డారు.అసెంబ్లీ సమావేశాల ప్రారంభం రోజు ఉభయ సభలను ఉద్దేశించి గవర్నర్ జస్టిస్ అబ్దుల్ నజీర్ ప్రసంగిస్తే ఆ ప్రసంగానికి అడుగడుగునా వైసీపీ అడ్డుతగి లింది అని మంత్రి నారా లోకేశ్ ఆరో పించారు. అసెంబ్లీలో గవర్నర్ ప్రసంగాన్ని డిస్టర్బ్ చేసి వైసీపీ సభ్యులు వెళ్లిపోయారని విరుచుకుప డ్డారు. టీడీపీ సైతం ప్రతిపక్షంలో ఉందని ఆ నాడు వైసీపీలా వ్యవహరించలేదు అని చెప్పుకొచ్చారు. టీడీపీ సభ్యులు కేవలం బెంచీల వద్దే ఉండి ధర్నా చేశారని... పోడియం వద్దకు రాలేదని మంత్రి నారా లోకేశ్ గుర్తు చేశారు.ఇకపోతే వైసీపీ అధినేత వైఎస్ జగన్‌కు కూటమి ప్రభుత్వం సరైన భద్రత కల్పించడం లేదు అని వైసీపీ ఆరోపిస్తోంది. కుట్రలో భాగంగానే జగన్ పర్యటనలలో భద్రతను నిర్లక్ష్యం చేశారని ఆరోపించింది. ఈ మేరకు గవర్నర్ జస్టిస్ అబ్దుల్ నజీర్‌కు సైతం వైసీపీ సభ్యులు ఫిర్యాదు చేసిన సంగతి తెలిసిందే. అంతేకాదు డీజీపీకి సైతం వైసీపీ ఫిర్యాదు చేసింది. అనం తరం జగన్‌కు కేంద్ర బలగా లతో భద్రతను కల్పించాలని కోరుతూ కేంద్ర హోం శాఖకు వైసీపీ లేఖలు సైతం రాసింది. వైసీపీ చేస్తున్న ఈ ఆరోపణలను మంత్రి నారా లోకేశ్ అసెంబ్లీ సాక్షిగా ఖండించారు. డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ కంటే ఎక్కువ భద్రతను జగన్ కు కల్పిస్తున్నట్లు స్పష్టం చేశారు. జగన్‌కు జడ్ ప్లస్ కేటగిరీ సెక్యూరిటీని కల్పిస్తున్నామని..ఇకనైనా వైసీపీ నేతలు అసత్య ఆరోపణలు మానుకోవాలని మంత్రి నారా లోకేశ్ సూచించారు.

## నాగార్జునసాగర్ ప్రాజెక్టు ఎడమ కాలువ కింద వాటా ప్రకారం సాగునీటిని విడుదల చేయాలి

### అసెంబ్లీ లో ఎమ్మెల్యే వసంత విజ్ఞప్తి!

ఎన్టీఆర్ జిల్లా ప్రజాభూమి ప్రతినిధి



మైలవరం నియోజకవర్గం ఎమ్మెల్యే వసంత వెంకట కృష్ణ ప్రసాద్ బుధవారం నాగార్జునసాగర్ ప్రాజెక్టు ఎడమ కాలువ కింద వాటా ప్రకారం సాగునీటిని విడుదల చేయాలని అసెంబ్లీలో విజ్ఞప్తి చేశారు.ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర శాసనసభలో ఎమ్మెల్యే వసంత మాట్లాడుతూ నాగార్జునసాగర్ ఎడమ కాలువ పరిధిలో జోన్ 3 కింద మైలవరం నియోజకవర్గంలో పాటు తిరువూరు, నూజివీడు, తదితర ప్రాంతాలు ఉన్నాయన్నారు.అలాగే దీనికి సంబంధించి హక్కుగా 32 టీఎంసీల ఎన్.ఎస్.పి జలాలు కేటాయించబడ్డాయన్నారు. ఈ ఏడాది వివిధ సందర్భాలలో 18 టి.ఎం.సీల నీరు మాత్రమే విడుదల చేశారని అన్నారు. ఇది కూడా పేరుకు మాత్రమే 18 టి.ఎం.సిల నీరు ఉన్నాయన్నారు.అలాగే సాగర్ కాలువ నుంచి విడుదల అయ్యే నీటిలో జరిగే నష్టాలు అన్నింటినీ మనకు వాటా ప్రకారం విడుదల చేసే నీటిలో తగ్గిస్తున్నారన్నారు. ఈ 18 టి.ఎం.సిల నీరు కూడా నికరంగా 12 టి.ఎం.సీల జలాలు కూడా రావడం లేదని,ఈ 12 టి.ఎం.సిల నీరు కూడా చాలా విడతలుగా విడుదల చేసినందున, నికరంగా రానందువల్ల మొదటి పొలాలకు మాత్రమే సాగునీరు అందుతుందని, చివరి పొలాలకు నీరు అందటం లేదన్నారు.గడచిన ఆగస్టులో వచ్చిన వరదల వల్ల ఈ ప్రాంత రైతులు తీవ్రంగా నష్టపోయారని ఆవేదన వ్యక్తం చేశారు. ఇంకా మన వాటా, హక్కు ప్రకారం 13 టీ.ఎం.సీల నాగార్జునసాగర్ ప్రాజెక్టు జలాలు విడుదల చేయవలిసి ఉందన్నారు.ప్రస్తుతం వ్యవసాయ సీజన్ ముగుస్తోందని,ఆరుతడి పంటలకు సాగునీరు అత్యవసరం అని పేర్కొన్నారు. ఇదే విషయంపై మంత్రి ని అలాగే ఈ.ఎన్.సి ని ఇప్పటికే కలిసి విజ్ఞప్తి చేసినట్లు పేర్కొన్నారు.ఈ సభ ద్వారా కూడా మరోసారి వారికి విజ్ఞప్తి చేస్తున్నట్లు పేర్కొన్నారు.నాగార్జున సాగర్ ప్రాజెక్టు ఎడమ కాలువ కృష్ణా జలాలను విడుదల చేసి, జోన్ 3 పరిధిలోని ఆరుతడి సాగునీరు అందించాలని ఎమ్మెల్యే వసంత కోరారు.ఈ అవకాశం కల్పించిన శాసనసభ స్పీకర్ కు ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలిపారు.

## జగన్ ను క్షమించి వదిలేస్తున్నాం.... అసెంబ్లీలో కీలక ప్రకటన చేసిన స్పీకర్

ప్రజాభూమిప్రతినిధి,అమరావతి:-

తనకు ప్రతిపక్ష నేత హోదా ఇస్తేనే అసెంబ్లీకి వస్తానని వైసీపీ అధినేత జగన్ చెబుతున్న సంగతి తెలిసిందే. ప్రతిపక్ష నేత హోదా ఉంటేనే సభలో ఎక్కువ సమయం మాట్లాడే అవకాశం ఉంటుందని ఆయన అంటున్నారు. ఈ నేపథ్యంలో, జగన్ కు ప్రతిపక్ష నేత హోదా అంశంపై స్పీకర్ అయ్యన్నపాత్రుడు అసెంబ్లీలో కీలక ప్రకటన చేశారు. కనీసం 18 మంది ఎమ్మెల్యేలు ఉంటే తప్ప ప్రతిపక్ష హోదా రాదని చట్టం చెబుతోందని అయ్యన్నపాత్రుడు తన ప్రకటనలో పేర్కొన్నారు. ప్రతిపక్ష హోదా కోసం జగన్ తప్పుడు ప్రకటనలు చేస్తున్నారని ఆరోపించారు. సభాపతికి దురుద్దేశాలు ఆపాదించడం అంటే సభా నియమావళి ఉల్లంఘన కిందకే వస్తుందని స్పష్టం చేశారు. జగన్ అన్నీ తెలిసే అబద్ధాలు ఆడుతున్నారని, ఆయనను క్షమించి వదిలేస్తున్నామని తెలిపారు. జగన్ మాటలను ప్రేలాపనలుగా భావిస్తున్నామని అన్నారు.

## విశాఖపట్నంలో ఐఎంపీసీసీ సమావేశం

మొదటిపేజీ తరువాయి

కేంద్ర & రాష్ట్ర మీడియా విభాగాలు, ప్రభుత్వ రంగ విభాగాలు వంటి ప్రతి సంస్థలో చేపడుతున్న వివిధ కార్యకలాపాలు, చొరవలను చాటి చెప్పడం కూడా ఈ సమావేశం లక్ష్యం.మంచి పీఆర్ నెట్‌వర్క్‌ను అభివృద్ధి చేయాల్సిన అవసరాన్ని నొక్కి చెప్పిన శ్రీ రాజిందర్ చౌదరి, ప్రజలకు తెలియజెప్పాల్సిన వివిధ కార్యకలాపాల కోసం ప్రజలకు మీడియాను మరింత చేరవ చేయాలన్నారు. ఇందుకోసం నిర్దిష్ట ప్రాజెక్టులకు ప్రెస్ టూర్‌ల వంటివి విలువైన విధానంగా ఉంటాయని సూచించారు.స్థానిక మీడియా యూనిట్లు, దూరదర్శన్, డీఐపీఆర్, ఎన్‌టీపీసీ, హిందూస్థాన్ షిప్‌యార్డ్ లిమిటెడ్, ఇండియా పోస్ట్, నెహ్రూ యువ కేంద్ర సంఘటన్, ఆల్ ఇండియా రేడియో మొదలైన కేంద్ర ప్రభుత్వ విభాగాల అధిపతులు, ప్రతినిధులు ఐఎంపీసీసీ సమావేశంలో పాల్గొన్నారు.ఈ విభాగాల ప్రతినిధులు ఐఎంపీసీసీ సభ్యులు తెలుసుకోవలసిన & ప్రోత్సహించాల్సిన ముఖ్యమైన అంశాలు, సంఘటనలపై విలువైన అభిప్రాయాలు, అనుభవాలను పంచుకున్నారు.

# పవన్ కళ్యాణ్ కార్పొరేటర్‌కు ఎక్కువ.. ఎమ్మెల్యేకు తక్కువ

ప్రజాభూమిప్రతినిధి,తాడేపల్లి:-

కూటమి ప్రభుత్వ పాలనలో సంక్షేమం పేరుతో ప్రతీ వర్గాన్ని చంద్రబాబు మోసం చేశారని, బడ్జెట్ గారడీతో అది బయటపడిందని వైయస్ఆర్‌సీపీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్ మోహన్‌రెడ్డి అన్నారు. మోసం చేసిన చంద్రబాబు ముఖ్యమంత్రిగా కొనసాగించడం ధర్మమేనా అని ప్రశ్నించారు. సూపర్ సిక్స్, 143 హామీల కోసం రెండు బడ్జెట్లలో అరకొర కేటాయింపులు చేశారు. అన్నిరకాలుగా మోసం చేసిన తీరు తేటతెల్లంగా కనిపిస్తోందన్నారు. బాబు ష్యూరిటీ.. భవిష్యత్తు గ్యారెంటీ కాస్త బాబు ష్యూరిటీ.. మోసం గ్యారెంటీ అయ్యిందని ధ్వజమెత్తారు. ఎన్నికలకు ముందు సూపర్ సిక్స్, సెవెన్ అంటూ ఊదరగొట్టారని, చంద్రబాబు దత్తపుత్రుడు కలిసి మేనిఫెస్టో రిలీజ్ చేసి అధికారంలోకి వచ్చాక ఆ హామీలు ఎగ్గొట్టేందుకు ఇప్పుడు తప్పుడు ప్రచారం, అబద్ధాలు చేస్తున్నారని వైయస్ జగన్ మండిపడ్డారు. ఇటీవల అసెంబ్లీలో ప్రవేశపెట్టిన రాష్ట్ర బడ్జెట్‌పై వైయస్ జగన్ మోహన్ రెడ్డి తన క్యాంపు కార్యాలయంలో సుదీర్ఘంగా మీడియాతో మాట్లాడారు.చంద్రబాబు ఇప్పటికి రెండుసార్లు బడ్జెట్ ప్రవేశపెట్టారు. వాటిని గమనిస్తే, కనిపించేది ఏమిటంటే, చంద్రబాబుగారు అన్ని రకాలుగా ప్రజలను మోసం చేసిన తీరు స్పష్టంగా కనిపిస్తుంది. ఎన్నికల ముందు బాబు ష్యూరిటీ. భవిష్యత్ గ్యారెంటీ. ఎన్నికల తర్వాత అది బాబు ష్యూరిటీ. మోసం గ్యారెంటీ అని స్పష్టం అవుతుంది. 'పరనింద. ఆత్మస్తుతి'. గవర్నర్ ప్రసంగంతో పాటు, బడ్జెట్‌లోనూ అదే ఎంతసేపూ జగన్‌పాలన మీదే విమర్శలు. కానీ ఎన్నికల ముందు ఇచ్చిన హామీల విషయం ఏమిటన్నది మాత్రం చెప్పరు.సూపర్‌సిక్స్, మేనిఫెస్టోలో 143 హామీల గురించి అడిగితే సమాధానం రాదు. ఏది చెప్పినా అబద్ధం. ఏది చెప్పినా మోసం.యువతకు ఉద్యోగాలకు సంబంధించి ఇచ్చిన హామీ. నిరుద్యోగులకు నెలకు రూ.3 వేల నిరుద్యోగ భృతి. 20 లక్షల ఉద్యోగాలు ఇచ్చేవరకు అది ఇస్తామన్నారు.కానీ, గత ఏడాది బడ్జెట్‌లో ఆ ప్రస్తావన లేదు. అందుకోసం రూ.7200 కోట్లు కావాలి. 20 లక్షల యువతకు నెలకు రూ.3 వేల చొప్పున ఇవ్వడానికి ఆ మొత్తం కావాలి. కానీ, ఈ ఏడాది బడ్జెట్‌లో కూడా ఒక్క రూపాయి కూడా ఇవ్వలేదు. కానీ, గవర్నర్ ప్రసంగం కాపీ తెలుగులో చూస్తే, ఈ 9 నెలల్లో 4 లక్షల ఉద్యోగాలు ఇచ్చినట్లు చూపారు. ప్రింట్ చేసి మరీ, గవర్నర్ ప్రసంగంలో చూపారు. చెప్పారు.(అంటూ.. గవర్నర్ ప్రసంగం కాపీ చూపారు. అందులో ఏం రాశారనేది చదివి వినిపించారు.) ఇది గవర్నర్ ప్రసంగంలో పెట్టిర మ్యాటర్. అంతటితో వారి మోసం ఆగిపోలేదు.

ఉద్యోగాలపైనా పచ్చి అబద్ధాలు:

బడ్జెట్ సందర్భంగా 2014–25 రెండవ సామాజిక ఆర్థి సర్వేలో కూడా ఏం చెప్పారంటే..ఎంఎస్‌ఎంఈ సెక్టార్‌లో 2024–25కి సంబంధించి 27,07,752 ఉద్యోగాలు కల్పించినట్లు ప్రకటించారు.

– ఎంత దారుణ మోసం. నెలకు రూ.3 వేల నిరుద్యోగ భృతి ఇవ్వకుండా, ఏకంగా అన్ని లక్షల ఉద్యోగాలు ఇచ్చినట్లు చెప్పడం పచ్చి మోసం. ప్రతి నిరుద్యోగికి ఇప్పటి వరకు గత ఏడాది రూ.36 వేలు ఇవ్వకుండా మోసం చేశాడు. ఈ ఏడాది కూడా ఇవ్వడం లేదు. అంటే ప్రతి పిల్లాడికి ఇప్పటికే రూ.72 వేలు బకాయి. అంత మోసం. దగా. వంచన. ఇటు ఉద్యోగాలు లేవు. నిరుద్యోగ భృతిలేదు. మరోవైపు ఉన్న ఉద్యోగాలు తీసేస్తున్నారు. 2019 జూన్‌లో ప్రమాణ స్వీకారం చేస్తే, అక్టోబరు 2 నాటికి గ్రామ, వార్డు సచివాలయాల్లో 1.36 లక్షల ఉద్యోగాలు, మరో 2.66 లక్షల వాలంటీర్లు, ఆప్కాస్ ద్వారా మరో 96 వేల ఉద్యోగాలు ఇచ్చాం. ఆర్టీసీలో 58 వేల మంది ఉద్యోగులను ప్రభుత్వంలో విలీనం చేశాం. 5 ఏళ్లలో మా ప్రభుత్వ హయాంలో ఇచ్చిన మొత్తం ప్రభుత్వ ఉద్యోగాలు అన్నీ చూస్తే.. 6,31,310 లార్జ్ అండ్ మెగా సెక్టార్‌లో కల్పించిన ఉద్యోగాలు చూస్తే.. 1.02 లక్షల ఉద్యోగాలు, ఎంఎస్‌ఎంఈ సెక్టార్‌లో 32,79,970 ఉద్యోగావకాశాలు కల్పించాం. అలా ఆ 5 ఏళ్లలో మేము ఇచ్చిన, కల్పించిన మొత్తం ఉద్యోగాలు చూస్తే.. 40 లక్షలకు పైగా ఉద్యోగాలు ఇచ్చాం. ఇది సామాజిక ఆర్థిక సర్వేలోనే ఉంది. అప్పటి సర్వేలో ఈ వివరాలు చాలా స్పష్టంగా ఉన్నాయి. ఉద్యోగాల కల్పనలో ఏ ప్రభుత్వం చిత్తశుద్ధితో ఉందని చెప్పడానికి ఇది నిదర్శనం. వీరు (ఈ ప్రభుత్వం) ఉద్యోగాలు ఇవ్వడం, ఉద్యోగావకాశాలు కల్పించకపోగా, పారిశ్రామికవేత్తలను బెదిరించి పంపేస్తున్నారు. కడపలో జిందాల్ స్టీల్ కంపెనీని వెళ్లగొట్టారు. అరబిందోను కూడా పంపిస్తున్నారు. ఈ రెండు బడ్జెట్లలో కలిపి ప్రతి నిరుద్యోగికి రూ.72 వేలు బాకీ. 18 నుంచి 60 ఏళ్ల వరకు ఉన్న ప్రతి మహిళకు నెలకు రూ.1500 చొప్పున ఏడాదికి రూ.18 వేలు ఆడబిడ్డ నిధి కింద ఇస్తామన్నారు. మొన్న 2.07 మంది మహిళా ఓటర్లలో 60 ఏళ్లు నిండిన వారిని తీసేస్తే.. 1.80 కోట్ల మంది మిగులుతారు. వారికి ఏటా రూ.18 వేల చొప్పున ఇవ్వడానికి రూ.32,400 కోట్లు కావాలి.

– కానీ, ఈ బడ్జెట్‌లో మీరు కేటాయించింది సున్నా. అంటే రెండేళ్లకు కలిపి చంద్రబాబు ప్రతి మహిళకు రూ.36 వేల బాకీ. మహిళలకు ఉచిత బస్సు. ఏడాదికి మహా అయితే రూ.3500 కోట్లు అవుతుంది. గత ఏడాది అమలు లేదు. ఈ ఏడాది బడ్జెట్‌లో కూడా ప్రస్తావించలేదు.మా రాయలసీమ మహిళలు విశాఖ చూడాలని ఎదురు చూస్తున్నారు. ఆంధ్ర నుంచి అందరూ విజయవాడ, అమరావతి చూడాలనుకుంటున్నారు. కానీ, ఇలాంటి చిన్న హామీ కూడా నెరవేర్చకుండా చంద్రబాబుగారు తన నైజం చూపుతున్నారు. ఈ రెండేళ్లలో మహిళలకు ఉచిత బస్సు అమలు చేయకుండా రూ.7 వేలు బకాయి పడ్డారు.

తల్లికి వందనం. పచ్చి మోసం:

స్కూల్‌కు వెళ్లే ప్రతి విద్యార్థికి ఏడాదికి రూ.15 వేల చొప్పున, ఇంట్లో ఎంత మంది పిల్లలు ఉంటే, అంత మందికి ఇస్తామంటూ తల్లికి వందనం అని ప్రకటించారు. గొప్పగా ప్రచారం చేశారు. తొలి బడ్జెట్‌లో కేటాయించింది రూ.5,386 కోట్లు. కానీ ఒక్క రూపాయి కూడా ఇవ్వలేదు. నిజానికి అందుకు రూ.13 వేల కోట్లు కావాలి. కానీ, ఆయనకు చిత్తశుద్ధి లేదు. అరకొర కేటాయించినా, ఒక్క రూపాయి ఇవ్వలేదు. ఈ ఏడాది బడ్జెట్‌లో రూ.9,407 కోట్లు కేటాయిస్తున్నట్లు చూపారు. కానీ, బడ్జెట్ డిడ్స్‌లో ఆ మొత్తాన్ని రూ.8,278 కోట్లుగా చూపారు. యూడీఐఎస్‌ఈ (యూనిఫైడ్ డిస్ట్రిక్ట్ ఇన్ఫర్మేషన్ సిస్టమ్ ఫర్ ఎడ్యుకేషన్)లో జిల్లాల్లో ఎన్ని స్కూళ్లు ఉన్నాయి. ఎంత మంది పిల్లలు అనేది జిల్లాల కలెక్టర్లు వివరాలు పెడతారు. యూడీఐఎస్‌ఈ రిపోర్టు ప్రకారం చూస్తే, 87,41,885 మంది పిల్లలు చదువుతున్నారు. వారికి రూ.15వేల చొప్పున ఇవ్వడానికి రూ.13,112 కోట్లు కావాలి. కానీ కేటాయించింది తొలి ఏడాది రూ.5386 కోట్లు. రెండో ఏడాది కేటాయింపులో ఒకటి, బడ్జెట్ డిమాండ్స్‌లో మరో విధంగా ఉంది. ఈ ఒక్క పథకం ద్వారా ప్రతి పిల్లాడికి రూ.15 వేల చొప్పున బాకీ. ఈ ఏడాది కూడా లెక్క వేసుకుంటే రూ.30 వేల బాకీ అన్నమాట. అంటే చిన్న పిల్లలను కూడా వదలకుండా బకాయి పెట్టడం హేయం. ఇది అస్సలు బాలేదు.

వైసీపీ పాలనలో 6.31 లక్షల ఉద్యోగాలు కల్పించాం

ఉద్యోగాలు కల్పిస్తామంటూ ఎన్నికల ప్రచారంలో ఊదరగొట్టిన కూటమి ప్రభుత్వం ఉద్యోగాల సంగతి అటుంచితే ఉన్న ఉద్యోగాలను కూడా తీసేస్తోంది అని వైఎస్ జగన్ ఆరోపించారు. తమ ప్రభుత్వం ఏర్పడిన 4నెలల్లోనే 1.30లక్షల ఉగ్యోగాలు ఇచ్చినట్లు చెప్పుకొచ్చారు. 2.66 లక్షల మంది వాలంటీర్లను నియమించామని... APCOS ద్వారా 96 వేల మందికి ఉద్యోగాలు కల్పించినట్లు స్పష్టం చేశారు. ఆర్టీసీ విలీనం ద్వారా 58 వేల ఉద్యోగాలను రెగ్యులరైజ్ చేసినట్లు తెలిపారు. వైసీపీ పాలనలో మొత్తం 6.31 లక్షల ప్రత్యక్షంగా పరోక్షంగా ఉద్యోగాలు కల్పంచామని వైసీపీ అధినేత, మాజీ సీఎం వైఎస్ జగన్ స్పష్టం చేశారు.

చంద్రబాబును సీఎంగా కొనసాగించాలా?

ఢిల్లీలో బీజేపీకి మూడు సీట్లు ఉన్నా ఆమ్ ఆద్మీ పార్టీ ప్రతిపక్ష హోదా ఇచ్చిందని వైసీపీ అధినేత వైఎస్ జగన్ గుర్తు చేశారు. కానీ ఏపీలోని కూటమి ప్రభుత్వం అందుకు భిన్నంగా వ్యవహరిస్తోంది అని ధ్వజమెత్తారు. అంతేకాదు వైసీపీ వాళ్లకు ఏ పనులూ చేయొద్దు అంటూ సీఎం చంద్రబాబు నాయుడు చేసిన వ్యాఖ్యలపై జగన్ తీవ్ర స్థాయిలో మండిపడ్డారు. 'పథకాలు ఇవ్వడానికి ఇదేమైనా చంద్రబాబు సొమ్మా? ప్రజల సొమ్ముతో ప్రభుత్వం నడుస్తోంది. పక్షపాతానికి, రాగద్వేషాలకు అతీతంగా పరిపాలన చేస్తానని ప్రమాణం చేసిన చంద్రబాబు నాయుడు ఇప్పుడేమో బహిరంగంగా పథకాలు ఇవ్వొద్దంటున్నారు'అని ధ్వజమెత్తారు. ఇలాంటి మనిషిని సీఎంగా కొనసాగించడం ధర్మమేనా? గవర్నర్, జడ్జిలు ఆలోచించాలి' అని వైసీపీ అధినేత వైఎస్ జగన్ విరుచుకుపడ్డారు.

## కోడి కత్తికి ఎక్కువ... గొడ్డలికి తక్కువని మేము అనొచ్చు...

మొదటిపేజీ తరువాయి

''జనరల్‌గా శాసనసభ్యులు అసెంబ్లీ సమావేశాలు అయిపోయిన తర్వాత వారి నియోజకవర్గాలకు వెళ్లి అక్కడి పనులు చూసుకుంటారు. ప్రజలకు అందుబాటులో ఉంటారు. ఆయన (జగన్) మాత్రం శాసనసభకు రాడు... తరుచుగా బెంగళూరు మాత్రం వెళతారు. వాళ్లు ఏ విధంగా ప్రజా సమస్యలపై నిలబడతారు?. ప్రజలు శాసనసభ్యుడిగా ఎన్నుకోన్నప్పుడు... వారిని గౌరవించాలి కదా. ఇలా ప్రెస్ మీట్ పెట్టి పవన్ కల్యాణ్‌పై విమర్శలు చేయడం క్రిమినల్ మైండ్. మేము కూడా ఆయనను కోడి కత్తికి ఎక్కువ... గొడ్డలికి తక్కువ అని అనొచ్చుగా. ఏ విధంగా బాబాయి హత్య జరిగిందనేది అందరికి తెలుసుగా.. ఇది పద్దతా? ప్రజాస్వామ్యంలో పద్దతి ప్రకారం నడుచుకోవాల్సిన అవసరం ఉంది'' అని నాదెండ్ల మనోహర్ పేర్కొన్నారు.

మరోవైపు జగన్ వ్యాఖ్యలపై ఏపీ మంత్రి, టీడీపీ నేత నారా లోకేష్ సైతం స్పందించారు. సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్‌లను ప్రజలు గెలిపించారని... వారిని కించపరిచేలా మాట్లాడితే ప్రజలు సహించరని చెప్పారు. తాము కూడా మాట్లాడొచ్చని అన్నారు. ఇష్టానుసారం మాట్లాడితే ప్రభుత్వం చూస్తూ ఊరుకోదని అన్నారు. గౌరవం అనేది ఇచ్చిపుచ్చుకోవాలని చెప్పారు. వైఎస్ జగన్ ఇంకా నిరాశలోనే ఉన్నారని విమర్శించారు. ఆంధ్రప్రదేశ్ ప్రజలు ఇచ్చిన తీర్పును ఆయన అంగీకరించలేకపోతున్నారని అన్నారు. ఆయన ప్రెస్ మీట్ ద్వారా తన నిరాశను బయటపెడుతున్నారని... ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్‌పై అభ్యంతరకరమైన వ్యాఖ్యలు చేశారని మండిపడ్డారు. రాష్ట్ర ముఖ్యమంత్రిగా పనిచేసిన వ్యక్తి మాట్లాడేటప్పుడు కొంత మర్యాదను కొనసాగించాలని... ఇలాంటి వ్యాఖ్య చేయడం చాలా దురదృష్టకరమని పేర్కొన్నారు.

అక్టోబర్,



ప్రజాభూమి



## తెదేపా ప్రభుత్వంలోనే గ్రామ పంచాయతీల అభివృద్ధి

### -మాజీ మండల కన్వీనర్ సాకే నారాయణస్వామి

ప్రజాభూమి, రాప్తాడు



తెదేపా ప్రభుత్వంలోనే గ్రామ పంచాయతీల అభివృద్ధిసాధ్యమని , రాప్తాడు పంచాయతీలో వేగంగా అభివృద్ధి పనులు జరుగుతున్నాయని మాజీ మండల కన్వీనర్ సాకే నారాయణస్వామి మండల తెదేపా యూత్ నాయకులు సాకే అనిల్ కుమార్ అన్నారు . బుధవారం మండల కేంద్రంలో జరుగుతున్న సిసి రోడ్డు పనులను వారు పరిశీలించారు ఈ సందర్భంగా మాట్లాడుతూ గత ప్రభుత్వ హయాంలో రాప్తాడు పంచాయతీ అభివృద్ధి కుంటుపడిందని తెదేపా కూటమి ప్రభుత్వం ఏర్పడిన తర్వాత ముఖ్యమంత్రి చంద్రబాబు సారధ్యంలో ఎమ్మెల్యే పరిటాల సునీత చొరవతో నియోజకవర్గానికి ప్రత్యేక నిధులు మంజూరు చేయించి గ్రామాల్లో చురుగ్గా అభివృద్ధి పనులు జరుగుతున్నాయని అదేవిధంగా మండల ఇన్చార్జ్ ధర్మవరం మురళి పర్యవేక్షణలో అన్ని గ్రామాల్లో సిసి రోడ్డు పనులు నిర్మాణం జరుగుతున్నాయని అన్నారు రాప్తాడు అభివృద్ధి పరిటాల సునీత తోనే సాధ్యమని నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేయాలని అహర్నిశలు ఎమ్మెల్యే శ్రమిస్తున్నారని అన్నారు రాబోయే కాలంలో నియోజకవర్గానికి గ్రామపంచాయతీకి మరిన్ని నిధులు మంజూరు చేసి రాప్తాడును రాష్ట్రంలోనే అభివృద్ధి పథంలో నిలుపుతారని అన్నారు . నీలకంఠేశ్వర స్వామి గుడి దగ్గర నుండి ప్రధాన రహదారి వరకు 18 లక్షలతో సిసి రోడ్డు నిర్మాణం పనులు వేగంగా జరుగుతున్నాయని గ్రామాల్లో ఎక్కడ మట్టి రోడ్లు లేకుండా తెదేపా ప్రభుత్వ హయాంలో సిసి రోడ్ నిర్మిస్తామని అన్నారు . ఈ కార్యక్రమంలో వార్డు మెంబర్ నరేంద్ర ,తెదేపా కార్యకర్తలు బాబయ్య , నాగేంద్ర గణేష్ హేమంత్ తదితర తెదేపా నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు

## ఉరి వేసుకుని వ్యక్తి ఆత్మహత్య

ప్రజాభూమి, హిందూపురం టౌన్



పట్టణం లోని సిపిఐ లో నివాసం ఉంటున్న సోమశేఖర్ ఉరివేసుకుని ఆత్మహత్యకు పాల్పడిన సంఘటన బుధవారం చోటుచేసుకుంది. వివరాల మేరకు సిపిఐ కాలనీలో నివాసముంటున్న సోమశేఖర్ తాగుడుకు బానిసై తన భార్యతో తరుచు గొడవ పడుతూ ఉండేవాడు. ఈ క్రమంలో గొడవ పడుతుండటంతో పోలీస్ స్టేషన్ కు వెళ్లి ఫిర్యాదు చేస్తానని భార్య పేర్కొంది. దీంతో సోమశేఖర్ ఇంటిలో గడియ పెట్టుకొని ఉరివేసుకొని ఆత్మహత్యకు పాల్పడ్డాడు. గమనించిన బంధువులు వెంటనే కిందకు దించి జిల్లా ప్రభుత్వ ఆసుపత్రికి తీసుకెళ్లారు. పరీక్షలు నిర్వహించిన వైద్యులు మృతి చెందినట్లు తెలిపారు. ఈ సంఘటనపై టూటౌన్ పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

## తొండూరు లోని అంబేద్కర్ గురుకుల పాఠశాల సందర్శన

ప్రజాభూమి, ప్రొద్దుటూరు




: పులివెందుల నియోజకవర్గ పరిధిలోని తొండూరు మండల కేంద్రమైన తొండూరు గ్రామంలో వున్న అంబేద్కర్ గురుకుల పాఠశాలను బుధవారం బిజెపి మహిళా మోర్చా రాష్ట్ర కోశాధికారి సి.వి.జయలక్ష్మి, మానవ హక్కుల సంఘం నాయకురాలు రెడ్డి ప్రసన్న, జె. శ్రీనివాసులు, సుధీర్, నాయకులు భాస్కర్ కలిసి సందర్శించారు. ఈ సందర్భంగా వారు పాఠశాల విద్యార్థులతో అక్కడి సౌకర్యాల గురించి, భోజనం గురించి అడిగి తెలుసుకున్నారు. విద్యార్థులు స్వీపర్ల కొరత వుందని, కోతుల బెడద వుందని వారి దృష్టికి తీసుకుని వచ్చారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థులకు ప్రభుత్వం నుండి లభించే అన్ని రకాల సదుపాయాలను అందించాలని, నాణ్యత కలిగిన భోజనాన్ని అందించాలని వివరించారు. విద్యార్థులు ఎటువంటి ఇబ్బందులు వున్నాయని తెలిపినా తాము చర్యలు తీసుకుంటామని తెలిపారు. స్వీపర్ల కొరత నివారించడంతో పాటు, కోతుల సమస్య పరిష్కరించాలని వివరించారు.

## భద్రాచలం సీతారాముల కళ్యాణానికీ తలంబ్రాలు

### - బలిజ సంఘం అధ్యక్షులు కుళాయప్ప, చంద్రశేఖర్

ప్రజాభూమి, వేంపల్లె



పవిత్రమైన పుణ్యక్షేత్రం భద్రాచలం సీతారాముల కళ్యాణానికీ తలంబ్రాలు తయారు చేసినట్లు బలిజ సంఘం అధ్యక్షులు నంబూరు కుళాయప్ప, కటిక చంద్రశేఖర్ లు పేర్కొన్నారు. బుధవారం స్థానిక శ్రీగౌరీదేవి ఆలయంలో అష్టోత్రాలు, లలితసహస్ర నామాలు, శ్రీరామ సంకీర్తనలతో ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. వారు మాట్లాడుతూ భద్రాచలంలో నిర్వహించే కళ్యాణోత్సవానికి సేంద్రీయ వ్యవసాయంతో పండించిన వడ్ల గింజలను మహిళలు గోటితో వలచి తలంబ్రాలు తయారు చేశారన్నారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ రాజారాం, మహిళా మండలి అధ్యక్షురాలు రత్నాలమ్మ, ఆర్యవైశ్య మహిళా మండలి అధ్యక్షురాలు పచ్చిపులుసు ప్రవీణ, నంబూరు పద్మావతి తదితరులు పాల్గొన్నారు.

## ఉపాధి కల్పన, వేతన లక్ష్యాలను చేరుకోవాల్సిందే..

### - పథకం లక్ష్యం పూర్తిస్థాయిలో నెరవేరేలా అధికారులు, సిబ్బంది కృషిచేయాలి
### - క్షేత్రస్థాయి అధికారులు నిరంతర పర్యవేక్షణ చేయాలి
### - ఉపాధి హామీ పనులపై కలెక్టర్ డా. జి.లక్ష్మీశ

ప్రజాభూమి ప్రతినిధి,విజయవాడ:



జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం ద్వారా జిల్లాలోని అన్ని మండలాల్లో, గ్రామాల్లో వేతనదారులకు పని కల్పించడంలోనూ, దినసరి వేతనం రూ. 300 వచ్చేలా చూడటంలోనూ నిర్దేశించిన లక్ష్యాలను తప్పనిసరిగా చేరుకోవాలని కలెక్టర్ డా. జి.లక్ష్మీశ ఆదేశించారు.బుధవారం కలెక్టర్ లక్ష్మీశ కలెక్టరేట్ నుంచి డ్వామా అధికారులతో కలిసి ఎంపీడీవోలు, మునిసిపల్ కమిషనర్లు, ఉపాధి హామీ క్షేత్రస్థాయి సిబ్బందితో వర్చువల్‌గా సమావేశం నిర్వహించారు. జిల్లాలో మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం అమలు తీరుతెన్నులతో పాటు సగటు రోజువారీ వేతనాలు, గ్రామాల వారీగా వేతనదారుల హాజరు, వారికి అందుతున్న వేతనం తదితరాల్లో పురోగతిని సమీక్షించారు. సగటు వేతనం విషయంలో పరిస్థితి మెరుగుపడింది.. వీలైనంత ఎక్కువ మందికి పని కల్పించడంలో పురోగతి చూపాలన్నారు. రోజుకు సగటున రూ. 300 పొందే హక్కు వేతనదారులకు ఉందని.. ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకునేలా చూడాలన్నారు. వీలైనంత ఎక్కువ మందికి పని కల్పించాలని, పథకం కింద చేపట్టేందుకు గ్రామాభివృద్ధి, వ్యక్తిగత, సామాజిక పనులను గుర్తించాలని సూచించారు. వేసవి నేపథ్యంలో ఉదయాన్నే పనులు ప్రారంభమయ్యేలా చూడాలని.. వేతనదారులకు తాగునీరు అందుబాటులో ఉంచేలా చూడాలని ఆదేశించారు. ఉపాధి పనులపై ప్రతివారం జిల్లాస్థాయిలో సమీక్ష చేస్తున్నామని.. ఇదేవిధంగా ఎంపీడీవోలు మండలస్థాయిలో సమావేశాలు నిర్వహించాలని, క్షేత్రస్థాయి సిబ్బందికి దిశానిర్దేశం చేయాలని కలెక్టర్ లక్ష్మీశ ఆదేశించారు.

## పటిష్ట సమన్వయంతోమహిళా దినోత్సవ వేడుకలను విజయవంతం చేద్దాం..

### - మహిళా భద్రత, సాధికారతను ప్రతిబింబించేలా స్టాళ్ల ఏర్పాటు
### - డీఆర్‌డీఏ, మెప్మా తదితర విభాగాల ఆధ్వర్యంలో ప్రత్యేక కార్యక్రమాలు
### - జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ

ప్రజాభూమి ప్రతినిధి,విజయవాడ:



కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు మహిళా భద్రత, సాధికారతకు అత్యంత ప్రాధాన్యమిస్తున్నాయని.. వివిధ పథకాలు, కార్యక్రమాల ఫలాలను స్త్రీ శక్తికి చేరువచేసి, వారిని సమగ్రాభివృద్ధి దిశగా నడిపించేలా అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలను విజయవంతం చేద్దామని కలెక్టర్ డా. జి.లక్ష్మీశ అన్నారు.ఈ నెల 8న అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా జిల్లాస్థాయిలో వేడుకల నిర్వహణకు సంబంధించి దిశానిర్దేశం చేసేందుకు రాష్ట్ర స్త్రీ, శిశు సంక్షేమం, గిరిజన సంక్షేమ శాఖ మంత్రివర్యులు గుమ్మిడి సంధ్యారాణి బుధవారం అన్ని జిల్లాల కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. వేడుకల నిర్వహణకు సూచనలు చేశారు. ప్రభుత్వ దార్శనికతకు అనుగుణంగా వివిధ శాఖల సమష్టి భాగస్వామ్యంతో కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని సూచించారు.


వీసీ అనంతరం కలెక్టర్ లక్ష్మీశ.. డీఆర్‌డీఏ, మెప్మా, వైద్య ఆరోగ్యం, స్త్రీ, శిశు సంక్షేమం, పరిశ్రమలు తదితర శాఖల అధికారులతో సమావేశం నిర్వహించి, శాఖల వారీగా కార్యాచరణను వివరించారు. మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని రాష్ట్ర ప్రభుత్వం గ్రామ సచివాలయం మొదలు, రాష్ట్ర స్థాయి వరకు ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతోందని.. ఎన్‌టీఆర్ జిల్లాస్థాయి కార్యక్రమం నగరంలోని తుమ్మలపల్లి కళాక్షేత్రంలో నిర్వహించనున్నట్లు తెలిపారు. గౌరవ ప్రజాప్రతినిధుల భాగస్వామ్యంలో కార్యక్రమాన్ని విజయవంతం చేసేందుకు కృషిచేయాలన్నారు. వివిధ శాఖల పరిధిలో మహిళాభివృద్ధికి అమలవుతున్న పథకాలు, కార్యక్రమాలపై మహిళలను జాగృతం చేసి.. వాటిని సద్వినియోగం చేసుకునేలా ముందుకు నడిపించేందుకు స్టాళ్లను ఏర్పాటు చేయాలన్నారు. డీఆర్‌డీఏ, మెప్మా తదితర విభాగాలు ఇందుకు ప్రణాళికాయుతంగా వ్యవహరించాలన్నారు. బ్యాంకు లింకేజీ మద్దతు, ప్రకృతి సేద్యం ఉత్పత్తులు, వ్యవసాయ ఉత్పత్తుల మార్కెటింగ్, మిల్లెట్స్ విలువ జోడింపు, మహిళలను పారిశ్రామికవేత్తలుగా తీర్చిదిద్దేందుకు చేయూతనిచ్చే పథకాలు, కార్యక్రమాలు, పోషణ భద్రత, పీఎం విశ్వకర్మ, పీఎంఈజీపీ వంటి పథకాలు, లఖ్‌పతిదీదీ, డ్రోన్ దీదీ తదితరాలకు సంబంధించిన స్టాళ్లను ఏర్పాటు చేయాలన్నారు. మహిళల భద్రతకు ఇస్తున్న ప్రాధాన్యతలో భాగంగా వినియోగిస్తున్న ఆధునిక సాంకేతిక పరిజ్ఞానం వంటివాటిపైనా దృష్టిసారించాలని.. ప్రత్యేక అవగాహన ర్యాలీల నిర్వహణకూ ఏర్పాటు చేయాలని కలెక్టర్ లక్ష్మీశ ఆదేశించారు.కార్యక్రమంలో డీఆర్‌డీఏ పీడీ కె.శ్రీనివాస రావు, పీవో-యూసీడీ వెంకటరత్నం, డీఎంహెచ్‌వో డా. ఎం.సుహాసిని, డా. ఎన్‌టీఆర్ వైద్యసేవ సమన్వయకర్త డా. జె.సుమన్, ఐసీడీఎస్ పీడీ డి.శ్రీలక్ష్మి, జిల్లా పరిశ్రమల అధికారి బి.సాంబయ్య, ఏసీపీ కె.లతాకుమారి, ఎల్‌డీఎం కె.ప్రియాంక పాల్గొన్నారు.


## ఏలేశ్వరం వర్తకులకు ప్రాణ సంఘటనగా మారిన రమణయ్యపేట జె. అన్నవరం రహదారి నిర్మాణం తూతూ మంత్రం మేనా..

- రమణయ్యపేట జె అన్నవరం రహదారి నిర్మాణం పనులు ఎప్పటికీ పూర్తవుతాయి...
- గత సార్వత్రిక ఎన్నికలలో ప్రజలకు ఇచ్చిన హామీలు ప్రజాప్రతినిధులు నిలబెట్టుకోలేరా.....
- నత్త నడకగా సాగుతున్న ఈ రహదారి పనులపై అధికారుల పర్యవేక్షణ శూన్యం......
- ప్రజా ప్రతినిధులు నిర్లక్ష్యం లోపం కొట్టొచ్చినట్లు కనబడుతున్న......


గొప్పగా ప్రకటనలు ఎందుకు......?

- నిర్లక్ష్యంతో రహదారి నిర్మాణం చేపట్టిన కాంట్రాక్టర్ ను ఎందుకు బ్లాక్ లిస్టులో పెట్టలేదు.....?
- జిల్లా కలెక్టర్ తుతూ మంత్రంగా పర్యవేక్షించి వెళ్లిపోవడంలో అంతర్యం ఏమిటి....?









ప్రజాభూమి ప్రతినిధి ఏలేశ్వరం

రహదారి నిర్మాణం చేపట్టకుండా బెర్మలను పూర్తి చేసి ఐదున్నర సంవత్సరాలు కాలక్షేపం చేసిన కాంట్రాక్టర్ ని బ్లాక్ లిస్టులో పెట్టకపోవడం విడ్డూరం. ఈ సంఘటన ఏలేశ్వరం మండలం రమణయ్యపేట నుండి జె అన్నవరం గ్రామ వరకు ఉన్న ఆర్ అండ్ బి రహదారిని అప్పటి వైఎస్సార్ గవర్నమెంట్ లో మాజీ మంత్రి పేర్ని నాని అప్పటి తూర్పుగోదావరి జిల్లాలో 14 రహదారులను టెండర్లు వేసి ఏకగ్రీవంగా దక్కించుకున్నారు. ఈ నేపథ్యంలో ఏలేశ్వరం మండలం రమణయ్యపేట గ్రామం నుండి జే అన్నవరం గ్రామం వరకు ఉన్న ఆర్ అండ్ బి రహదారిని 28 కోట్ల 85 లక్షలకు కాంట్రాక్టర్లు చిక్కించుకున్నారు. అయితే ఆయనే స్వయంగా ఈ రహదారులన్నిటిని వేయవలసి ఉండగా వాటన్నిటిని సబ్ కాంట్రాక్టర్లకు కమిషన్ పొంది లీజులు ఇచ్చేసుకున్నారు. ఈ క్రమంలో సబ్ కాంట్రాక్టర్లు పాత తూర్పుగోదావరి జిల్లాలోని 13 రహదారులను నిర్మించుకుంటూ 14 రహదారి అయిన ఈ రహదారిది మొదటగా రావణపేట నుండి జె.అన్నవరం వెళ్లే ఆర్ అండ్ బి రహదారికి కుడివైపు బెరమును మూడు నుంచి నాలుగు అడుగుల లోతు తవ్వి తూతూ మంత్రంగా ఆ గోతులలో మట్టిని క్వారీ మట్టిని పూడ్చి చేతులు దులుపుకున్నారు. మరో రెండున్నర సంవత్సరాల తర్వాత ఎడమవైపున తిరిగి బెరములు తవ్వి యధావిధిగా దానిలో కూడా మట్టిని క్వారీ మట్టితో నింపి పూర్తి చేశారు. ఇందుకుగాను ఆర్ అండ్ బి శాఖ నుండి 22 లక్షల రూపాయలు డ్రా చేసుకున్నట్లు ఆ శాఖ అధికారులు తెలిపారు. పనులు చేసిన అప్పట్లో వైఎస్ఆర్ ప్రభుత్వం కాంట్రాక్టర్లకు బిల్లులు చెల్లించకపోవడంతో కాంట్రాక్టర్లు వారు రహదారి నిర్మాణాన్ని అప్పటినుండి ఇప్పటివరకు పూర్తి చేయలేదు. అయితే ప్రస్తుత టిడిపి ప్రభుత్వం రావడంతో కొత్తగా వచ్చిన ఎమ్మెల్యే వరుపుల సత్యప్రభ ప్రజలకు ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు ప్రభుత్వం దృష్టికి ఆర్ అండ్ బి ఇంజనీరింగ్ విభాగానికి చెందిన అధికారులను గత నాలుగు నెలల క్రితం ఈ రహదారి నిర్మాణాన్ని దగ్గరకు తీసుకుని వచ్చి చూపించి చేతులు దులుపుకున్నారు. అనంతరం ఆ రహదారి కాంట్రాక్టర్ తిరిగి పనులను ప్రారంభిస్తూ చెరువులను తలపించే గోతులను సమాంతరం చేసి కొంతకాలం మళ్లీ వదిలేసారు. అనంతరం ప్రజలు ఒత్తిడితో తిరిగి ఈ రహదారిని తూర్పు లక్ష్మీపురం నుండి జె. అన్నవరం వరకు ఉన్న గోతులను కూడా సమాంతరం చేశారు. కాకినాడ జిల్లా కలెక్టర్ తూతూ మంత్రంగా పరివేక్షణ జరిపి వెళ్లిన సంగతి పై అంతర్యం ఏమిటి అని ప్రజలు ప్రశ్నిస్తూన్నారు. ఈ నేపథ్యంలోనే ఆ రహదారిని ముందుగా నిర్మాణం చేపట్టకుండా ప్రస్తుతం లారీలతో మట్టిని తీసుకుని వచ్చి రమణయ్యపేట నుండి జె. అన్నవరం వైపు వెళ్తున్న ఆర్ అండ్ బి రహదారికి కుడి వైపున ఉన్న బెరమును పూర్తిచేస్తూ రహదారి పనులను ప్రారంభించినట్లు ప్రజలకు మభ్య పెట్టడం జరుగుతుందన్న విమర్శలు వస్తున్నాయి. అన్నీ ఉన్నా అల్లుడి నోట్లో శని ఉన్నట్లు కాంట్రాక్టర్ చేస్తున్న పనిని ఆర్ అండ్ బి శాఖ అధికారులు పర్యవేక్షణలోపంతో ఈ రహదారి పనులు జరుగుతున్నాయని ప్రజల ఆరోపిస్తున్నారు. ముందుగా రహదారి నిర్మాణం చేపట్టి అనంతరం బెరములను పూర్తి చేయడం ఆనవాయితీ. కానీ ఇక్కడ అందుకు భిన్నంగా పనులు జరుగుతున్నా ఎవరికీ అర్థం కాని తీరుగా ఆ రహదారి పనులు జరుగుతున్నాయి.

అడ్డతీగల మండలం తిమ్మాపురం గ్రామం నుండి జే అన్నవరం మీదుగా ఏలేశ్వరం మండలం రమణయ్యపేట వరకు ఆర్ అండ్ బి రహదారి గత 15 సంవత్సరాల నుండి గుంతల మయంగా ఏర్పడి రవాణా సౌకర్యానికి తీవ్ర అడ్డంగిగా ఉండడంతో ఏజెన్సీ ముఖ ద్వారం అయినా ఏలేశ్వరంలో అన్ని వ్యాపారాలు సతుకులబడ్డాయి. దీనితో ఏజెన్సీ ప్రాంతమైన వైరామవరం అడ్డతీగల రాజోవమ్మంగి కొయ్యూరు గిరిజన ప్రాంతాల మండలాల్లో ప్రజలు అటు కేడీపేట నర్సీపట్నం ఇటు రాజమహేంద్రవరం గోకవరం ప్రాంతాలకు వెళ్లి మార్కెట్లను చేసుకోవడంతో ఏలేశ్వరంలోని వర్తకాలు ఆదాయాలను కోల్పోవడం తద్వారా నిరుద్యోగం పెరిగిపోవడం జరిగింది. ఏలేశ్వరంలో గత 20 సంవత్సరాల క్రితం సుమారు 40 వరకు నల్ల కంకర క్వారీలు ఉండేవి. అప్పటి జిల్లా కలెక్టర్ ఎస్పీలు ఏజెన్సీ ప్రాంతాన్ని సందర్శించి ఏలేశ్వరంలోని వైఆర్సి గెస్ట్ హౌస్ లో మధ్యాహ్నం ఆహారం తింటుండగా ఒకేసారి ఏలేరు రిజర్వాయర్ ప్రాజెక్టు సమీపంలో ఉన్న క్వారీలలో బ్లాస్టింగ్లు నిర్వహించడం వల్ల ఆ అధికారులు బ్లాస్టింగ్ అయిన వెంటనే ఆ ప్రాంతాన్ని సందర్శించి నిషేధ పాదయాలను ప్రకటించారు. దీనితో సుమారు 35 నుండి 45 క్వారీలు మూతపడ్డాయి. ఈ క్వారీల్లో పని చేస్తున్న కూలీలకు ఉపాధి లేక ప్రత్యక్షంగా పరోక్షంగా సుమారు 20 వేలకు పైచిలుకు కార్మికులు వలసలు వెళ్లిపోయారు. అప్పటినుండి ఈ ప్రాంతంలోని వర్తకులు వ్యాపారాలు లేక ఇబ్బందులు ఎదుర్కొన్నారు. అనంతరం క్వారీ నిర్వాహకులు ప్రభుత్వం చర్చించి ఏలేరు రిజర్వాయర్ ప్రవేట్ ఎటువంటి హాని లేకుండా ఉండేందుకు వారి సంచలు సఫలమంతం తో ప్రభుత్వం అప్పటి కర్ణాటక రాష్ట్రంలోని కోలార్ మైన్స్ బ్లాస్టింగ్ ఎక్స్పర్ట్ డాక్టర్ వెంకటేశ్వరం తో నెల రోజులు పాటు సర్వేలు నిర్వహించి 500 మీటర్ల తర్వాత ప్లాస్టిక్ చేసుకోవచ్చని నివేదికలు ప్రభుత్వానికి సమర్పించడం తో తిరిగి ఆ క్వారీలు తెరిచే సమయంలో కొంతమంది రాజకీయ ప్రజా ప్రతినిధుల స్వార్థ ప్రయోజనాలకు పుణ్యమంటూ అనగా వారికిచ్చే కమిషన్ను తగ్గించి మాట్లాడడంతో అవి తిరిగి తెరవకపోవడం తిరిగి ఈ క్వారీల వ్యవహారం మొదటకు వచ్చింది. ఆనాడు నుండి ఈనాటి వరకు ఆ క్వారీలు తెరవ బడ కుండా ఉండిపోయాయి. ఆ విధంగా ఏలేశ్వరానికి ఆదాయం గండి కొట్టబడటంతో మరో విధంగా ఏలేశ్వరానికి వ్యాపారం చేసుకునేందుకు వచ్చేవారు కొనుక్కునే వారికి రమణయ్యపేట జె.అన్నవరం ఆర్ అండ్ బి రహదారి వ్యాపారస్తులకు వ్యాపారం జరక్కుండా చేశాయని చెప్పవచ్చు. ఈ ప్రాంత ప్రజలు ఎప్పుడూ ఈ రహదారి నిర్మిస్తారని ఎదురుచూస్తున్న రహదారి నిర్మాణానికి గత ఐదు సంవత్సరాల క్రితమే నిధులు మంజూరు అయిన ఈ రహదారి పనులు ఎక్కడ వేసిన గొంగళి అక్కడే అన్నట్లు ఉన్నాయి ఇప్పటికైనా ప్రజాప్రతినిధులు 2024 లో జరిగిన సార్వత్రిక ఎన్నికలలో ప్రజలకు ఇచ్చిన హామీ మేరకు జ్ఞప్తికి తెచ్చుకొని ఈ రహదారి నిర్మాణానికి వారానికి ఒక్కసారైనా అధికారులతోనూ కాంట్రాక్టర్లతోనూ రివ్యూ నిర్వహిస్తూ ఈ నిర్మాణానికి పూర్తి సహాయ సహకారాలు అందించాలని ప్రజలు విజ్ఞప్తి చేస్తున్నారు. లోప భూయిష్టంగా నిర్మిస్తున్న రహదారిని పది కాలాలపాటు పటిష్టంగా ఉండేందుకు చర్యలు తీసుకోవాలని ఇచ్చిన మాట నిలబెట్టుకోవాలని తద్వారా ప్రజలకు తమ వంతు సేవ చేయాలని ఈ ప్రాంత ప్రజలు ఆకర్షిస్తున్నారు.

## జనసేన పార్టీ ఆవిర్భావ సభను విజయవంతం చేయండి

### - కడప పార్లమెంటు జనసేన పార్టీ సమన్వయ కర్త తాతంశెట్టి నాగేంద్ర
### - సంబంధిత పోస్టర్లు ఆవిష్కరణ
### - జనసేన పార్టీ జిల్లా అధ్యక్షులు సుంకర శ్రీనివాస్

ప్రజాభూమి, వేంపల్లె



జనసేన పార్టీ ఆవిర్భావ సభను విజయవంతం చేయాలని ఆ పార్టీ రాష్ట్ర కార్యదర్శి, కడప పార్లమెంటు సమన్వయ కర్త తాతంశెట్టి నాగేంద్ర పిలుపునిచ్చారు. బుధవారం స్థానిక రోడ్డు భవనాల శాఖ అతిథి గృహంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఈనెల 14న కాకినాడ జిల్లా పరిధిలోని పిఠాపురంలో జరిగే జనసేన పార్టీ ఆవిర్భావ దినోత్సవ సభకు పులివెందుల నియోజకవర్గం నుంచి పెద్ద సంఖ్యలో జనసైనికులు హాజరై జయప్రదం చేయాలని కోరారు. అందుకు సంబంధిత పోస్టర్లను జనసేన పార్టీ జిల్లా అధ్యక్షుడు సుంకర శ్రీనివాస్ తో కలిసి వారు ఆవిష్కరించారు. కూటమి ప్రభుత్వం ఏర్పడ్డాక పెద్ద పండుగలా జరుపుకునే ఈ సభకు, కేంద్ర స్థాయిలో పార్టీ బలాన్ని చాటి చెప్పే విధంగా కృషి చేయాలన్నారు. పార్టీ కోసం కష్టపడి పనిచేసిన ప్రతి ఒక్కరికీ అధినేత పవన్ కళ్యాణ్ సముచిత స్థానం కల్పిస్తారని, ఎలాంటి ఇబ్బందులు లేకుండా సమిష్టిగా పార్టీని ముందుకు తీసుకెళ్లాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పులివెందుల నియోజక వర్గ జనసేన పార్టీ సమన్వయ కర్త డా.హరీష్, పులివెందుల నియోజకవర్గ సీనియర్ నాయకులు డా. దాసరి రవిశంకర్, ఉమర్, యువరాజ్, షరీఫ్, సాయి, మహబూబ్ బాషా, మురళీ, మల్లిఖార్జున, శివ, లక్ష్మీ నారాయణ, మోహన్, ప్రవీణ్, కడప జనసేన పార్టీ నేతలు తుంగ రమణయ్య, జీవి రమణ, మైదుకూరు జనసేన పార్టీ సీనియర్ నాయకులు లక్ష్మీ భరత్, జనసేన నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

# బీసీ కాలనీలో వైద్య శిబిరం

ప్రజాభూమి, వి.ఆర్.పురం



మండల కేంద్రంలోని విఆర్ పురం బీసీ కాలనీ లో ఇటీవల గ్రామస్తులు కాళ్ళ నొప్పులతో జ్వరాలతో బాధపడుతున్న నేపథ్యంలో స్థానిక ఎమ్మెల్యే మిర్యాల శిరీష దేవి, డిప్యూటీ డిఎం అండ్ హెచ్ఓ డాక్టర్ పుల్లయ్య లకు సమాచారం అందించారు. దీంతో బుధవారం బిసి కాలనీలో డాక్టరు అనీల్ ఆధ్వర్యంలో వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేయించారు. అదేవిధంగా ఆర్డబ్ల్యూఎస్ వారిచే గ్రామంలో ఉన్నటువంటి చేతి బోర్ల వద్ద వాటర్ శాంపిల్స్ తీసుకున్నారు. సందర్భంగా తెలుగు యువత రాష్ట్ర ఆర్గనైజింగ్ కార్యదర్శి బొర్రా నరేష్ కుమార్ మాట్లాడుతూ చాలా కాలనీ ప్రజలకు కాళ్ళునొప్పులు జ్వరాలు అదుపులో తెచ్చి అవసరమైతే మరిన్ని వైద్య శిబిరాల నిర్వహణకు కృషి చేస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఐటిడిపి మండల కన్వీనర్ ముత్యాల సిద్ధార్థ, మాజీ జడ్పిటిసి ముత్యాల రామారావు, మాజీ సొసైటీ చైర్మన్ ముత్యాల చంద్రశేఖర్, నాయకులు బోర్ర ఆది, బొర్రా సూరిబాబు, వైద్య బృందం తదితరులు పాల్గొన్నారు.

# క్షేత్ర పర్యటనలో కె.కోట డిగ్రీ కళాశాల విద్యార్థులు

ప్రజాభూమి, కామవరపుకోట




స్థానిక కామవరపుకోట ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ కె విజయబాబు సూచనల మేరకు కళాశాల విద్య అకడమిక్ క్యాలెండర్ ప్రకారం నేడు డిగ్రీ విద్యార్థులు క్షేత్ర పర్యటనలో ఉత్సాహంగా పాల్గొనడం జరిగింది. ఈ పర్యటనలో భాగంగా బి.ఎ విద్యార్థులు అమరావతి మ్యూజియం, ధ్యాన బుద్ధ విగ్రహం, ఉండవల్లి గుహలను సందర్శించి వాటి యొక్క చారిత్రక ప్రాముఖ్యతను గురించి తెలుసుకోవడంతో పాటు రాష్ట్ర సచివాలయం మరియు హైకోర్టు, అసెంబ్లీ కార్యాలయాలను సందర్శించి వాటి యొక్క నిర్మాణం, అధికారాలు గూర్చి తెలుసుకున్నారు. అలాగే బి.కాం విద్యార్థులు మంగళగిరిలో గల ప్రముఖ ఇండస్ట్రీ కోకాకోలా బేవరైజస్ ప్రైవేట్ లిమిటెడ్ ను సందర్శించి శీతల పానీయాల తయారీ విధానం తెలుసుకున్నారు. ఈ పర్యటనలో ఐ.క్యూ.ఎ.సి కోఆర్డినేటర్ డాక్టర్ జి శ్రీనివాసరావు, అధ్యాపకులు కె ఇందిరాకుమారి, ధారావతు మల్లేష్, పి ఏడుకొండలు ఎం విజయ కృష్ణ, మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

# పోలవరం నిర్వాసితులను ఆదుకోండి
## -అసెంబ్లీలో గలమెత్తిన పోలవరం శాసనసభ్యులు చిర్రి బాలరాజు

ప్రజా భూమి, జీలుగుమిల్లి



గత పాలకుల నిర్లక్ష్యానికి నిలువెత్తు నిదర్శనం గా పోలవరం ప్యాకేజీ బాధితులు ఉన్నారని పోలవరం శాసనసభ్యులు బాలరాజు అన్నారు. ఏజెన్సీ ప్రాంతంలో గిరిజనులు ఎప్పుడు మోసపోతూనే ఉన్నారని, తక్కువ కౌలుకు తీసుకొని ఎక్కువ కౌలుకు ఇస్తున్న వారి పైన చట్టపరమైన చర్యలు తీసుకోవాలని శాసనసభ్యులు సభాముఖంగా డిమాండ్ చేశారు. కూటమి ప్రభుత్వం వచ్చిన తర్వాత త్వరితగతిన ప్యాకేజీలు ఇవ్వగలిగామని, మిగిలిన ప్యాకేజీలు ఇవ్వడానికి, స్వయం ప్రతిపత్తి కలిగిన ఐఏఎస్ ఆఫీసరును ఐటీడీఏలకు నియమించాలని ఆయన కోరారు. అప్పుడే నిజమైన లబ్ధిదారులకు న్యాయం జరుగు తుందని సభాముఖంగా ఆయన కోరారు. వేలేరుపాడు, కుక్కునూరు ,బుట్టాయగూడెం నిర్వాసిత మండలాలకు ఆర్ అండ్ ఆర్ సమస్యలపై ప్రత్యేక కలక్టర్ ను నియమించాలి.గత వైసిపి ప్రభుత్వం లో ఉన్న నాయకులు గిరిజన రైతులకు చెందిన పొల్లాలో అవకతవలు చేశారు.వారి పై చర్యలు తీసుకోవాలి.

# వేట్లపాలెం లో ఇద్దరు ఉపాధ్యాయులు సస్పెండ్...!

సామర్లకోట,




సామర్లకోట మండలం వేట్లపాలెం గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యార్థుల పట్ల అసభ్యకరంగా వేధింపులకు పాల్పడుతున్నట్టు వచ్చిన ఫిర్యాదులపై ఇద్దరు ఉపాధ్యాయులను సస్పెండ్ చేస్తూ జిల్లా విద్యాశాఖ అధికారుల నుంచి బుధవారం ఉత్తర్వులు వెలువడ్డాయి. విద్యార్థుల పట్ల అసభ్యకరంగా ప్రవర్తిస్తున్నట్టు వచ్చిన ఫిర్యాదులపై సోమవారం వేట్లపాలెం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో వాళ్లు శాఖల అధికారులు విచారణ జరిపిన విషయం తెలిసిందే. దానికి సంబంధించి ఉన్నతాధికారులు తీసుకున్న నిర్ణయం ప్రకారం బాలుర విద్యార్థుల పట్ల అసభ్యకరంగా ప్రవర్తిస్తున్న సోషల్ టీచర్ను, వేరొక ఉపాధ్యాయునిపై ఉపాధ్యాయ సంఘాల నాయకులను ప్రలోభ పెట్టి ఉన్నతాధికారులకు తప్పుడు ఫిర్యాదులను చేయించిన హిందీ ఉపాధ్యాయిని ని సస్పెండ్ చేస్తూ ఉన్నతాధికారులు ఉత్తర్వులు జారీ చేశారు. ఈ మేరకు ఉత్తర్వులు నేరుగా పాఠశాలకు అందినట్టు విద్యాశాఖ అధికారులు తెలిపారు.

# కేంద్ర ఆర్థిక మంత్రితో సమావేశమైన ఏపీ సీఎం, ఆర్థిక మంత్రి

ప్రజాభూమి, అనంతపురము



న్యూఢిల్లీలో కేంద్ర ఆర్థిక శాఖ మంత్రి నిర్మల సీతారామన్ తో రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, రాష్ట్ర ఆర్థిక శాఖ, ప్రణాళిక, వాణిజ్య పన్నులు, శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి పయ్యావుల కేశవ్ బుధవారం సమావేశమయ్యారు. ఈ సందర్భంగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర బడ్జెట్ ప్రతులను కేంద్ర ఆర్థిక శాఖ మంత్రికి రాష్ట్ర ముఖ్యమంత్రి, ఆర్థిక మంత్రి అందించి సమగ్రంగా చర్చించారు.:

# వివేకా హత్య కేసులో ప్రధాన సాక్షి రంగన్న అనారోగ్యంతో మృతి

ప్రజాభూమి, పులివెందుల

మాజీ మంత్రి వైయస్ వివేకానంద రెడ్డి హత్య కేసు లో ప్రధాన సాక్షిగా ఉన్న రంగన్న అనారోగ్యంతో మృతి చెందారు. కొన్ని రోజులుగా రంగన్న అనారోగ్యంతో బాధపడుతున్నారు. ఈ మేరకు ఆయన కడప రిమ్స్ ఆస్పత్రి లో చికిత్స పొందుతూ పరిస్థితి విషమించడంతో రంగన్న మృతి చెందారు. రంగన్న మృతిని వైద్యులు ధ్రువీకరించారు. అనంత రం ఆయన మృతి దేహాన్ని కుటుంబ సభ్యులకు అప్పగించారు. వివేకానంద రెడ్డి ఇంట్లో రంగన్న సుదీర్ఘకాలం పనిచేశారు.వివేకా హత్య సమయం లో ఆయన ప్రధాన సాక్షిగా ఉన్నారు. వివేక కేసులో రంగన్నను అధికారులు పలుమార్లు విచారించారు. 2019 ఎన్నికలకు ముందు వైఎస్ వివేకానంద రెడ్డి తన ఇంట్లో దారుణ హత్యకు గురైన విషయము తెలిసిందే. అయితే ఇంట్లోనే బాత్రూంలో రక్తపు మడుగులో ఉన్న వైఎస్ వివేకానంద రెడ్డి మృతి దేహాన్ని పోలీసులు పరిశీలించి అనుమానస్పద మృతిగా కేసు నమోదు చేసి దర్యాప్తు చేశారు. అప్పటినుంచి ఈ కేసు పలు మలుపులు తిరిగింది. చివరకు సిబిఐ అధికారుల చేతికి కేసు చేరింది. ఆ తర్వాత విచారణ కొనసాగుతుంది ఇప్పటివరకు ఈ కేసులో పలువురు అరెస్టయి బెయిల్ పై జైలు నుంచి బయటకు వచ్చారు. అయితే హత్య కేసులో మొత్తం 23 మందిని విచారించారు. ఈ నేపథ్యంలో ప్రధాన సాక్షి రంగన్న మృతి చెందడం బాధితులలో ఆందోళన కలిగిస్తుంది.

# జనసేన పార్టీ ఆవిర్భావ దినోత్సవాన్ని విజయవంతం చేయాలి - రెడ్డి అప్పలనాయుడు..

ప్రజాభూమి ప్రతినిధి ఏలూరు




జనసేన పార్టీ 12వ ఆవిర్భావ దినోత్సవ మహోత్సవాన్ని విజయవంతం చేయాలని ఏలూరు పార్లమెంటు నియోజకవర్గాల సమన్వయకర్త, ఏపీఎస్ఆర్టీసీ జోనల్ చైర్మన్, ఏలూరు జనసేన ఇన్చార్జి రెడ్డి అప్పలనాయుడు పిలుపునిచ్చారు.. బుధవారం స్థానిక పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ స్వాతంత్రం వచ్చిన నాటినుండి నేటి వరకు మారుమూల గ్రామాల్లో ఏ అనారోగ్యం వచ్చిన డోలీలపై మోసుకెళ్లే పరిస్థితి ఇప్పటివరకు సాగిందని, కూటమి ప్రభుత్వం ఏర్పడిన తరువాత మా ప్రియతమ నాయకులు పవన్ కళ్యాణ్ గారు పంచాయతీరాజ్ శాఖ మరియు గ్రామీణ రోడ్ల నిర్మాణ శాఖ మంత్రిగా మారుమూల గ్రామాలకు నేరుగా అంబులెన్స్ చేరుకునే విధంగా, రహదారుల నిర్మాణం చేసిన ఏకైక నాయకుడు రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ని హర్షం వ్యక్తం చేశారు.. అలాగే ఈనెల 14వ తేదీన పిఠాపురంలోని చిత్రాడాలో జరగనున్న జనసేన పార్టీ 12 వ ఆవిర్భావ దినోత్సవ సభకు ఏలూరు పార్లమెంట్ నియోజకవర్గాల సమన్వయకర్తగా నాకు బాధ్యతలను అప్పగించిన గౌరవ రాష్ట్ర ఉపముఖ్యమంత్రి వర్యులు మా ప్రియతమ నాయకులు ప్రవన్ కళ్యాణ్ కి కృతజ్ఞతలు తెలియజేస్తున్నా మన్నారు.. ఈ కార్యక్రమానికి ఏలూరు నియోజకవర్గం నుండి ఉదయం 10 గంటలకు భారీ సంఖ్యలో జనసేన నాయకులు, కార్యకర్తలు, వీర మహిళలతో తరలి వెళ్ళనున్నామని ఆయన తెలియజేశారు.. జనసేన పార్టీ 12వ ఆవిర్భావ దినోత్సవ కార్యక్రమానికి కావలసిన అన్ని రకాల సదుపాయాలను ఏర్పాట్లు చేయడం జరిగిందన్నారు.. ఈరోజు నుంచి ఏలూరు పార్లమెంటు పరిధిలో ఉన్న అన్ని నియోజకవర్గాల్లోనూ సమావేశం ఏర్పాటు చేసి కార్యకర్తల్లో ఉత్సాహాన్ని నింపి విజయవంతం చేయాలని పిలుపునిస్తున్నా మన్నారు.. మీడియా సమావేశంలో జిల్లా సంయుక్త కార్యదర్శి ఓబిలి శెట్టి శ్రావణ్ గుప్తా, నగర అధ్యక్షులు నగిరెడ్డి కాశీ నరేష్, ప్రధాన కార్యదర్శి సరిది రాజేష్, కార్యదర్శి ఎట్రించి ధర్మేంద్ర, మీడియా ఇంచార్జ్ జనసేన రవి, నాయకులు వీరంకి పండు, రెడ్డి గౌరీ శంకర్,అల్లు సాయి చరణ్, బోండా రామునాయుడు, బుద్ధ నాగేశ్వరరావు, కూనిశెట్టిమురళీకృష్ణ, మదుగుల మాణిక్యాలరావు తదితరులు పాల్గొన్నారు..

# గిరిజన సమైక్య సమితి కార్యాలయ నిర్మాణానికి స్థలం కేటాయించాలి.
## సిపిఐ జిల్లా కార్యదర్శి మన్నవ కృష్ణ చైతన్య.

ప్రజాభూమి,బుట్టాయిగూడెం.



గత మూడున్నర దశాబ్దాలుగా ఏజెన్సీ ప్రాంతంలోని గిరిజనుల సమస్యలపై అలుపెరగని పోరాటాలు చేస్తున్న గిరిజన సమైక్య సమితి కార్యాలయ నిర్మాణానికి స్థలం కేటాయించాలని సీపీఐ జిల్లా కార్యదర్శి మన్నవ కృష్ణ చైతన్య కోరారు. ఆంధ్ర ప్రదేశ్ గిరిజన సమాఖ్య జిల్లా కార్యాలయం నిర్మాణానికి బుట్టాయిగూడెంలో స్థలం కేటాయించాలని కోరుతూ గిరిజన సమాఖ్య జిల్లా సమితి కార్యదర్శి కారం దారయ్య ఆధ్వర్యంలో తహసిల్దార్ పివి. చలపతిరావుకు బుధవారం వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా కృష్ణ చైతన్య మాట్లాడుతూ నియోజకవర్గంలోని ఏడు మండలాల్లో ఉన్న సమస్యలపై బుట్టాయగూడెం కేంద్రంగా గిరిజన సమాఖ్య అనేక కార్యకలాపాలు నిర్వహిస్తుందని, వారి సమస్యల పరిష్కారానికి బహిరంగ సమావేశాలు నిర్వహించడం కష్టమవుతుందని ఆయన తెలిపారు. గిరిజనులతో మమేకమై వారి సమస్యల కోసం, హక్కుల కోసం పోరాటం చేయడానికి ప్రభుత్వ అధికారులు సహకరించి, కార్యాలయ నిర్మాణానికి స్థలాన్ని కేటాయించాలని ఆయన కోరారు. ఏజెన్సీ ప్రాంతంలోని గిరిజనుల ప్రత్యేక చట్టాలను పటిష్టంగా అమలు చేసి, గిరిజనుల అభివృద్ధికి సహకరించాలని కోరారు. విద్య, వైద్య రంగాలపై ప్రత్యేక శ్రద్ధ వహించి, గిరిజనుల ఆరోగ్యంపై దృష్టి పెట్టాలన్నారు. దూర ప్రాంతాలకు వెళ్లాలంటే సరైన రోడ్డు మార్గం లేక ఏజెన్సీ వాసులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని, ప్రభుత్వం వెంటనే స్పందించి నాణ్యతతో కూడిన రోడ్లను నిర్మించాలని ఆయన డిమాండ్ చేశారు. ఏజెన్సీలోని వందల ఎకరాల ప్రభుత్వ భూములు ఆక్రమణలకు గురై, అన్యాక్రాంతం అవుతుంటే అధికారులు నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరించడం విడ్డూరంగా ఉందని విమర్శించారు. ఇటీవల కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ప్రవేశపెట్టిన బడ్జెట్ కేటాయింపులు పేద ప్రజలకు మేలు చేకూర్చే విధంగా లేవని వ్యాఖ్యానించారు. నిరంతరం ప్రజా సమస్యలపై పోరాడే ఎర్రజెండా పార్టీలకు అధికారులు, ప్రజలు సహకరించి వాటి మనుగడకు కృషి చేయాలని కృష్ణ చైతన్య కోరారు. ఈ కార్యక్రమంలో బుట్టాయిగూడెం సీపీఐ కార్యాలయ కన్వీనర్ చోడెం దుర్గ, ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షులు డి శివకుమార్, ఎమ్ క్రాంతి, కురసం సూర్యచంద్రరావు, మడకం దుర్గారావు, తెల్లం మునేశ్వరరావు పాల్గొన్నారు.

# అనుమానాస్పద స్థితిలో మహిళ మృతి

ప్రజాభూమి,బుట్టాయగూడెం.



మండలంలోని బూరుగువాడలో ఒక వివాహిత అనుమానాస్పద స్థితిలో మృతి చెందింది. స్థానికుల కథనం ప్రకారం బూరుగువాడకు చెందిన గొడ్డా శ్రీనివాస్, చిలకమ్మలకు ఒక కుమారుడు, ఇద్దరు కుమార్తెలు ఉన్నారు. వీరిలో మృతురాలు గొడ్డా రేఖా మాధురి(24) పెద్ద కుమార్తె. రేఖా మాధురి జీలుగుమిల్లి మండలం చంద్రమ్మ కాలనీకి చెందిన పండు సాయి కిరణ్ ను నాలుగేళ్లుగా ప్రేమించి, 8 నెలల క్రితం వివాహం చేసుకుంది. సాయికిరణ్ వెటర్నరీ అసిస్టెంట్గా విద్య పూర్తి చేయగా, రేఖా మాధురి జంగారెడ్డిగూడెం ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఫైనల్ ఇయర్ చదువుతున్నట్లు తెలిపారు. మృతురాలు రేఖా మాధురి తన భర్త సాయికిరణ్ తో కలిసి రెండు రోజుల క్రితం చంద్రమ్మ కాలనీ నుండి బూరుగువాడ తల్లిదండ్రుల ఇంటికి వచ్చింది. అనంతరం ఈనెల నాలుగో తేదీ మంగళవారం బురుగువాడ నుండి భర్తతో కలిసి చంద్రమ్మ కాలనికి తిరుగు ప్రయాణం వెళుతూ, పూచికపాడు వద్ద భార్యాభర్తల మధ్య స్వల్ప వివాదం చోటుచేసుకుంది. దీనితో రేఖా మాధురి తండ్రి శ్రీనివాస్ కు ఫోన్ చేయగా, బూరుగువాడ ఇంటికి తీసుకు వచ్చేసాడు. ఆమె వెనకే భర్త కూడా తిరిగి బూరుగుపాడు చేరుకున్నాడు. శ్రీనివాసు కుటుంబీకులు బుధవారం ఉదయం పనిలోకి వెళ్ళగా, సాయికిరణ్, రేఖామాధురి ఇంటి వద్దనే ఉండిపోయారు. అత్తమామలు పనిలోకి వెళ్ళిన కొంతసేపటికి సాయికిరణ్ వారికి ఫోన్ చేసి, తన భార్య రేఖా మాధురి ఫ్యాన్కు ఉరివేసుకొని ఆత్మహత్య చేసుకున్నట్లు తెలిపాడు. మృతురాలి తల్లిదండ్రులు ఇంటికి వచ్చి చూడగా, తమ కుమార్తె మృతదేహం నేలపై పడుకోబెట్టి ఉందని, మెడ చుట్టూ కమిలిపోయిన తీవ్రగాయాలు ఉండడంతో, తమ కుమార్తె మృతిపై అనుమానం వచ్చిన తల్లిదండ్రులు ఈ విషయాన్ని గ్రామ మహిళ సేవా కార్యకర్త మడకం సుశీల ద్వారా బుట్టాయగూడెం పోలీసులకు ఫిర్యాదు చేశారు. సమాచారం తెలుసుకున్న పోలవరం డిఎస్పి ఎం.వెంకటేశ్వరరావు, పోలవరం సిఐ బి. వెంకటేశ్వరరావు, బుట్టాయిగూడెం ఎస్సై దుర్గా మహేశ్వరరావు తమ సిబ్బందితో హటాహుటిన సంఘటన స్థలానికి వచ్చి, పరిశీలించారు. ఈ సందర్భంగా డిఎస్పి ఎం. వెంకటేశ్వరరావు మాట్లాడుతూ గొడ్డ రేఖా మాధురి మరణంపై ఆమె తల్లిదండ్రుల ఫిర్యాదుతో అనుమానాస్పద మృతిగా కేసు నమోదు చేశామని, దీనిపై సిఐ వెంకటేశ్వరరావు ఎస్ఐ దుర్గా మహేష్ లతో విచారణ జరిపించి నిందితులపై చర్యలు తీసుకుంటామని చెప్పారు. రేఖా మాధురి మృతదేహాన్ని జంగారెడ్డిగూడెం ప్రభుత్వాసుపత్రికి పోస్టుమార్టం నిమిత్తం తరలించారు. రేఖామాధురి మరణంతోగ్రామంలోవిషాదఛాయలు అలుముకున్నాయి.

# గుండెపోటుతో మహిళ మృతి

ప్రజాభూమి, వి.ఆర్.పురం.







తీవ్ర అనారోగ్యంతో బాధపడుతూ కూనవరం మండలం కోతుల గుట్ట సిహెచ్సి వైద్యశాలలో వడ్డిగూడెం పంచాయతీ బీసీ కాలనీకి చెందిన కారం బేబీ (28) అనే మహిళ చికిత్స పొందుతూ బుధవారం ఉదయం నాలుగు గంటలకు గుండెపోటుతో మృతి చెందిన సంఘటన మండలంలో చోటుచేసుకుంది. మృతురాలి భర్త కోట్ల రాజు తెలిపిన వివరాల ప్రకారం తన భార్యకు శనివారం కాళ్ళ వాపులు, తిమ్మిర్లు వస్తున్నాయని స్థానిక రేకపల్లి వైద్యశాలకు వెళ్ళామని, అక్కడి నుంచి కోతులు గుట్ట వైద్యశాలకు వైద్యులు రిఫర్ చేశారని అన్నారు. కోతులు గుట్ట వైద్యశాలలో వైద్యులు పరీక్షించి యూరిన్ ఇన్ఫెక్షన్ ఉంది అని చెప్పారని, ఇంకా ఇతర ఆరోగ్య సమస్యలు ఉన్నాయని చెప్పి వైద్యం అందిస్తున్నారని, మంగళవారం నాటికి కాస్త మెరుగుపడిందని బుధవారం డిశ్చార్జి చేస్తామని కూడా చెప్పారు అని అన్నారు. అంతలో బుధవారం ఉదయం (తెల్లవారు జామున) నాలుగు గంటలకు నా భార్య మృతి చెందిందని ఆయన బోరున విలపించాడు. మృతురాలికి సాహితీ అనే నాలుగేళ్ల చిన్నారి, ఆరు నెలల పసికందు పాప ఉన్నారు. కారం బేబీ అకాల మరణంతో గ్రామంలో విషాదఛాయలు అలుముకున్నాయి, మృతురాలి కుటుంబానికి ప్రభుత్వం తరుపున ఆర్థిక సాయం అందించి ఆదుకోవాలని గ్రామస్తులు కోరుతున్నారు.

**- కోతుల గుట్ట సిహెచ్సి వైద్యశాల సూపరెన్టెంట్ డాక్టర్ కే మహేష్ వివరణ.**

బేబీ అనే మహిళ మార్చి ఒకటో తారీఖున సాయంత్రం మా వద్దకు నీళ్ల విరోచనాలు అయ్యాయని, కాళ్లవాపు, కాళ్ళూ చేతులు తిమ్మిర్లు లాగటం సమస్యలతో వచ్చిందని, మరుసటి రోజు ఉదయం రక్త పరీక్షలు అన్నీ చేయించాము అని, రక్త కణాలు పడిపోయాయని, యూరిన్ ఇన్ఫెక్షన్ ఉందని, రక్తహీనత (అనీమియా) సమస్య కూడా ఉందని, బిపి 100కు పడిపోయిందని, లవణాలు పడిపోయాయని ఈ సమస్యకు గుండె స్కానింగ్ అవసరం ఉంటుందని చెప్పామని, ఈ సమస్యలతో ఉన్న ఆమెకు పరిస్థితి మెరుగు పడిందని బుధవారం డిశ్చార్జి చేసి పరదర్గా ఏమేమి వైద్యం చేయించుకోవాలనేది చెబుదామనుకున్నామని, ఇంతలో తెల్లవారు జామున నాలుగు గంటలకు ఊపిరాడక పోవడం అశేషంగా పడి ఉండటం జరిగిందని, వెంటనే ఆమెకు నాలుగు సార్లు సి పి ఆర్ చేసామని, ఈసీజీ కూడా తీసామని కానీ ఫలితం లేకపోయిందని, ఆమే హార్ట్ ఎటాక్ తో మృతి చెందిందని వైద్యులు తెలిపారు.

# కూటమి నేతృత్వంలో అన్నీ విజయాలే
## - మాజీ ఎమ్మెల్సీ ఆదిరెడ్డి అప్పారావు
## - రాజమండ్రిలో పేరాబత్తుల విజయోత్సవ సంబరాలు

ప్రజాభూమి, రాజమహేంద్రవరం :



ఏ ఎన్నికల్కైనా కూటమి నేతృత్వంలో ఇకపై అన్నీ విజయాల పరంపరేనని మాజీ ఎమ్మెల్సీ ఆదిరెడ్డి అప్పారావు అన్నారు. ఇటీవల జరిగిన గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికల్లో కూటమి అభ్యర్థి పేరాబత్తుల రాజశేఖరం ఘన విజయం సాధించిన నేపథ్యంలో రాజమహేంద్రవరం తిలక్ రోడ్డులోని పార్టీ కార్యాలయం వద్ద కేక్ కట్ చేసి, బాణాసంచా పేల్చి విజయోత్సవ సంబరాలు జరిగాయి. ఈ కార్యక్రమానికి మాజీ ఎమ్మెల్సీ ఆదిరెడ్డి అప్పారావు ముఖ్య అతిథిగా హాజరై కేక్ కట్ చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ పేరాబత్తుల విజయం కోసం ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్, తాము, పార్టీ కేడర్, జనసేన నాయకులు, బీజేపీ నాయకులు ఎంతగానో శ్రమించారన్నారు. 2024 సాధారణ ఎన్నికల్లో కూటమి ఘన విజయం సాధించిందని, ఇప్పుడు మళ్లీ ఎమ్మెల్సీ ఎన్నికల్లో విజయం కేతనం ఎగురవేసిందన్నారు. కూటమి నేతృత్వంలో గతంలో రాజమహేంద్రవరంలో ఆర్యాపురం, జాంపేట కో ఆపరేటివ్ బ్యాంకులను కైవసం చేసుకున్నామని, అలాగే ది రాజమండ్రి ఛాంబర్ ఆఫ్ కామర్స్ను కూడా కైవసం చేసుకున్నామన్నారు. భవిష్యత్తులో ఏ ఎన్నికలు జరిగా ఈ విజయాల పరంపరే కొనసాగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్యాపురం బ్యాంకు చైర్మన్ చల్లా శంకరరావు, ఛాంబర్ మాజీ అధ్యక్షులు దొండపాటి సత్యంబాబు, టీడీపీ నగర అధ్యక్షులు రెడ్డి మణేశ్వరరావు, ప్రధాన కార్యదర్శి బుడ్డిగ రాధా, ఉపాధ్యక్షులు ఉప్పులూరి జానకి రామయ్య, రాజమండ్రి పార్లమెంట్ కమిటీ ఉపాధ్యక్షులు మజ్జి రాంబాబు, రాష్ట్ర, జిల్లా, నగర వివిధ కమిటీల సభ్యులు, అధిక సంఖ్యలో మహిళలు, యువకులు తదితరులు పాల్గొన్నారు.

ప్రజాభూమి
కాకినాడ

## గురుకుల విద్యాలయాల్లో ప్రవేశాలకు నోటిఫికేషన్ విడుదల

ప్రజా భూమి తుని






ఆంధ్రప్రదేశ్ గురుకుల విద్యాలయాల్లో విద్యార్థుల ప్రవేశానికి నోటిఫికేషన్ విడుదల అయిందని తుని జగన్నాథగిరి గురుకుల పాఠశాల ప్రిన్సిపల్ సిహెచ్. హేమలత తెలిపారు. గురుకుల విద్యాలయాల్లో చేరేందుకు ఆన్లైన్లో దరఖాస్తు చేసుకోవాలని ఏప్రిల్ 25వ తేదీన ప్రవేశపరీక్ష నిర్వహిస్తారని ఆమె వివరించారు. జగన్నాధ్గిరి గురుకుల పాఠశాలలో ఐదో తరగతిలో చేరేందుకు 80 సీట్లు, 6 7 8 తరగతిలో మిగులు సీట్లకు మార్చి 31వ తేదీలోగా దరఖాస్తు చేసుకోవాలన్నారు.

## అనాధ శవానికి అంతిమ సంస్కారాలు చేసి మానవత్వం చాటుకున్న.... వివేకానంద సేవా సమితి సభ్యులు





ప్రజా భూమి ప్రతినిధి ఏలేశ్వరం

కాకినాడ జిల్లా కరప మండలం సిరిపురం గ్రామానికి చెందిన విశ్వబ్రాహ్మణ కులానికి చెందిన కిర్లంపూడి సూర్యనారాయణ (75) గత కొన్ని రోజుల నుండి యర్రవరం జాతీయ రహదారి ప్రక్కన దీన స్థితిలో ఉండటంతో వివేకానంద సేవా సమితి అధ్యక్షులు మైరాల నాగేశ్వరరావు వారి బృందంతో కలిసి అతనిని వివరాలు అడిగి తెలుసుకున్నారు అనంతరం అతనిని ప్రత్తిపాడు శారదా వయో వృద్ధాశ్రమంలో చేర్పించారు.అతనికి అనారోగ్య చేయగా ఆయనని మంగళవారం రాత్రి వివేకానంద సేవా సమితి సభ్యులు ఏలేశ్వరం ప్రభుత్వాసుపత్రికి తరలించారు.ఆయన ఆరోగ్యం మరెంత క్షీణించడం తో బుధవారం సూర్యనారాయణ ఏలేశ్వరం ఆసుపత్రి లో మృతి చెందారు.ఈ విషయం తెలుసుకున్న వివేకానంద సేవాసమితి అధ్యక్షులు మైరాల నాగేశ్వరరావు ఆధ్వర్యంలో అనాధ శవానికి అన్ని తానై అంతిమ సంస్కారాలు పూర్తి చేసి తన మానవత్వన్ని చాటు కున్నారు.ఈ అంతిమ సంస్కార యాత్ర కార్యక్రమం లో మైరాల నాగేశ్వరావు తో పాటుగా ప్రభుత్వ ఆసుపత్రి అభివృద్ధి కమిటీ చైర్మన్ వాగు రాజేష్,తొమ్మిదో వార్డ్ టిడిపి ఇంచార్జ్ బుగతా శ్రీను,ఏలేశ్వరం పోలీస్ స్టేషన్ హెడ్ కానిస్టేబుల్ పాండ్రంకి రామకృష్ణ, రాతికింద సతీష్, అడపా సుబ్రహ్మణ్యం,తాపీమేస్త్రి శంకర్,కర్రి రాంబాబు,పెండ్యాల రాజు,స్వీపర్లు అల్లం శివ, బంగారు దుర్గారావు పాల్గొన్నారు.

## సంక్రాంతి కి వస్తున్నాము సినిమా హీరోయిన్ మీనాక్షి చౌదరి శ్రీ భావన్నారాయణ స్వామి దర్శనం

ప్రజా భూమి ప్రతినిధి కాకినాడ



కాకినాడ జిల్లా కాకినాడ లోని శ్రీ భావన్నారాయణ స్వామి దేవాలయం న్ని బుధవారం ఉదయం 6 గంటలకు సంక్రాతి వస్తున్నాము సినిమా హీరోయిన్ మీనాక్షి చౌదరీ దర్శనం చేసుకున్నారు.. శ్రీ స్వామి వారి ఆలయ చరిత్ర తెలుసుకొనిన్నారు. అర్చకులు ఆమెకి స్వామి వారి విశిష్టత ని వివరించి ఆమెని దీవించి స్వామి తీర్ధ ప్రసాదములు ఇచ్చిస్వామి వారి ఆశీస్సులు అందజేశారు.

## కాకినాడలో సంక్రాంతికి వస్తున్నాం 50 రోజులు వేడుకలు

ప్రజా భూమి ప్రతినిధి కాకినాడ




కాకినాడ నగరంలోని శ్రీ తిరుమల థియేటర్లో మంగళవారం రాత్రి విక్టరీ వెంకటేష్ హీరోగా నటించిన సంక్రాంతి వస్తున్నాం సినిమా 50 రోజుల వేడుకలను బుధవారం ఘనంగా నిర్వహించారు. మంగళవారం శ్రీ తిరుమల థియేటర్లలో కేక్ కట్ చేసి అభిమానులు తన ఆనందోత్సవాలను పంచుకున్నారు. ఈ ఏడాది సంక్రాంతికి రెండు భారీ సినిమాల మధ్య ఎటువంటి అంచనాలు లేకుండా విడుదలై భారీ కలెక్షన్లను కొల్లగొట్టి రికార్డు స్థాయిలో కనక వర్షం కురిపించిందని అభిమానులు చెప్పారు. ఇంతటి ఘనవిజయం సాధించటానికి కారణమైన ప్రేక్షకులకు, చిత్ర నిర్మాతలకు, పంపిణీ దారులకు కాకినాడ వెంకటేష్ అభిమానులు ధన్యవాదాలు తెలిపారు. సంక్రాంతి వస్తున్నాం సాధించిన కలెక్షన్ రికార్డులు తెలియజేసే విధంగా శ్రీ తిరుమల థియేటర్లో అభిమానులు ఏర్పాటు చేసిన భారీ ఫ్లెక్సీలు చూపరులను ఆకట్టుకున్నాయి.

## ఉపాధ్యాయుల క్యాడర్ సీనియారిటీ లిస్టులలో తప్పులు సరి చేయాలి.. యూటిఎఫ్ డిమాండ్

ప్రజా భూమి ప్రతినిధి కాకినాడ

ఇటీవల రాష్ట్ర విద్యా శాఖ కమీషనర్ ఇచ్చిన ఆదేశాలతో కాకినాడ జిల్లా విద్యా శాఖ వారు ఉమ్మడి తూర్పు గోదావరి జిల్లా ఉపాధ్యాయుల క్యాడర్ సీనియారిటీ లిస్టులు డిఈవో వెబ్సైటు నందు ఈనెల 3 వ తేదీన విడుదల చేయడం జరిగింది..ఈ లిస్టులు మొత్తం తప్పులు తడక లా వున్నాయి.ఈ లిస్ట్ లు ప్రకారం తప్పులు సరి చేయించుకోవడానికి కాకినాడ జిల్లా విద్యా శాఖ కార్యాలయానికి వచ్చి సరి చేయించుకోవాలని తెలియజేస్తున్నారు..

ఈ లిస్టుల నందు 90 శాతం అన్ని తప్పులు వున్న కారణంగా వేల సంఖ్యలో ఉపాధ్యాయులు ఎన్నో వ్యయ ప్రయాసాలు కూర్చి కాకినాడ జిల్లా విద్యా శాఖ కార్యాలయానికి వచ్చి సరి చేయించుకోవలసిన పరిస్థితి వుంది..

కావున జిల్లా విద్యా శాఖ వారు సీనియారిటీ లిస్టుల నందు తప్పులు సరి చేసి సరియైన లిస్టులను తిరిగి డిఈవో వెబ్సైట్ నందు పొందుపరచిన అనంతరం ఏమైనా అప్పీల్స్ ఉంటే ఆన్లైన్ ద్వారా జిల్లా విద్యాశాఖకాదికారి వారికి సమర్పించడానికి అవకాశం కల్పించాలని యూటిఎఫ్ కాకినాడ జిల్లా శాఖ తరుపున జిల్లా విద్యా శాఖాధికారి పి రమేష్ గారికి ప్రాతినిధ్యం చేయడం జరిగింది...

ఈ ప్రాతినిధ్యంలో కాకినాడ జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్సులు సీ హెచ్ సూరిబాబు, కె వి వి నగేష్, రాష్ట్ర కార్యదర్శి టి రవి చక్రవర్తి పాల్గొన్నారు..



## ఒత్తిడిని అధిగమించేందుకు మహిళా ఉద్యోగులకు క్రీడలు దోహదం :కలెక్టర్ షాన్ మోహన్

ప్రజా భూమి ప్రతినిధి కాకినాడ



ప్రభుత్వ శాఖల్లో పని చేస్తున్న మహిళా ఉద్యోగులు తమ విధుల్లోని ఒత్తిడిని అధిగమించేందుకు క్రీడలు దోహదపడతాయని జిల్లా కలెక్టర్ షాన్ మోహన్ సగిలి పేర్కొన్నారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా ఏపీఎన్జీజీవో అసోసియేషన్( ఆంధ్రప్రదేశ్ నాన్-గెజిటెడ్, గెజిటెడ్ ఆఫీసర్స్) ఆధ్వర్యంలో జిల్లా క్రీడా మైదానంలో రెండు రోజుల పాటు మహిళా ఉద్యోగులకు నిర్వహిస్తున్న స్పోర్ట్స్ మీట్ ప్రారంభోత్సవ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా జిల్లా కలెక్టర్ హాజరై, స్పోర్ట్స్ మీట్ను ప్రారంభించారు. ఈ సందర్భంగా జాతీయ పతాకాన్ని జిల్లా కలెక్టర్, షాన్ మోహన్, ఏపీఎన్జీజీవో అసోసియేషన్ పతాకాన్ని జిల్లా అధ్యక్షుడు గుద్దటి రామ్మోహన్ రావులు ఆవిష్కరించారు. అనంతరం క్రీడలు ప్రారంభిస్తు జిల్లా కలెక్టర్ ప్రకటన చేసి, బెలూన్స్ ఎగరవేశారు. అనంతరం 100 మీటర్ల పరుగు పందాన్ని జిల్లా కలెక్టర్ ఏపీఎన్జీజీవో అసోసియేషన్ ప్రతినిధులతో కలిసి జండా ఊపి లాంచనంగా ప్రారంభించారు.

ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ షాన్ మోహన్ మాట్లాడుతూ బుధ గురువారాల్లో రెండు రోజులు మహిళా ఉద్యోగులు తమ రోజువారి విధులను పక్కనపెట్టి వయసుతో సంబంధం లేకుండా అందరూ ఈ ఆటల పోటీలలో పూర్తిగా నిమగ్నం కావాలన్నారు. ఏపీఎన్జీజీవో అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న క్రీడా పోటీల్లో మహిళాలు ఉత్సాహంగా పాల్గొనాలని జిల్లా కలెక్టర్ తెలిపారు. నిత్యం కార్యాలయాల్లోని విధులు, కుటుంబ బాధ్యతలతో మహిళలు ఒత్తిడికి గురవుతూ ఉంటారన్నారు. ఈ క్రీడా పోటీలను భవిష్యత్తులను కొనసాగించేలా అసోసియేషన్ ప్రతినిధులు కృషి చేయాలని జిల్లా కలెక్టర్ సూచించారు. కాకినాడ ప్రభుత్వ సామాన్య ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ ఎస్ లావణ్య కుమారి మాట్లాడుతూ సమాజ నిర్మాణంలో మహిళల పాత్ర కీలకమైనదన్నారు. మహిళలు మానసికంగా, శారీరకంగా దృఢంగా ఉన్నప్పుడే తమ కుటుంబాలను, ఉద్యోగ బాధ్యతలను సక్రమంగా నిర్వర్తించగలరని ఆమె తెలిపారు. ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా ఏపీఎన్జీజీవో అసోసియేషన్ అధ్యక్షులు జి రామ్మోహన్ రావు మాట్లాడుతూ 2019 నుంచి మహిళా దినోత్సవం పురస్కరించుకుని మహిళా ఉద్యోగులకు క్రీడా పోటీలు నిర్వహించడం ప్రారంభించామన్నారు. కొవిడ్ కారణంగా రెండు సంవత్సరాలు ఈ క్రీడా పోటీలు నిర్వహించలేదని ఆయన తెలిపారు. రెండు రోజులపాటు జరిగే ఈ క్రీడా పోటీల్లో 12 రకాల వివిధ పోటీలు నిర్వహిస్తామన్నారు. జిల్లాలోని మహిళా ఉద్యోగులను ప్రోత్సహిస్తూ ఈ స్పోర్ట్స్ మీట్లో మహిళా ఉద్యోగులందరూ పాల్గొనేలా రెండు రోజులు ప్రత్యేకంగా సెలవు మంజూరు చేసినందుకు ఆయన ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్కు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు.

కార్యక్రమంలో ఏపీఎన్జీజీవో అసోసియేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షులు పీ శ్రీనివాసు, జిల్లా కార్యదర్శి పి వెంకటకృష్ణ, ఏపీఎన్జీజీవో అసోసియేషన్ మాజీ అధ్యక్షులు ఎ రామానాయుడు, బి ఆశీర్వాదం, మహిళా విభాగం చైర్ పర్సన్ బి సుజాత, జిల్లా కోశాధికారి వై పద్మ మీనాక్షి, మహిళా విభాగం కన్వీనర్ ఎ దేవి, వివిధ శాఖల ఉద్యోగుల అసోసియేషన్ ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## ఏలేశ్వరం ఆర్టీసీ డిపో మేనేజర్ మొండి వైఖరికి నిరసనగా.....ఆర్టీసీ ఉద్యోగ కార్మికులు ఆందోళన

ప్రజా భూమి ప్రతినిధి ఏలేశ్వరం





ఏలేశ్వరం ఆర్టిసి డిపో మేనేజర్ మొండి వైఖరి కి నిరసనగా డిపో ఉద్యోగ కార్మికులు గత 12 రోజులుగా ఆందోళన బాట పట్టారు. సోమవారం నుండి రిలే నిరాహార దీక్షలు చేపట్టారు. దీనికి సంబంధించిన పూర్తి వివరాలు ఇలా ఉన్నాయి. డ్రైవర్ ఎస్ వి రమణ అక్రమ సస్పెన్షన్ రద్దు చేయాలని కోరుతూ ఏలేశ్వరం ఆర్టీసీ డిపో లో ఉన్న అన్ని యూనియన్లు జేఏసీగా ఏర్పడి గత సోమవారం నుండి రిలే నిరాహార దీక్షలు చేపట్టారు. ఈ మేరకు జేఏసీ కన్వీనర్ యు బి ఎం కుమార్ మాట్లాడుతూ 1/2019 జీవోను డిపో మేనేజర్ తుంగలో తొక్కి కార్మికుల జీవితాలతో ఆటలాడుకుంటున్నారని ఆరోపించారు. మరొక జేఏసీ కన్వీనర్ కే త్రిమూర్తులు మాట్లాడుతూ 1/2019 జీవో కు వ్యతిరేకంగా డిపో మేనేజర్ వ్యవహరిస్తున్నారని విమర్శించారు. డ్రైవర్ జీవి రమణ ను జీవో కు వ్యతిరేకంగా సస్పెండ్ చేయడానికి నశిస్తూ గత 12 రోజులుగా ఎర్ర రిబ్బలు ధరించి విధులకు హాజరై మధ్యాహ్నం డిపో గేట్ మీటింగ్ లో నిరసన వ్యక్తం చేస్తున్న డిపో మేనేజర్ నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తున్నారని ఆయన ఎద్దేవా చేశారు. ఇప్పటికైనా డిపో మేనేజర్ జీవో 1/2019 ఖచ్చితంగా అమలు చేసి డ్రైవర్ ఎస్ వి రమణ తిరిగి విధులలోనికి తీసుకోవాలని అలా లేని పక్షంలో రాష్ట్ర వ్యాప్తంగా రిలే నిరాహార దీక్షలు చేపట్టడం జరుగుతుందని ఆయన హెచ్చరించారు. డ్రైవర్లు పి బాలరాజు, సిహెచ్ లోవరాజు నిరాహార దీక్షలో కూర్చుని సంఘీభావం తెలిపారు. అనంతరం మధ్యాహ్నం గేటు మీటింగ్ వద్ద కార్మికులు 11వ రోజు ఆందోళన బాట పట్టారు. ఈ ఆందోళన కార్యక్రమంలో ఏ పి పి టి బిసి డబ్ల్యు ఏ, ఏపీపిటి జి ఇ ఏ కోశాధికారి భీమన సూరిబాబు,ఎన్.వి. రావు, కే ప్రవిజ్, చలం, చిన్నబాబు,వీరవరం శ్రీను, ఎల్ ఎన్ రావు, జక్కా శ్రీను,ఎస్ ఎస్ కుమార్, మహిళా కండక్టర్లు రాజ్యలక్ష్మి, సిహెచ్ వెంకటలక్ష్మి,పల్ల ప్రసాద్ తదితరులు ఉన్నారు.

## జర్నలిస్టుల హక్కులు పరిరక్షణ, సంక్షేమానికి కృషి-ఏపీడబ్ల్యూజేఎఫ్ జిల్లా కార్యవర్గ సమావేశం

ప్రజా భూమి ప్రతినిధి కాకినాడ



ప్రజలకు, ప్రభుత్వానికి మధ్య వారధిలా పనిచేస్తూ నిత్యం ప్రజాసమస్యల పరిష్కారానికి తమ వంతుగా కృషి చేస్తున్న వర్కింగ్ జర్నలిస్టుల హక్కుల పరిరక్షణ కోసం, సంక్షేమానికి ఆంధ్రప్రదేశ్ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్ (ఏపీడబ్ల్యూజేఎఫ్) నిరంతరం పనిచేస్తుందని ఫెడరేషన్ కాకినాడ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు వాతాడ నవీన్ రాజ్, లక్ష్మణ్ ముమ్మిడి అన్నారు. బుధవారం కాకినాడ పెన్షనర్స్ అసోసియేషన్ భవనంలో జిల్లా కార్యవర్గ సమావేశం జరిగింది. ఈ సందర్భంగా జర్నలిస్టులపై జరుగుతున్న దాడుల నిరోధానికి ప్రభుత్వం ప్రత్యేక చర్యలు చేపట్టాలని కోరారు. అక్రిడిటేషన్ కార్డులను త్వరితగతిన ఇచ్చే విధంగా చొరవ చూపాలన్నారు. జర్నలిస్టుల పిల్లలకు ప్రైవేటు విద్యాసంస్థల్లో 50శాతం ఫీజు రాయితీ ఎక్కడా అమలు కావడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వం దీనిపై వెంటనే చొరవ తీసుకుని విద్యాశాఖ అధికారులకు ఆదేశాలు ఇవ్వాలని, అర్హులైన వారందరికీ ఇళ్ల స్థలాలు ఇచ్చి, ఇళ్ళు నిర్మించి ఇవ్వాలని, జర్నలిస్టులపై దాడులను నివారించాలని, జర్నలిస్టుల సంక్షేమానికి ప్రభుత్వం ప్రత్యేక చర్యలు తీసుకోవాలని, భవిష్యత్తులో పలు పోరాటాలు చేయాలని ఈ సందర్భంగా కార్యాచరణను రూపొందించామన్నారు. జర్నలిస్టుల ప్రమాద బీమా, హెల్త్ ఇన్సూరెన్స్ వంటి వాటిపై సమావేశంలో సుదీర్ఘ చర్చ జరిగింది. త్వరలో ఆంధ్రప్రదేశ్ బ్రాడ్కాస్టింగ్ జర్నలిస్ట్ అసోసియేషన్ (ఏపీబీజేఏ) జిల్లా నూతన కమిటీని ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. నియోజక వర్గాల కమిటీల గత కార్యక్రమాల సమీక్ష, భవిష్యత్తు కార్యాచరణను ఈ సమావేశంలో రూపొందించారు. ప్రత్తిపాడు, పెద్దాపురం, జగ్గంపేట, పిఠాపురం, కాకినాడ సిటీ, కాకినాడ రూరల్ నియోజకవర్గాల కమిటీ సభ్యులు, ఫెడరేషన్ రాష్ట్ర నాయకులు ఎస్.కె.ముస్నీ, ఎండి అధికార్, జిల్లా కోశాధికారి పి. రామకృష్ణ, కార్యవర్గ సభ్యులు జి శోభన్ బాబు, పుర్రె త్రినాధ్, ఆలమండ ప్రసాద్, ఏవీ వీరబాబు, సత్తిబాబు, బాబీ, నానాజీ, సత్య, స్టాలిన్, శ్రీధర్, మల్లేష్, వాసంశెట్టి శ్రీనివాస్, బీ. లోవరాజు,డి. శ్రీధర్ తదితరులు పాల్గొన్నారు.

## ఏ పోరాటానికైనా సైన్యం అవసరం :కమ్యూనిస్ట్ పార్టీ కు కార్యకర్తలే సైన్యం

### శ్రామిక వర్గ విముక్తే అంతమ లక్ష్యం మతోన్మాదాన్ని ఎదుర్కోవడానికి లౌకిక శక్తులు ఏకం కావాలి సీపీఐ జాతీయ కార్యవర్గ సభ్యులు అక్కినేని వనజ పిలుపు

ప్రజా భూమి ప్రతినిధి రాజమహేంద్రవరం





దేశంలో మతోన్మదాన్ని ఎదుర్కోవడానికి ప్రజాస్వామిక లౌకిక శక్తులు ఏకం కావాలని సీపీఐ జాతీయ కార్యవర్గ సభ్యురాలు అక్కినేని వనజ పిలుపునిచ్చారు.బుధవారం ఉదయం స్థానిక సీపీఐ కార్యాలయంలో మూడు రోజుల సీపీఐ జిల్లా స్థాయి కార్యకర్తల వర్క్ షాప్ ను అక్కినేని వనజ ప్రారంభించారు . దీనికి రైతు సంఘము జిల్లా అధ్యక్షులు పంతం నాగేశ్వరావు అధ్యక్షత వహించారు ముందుగా సీపీఐ జిల్లా కార్యదర్శి మూడు రోజుల వర్క్ షాప్ ను వివరాలను వెల్లడించారు .అక్కినేని వనజ మాట్లాడుతూ ఈ సమాజం లో పౌరాలందరకి సమాన అవకాశాలు, హక్కులు లేవని అత్యధిక వర్గాల వారు తమ శ్రమతో బతుకు బండి కష్టంగా ఉందని అన్నారు వీరి శ్రమ ఫలితంగా అప్పనంగా అనుభవించే అల్ప సంఖ్యావర్గం గా ఉందని ఆమె అన్నారు. ఈ దోపిడీ నుండి శ్రామిక వర్గం విముక్తి కోసం పార్టీ కార్యకర్తలు సైద్దంతికంగా ముందుకు సాగాలని ఆమె పిలుపు నిచ్చారు రాజకీయ బోధన అనేది సిద్ధాంత పోరాటం లో అంతర్భంగా ఉండాలని ఆమె అన్నారు నేటి సమాజంలో యువత ను పాలకులు విష సంస్కృతి లో వుండే విధంగా కుట్ర పూరితంగా వ్యవహరిస్తున్నారని అన్నారు విద్యార్థి యువకులు దేశం కోసం, సమాజం కోసం ఆలోచించలని ఆమె తెలిపారు ప్రజాసమస్యల మీద అవగాహన చేసుకుని ప్రజా పోరాటాలకు కార్యకర్తలు సన్నద్ధం కావాలని ఆమె పిలుపునిచ్చారు .అనంతరం మార్క్సిస్ట్ తత్వ శాస్త్రం మూలసూత్రాలు అనే అంశంపై ప్రొఫెసర్ రాజబాబు మాట్లాడారు మధ్యాహ్నం నుండి దోపిడీ అంటే ఏమిటి వివిధ రూపాలు పరిష్కార మార్గాలు అనే అంశంపై ప్రొఫెసర్ కె వెంకటరమణ మాట్లాడారు ఈ వర్క్ షాప్ లో పార్టీ జిల్లా కార్యవర్గ సభ్యులు వి కొండల రావు, కె జ్యోతి రాజు, కె శ్రీనివాస్ చింతలపూడి సునీల్, సప్ప రమణ పాల్గొన్నారు

## రాష్ట్ర కబడ్డీకి లిన సామర్లకోట లోజిల్లా టీముల ఎంపిక

**సామర్లకోట, మార్చి 5, పల్లె జ్యోతి ప్రతినిధి:**



రాష్ట్రస్థాయి పోటీలకు ఉమ్మడి తూర్పు గోదావరి జిల్లా కబడ్డీ జట్లు సబ్ –జూనియర్ బాలురు, బాలికల జట్ల ఎంపిక ఈనెల 9వ తేదీ ఆదివారం మధ్యాహ్నం 2 గంటలకు సామర్లకోట బచ్చు ఫౌండేషన్ మున్సిపల్ హై స్కూల్ లో నిర్వహిస్తున్నట్టు జిల్లా కబడ్డీ సంఘం కార్యదర్శి కొండపల్లి శ్రీనివాసు, అధ్యక్షులు డివీవిఎస్ శ్రీనివాసు, కోశాధికారి నిమ్మకాయల కిరణ్ కుమార్ లు తెలిపారు. ఎంపికకు హాజరయ్యే క్రీడాకారులు వయస్సు 2009 మార్చి 30 తరువాత పుట్టిన వారై ఉండాలన్నారు. బాలురు, బాలికలు 55 కేజీల లోపు బరువు ఉండవలన్నారు. ఈ ఎంపికలు మట్టి నెల పై నిర్వహించబడుతుందని,

ఎంపికైన జట్లు ఈనెల 14 నుండి 16వ తేదీ వరకు ఉమ్మడి కడప జిల్లా పులివెందులలో జరిగే రాష్ట్ర స్థాయి కబడ్డీ పోటీలలో ఉమ్మడి తూర్పు గోదావరి జిల్లా తరుపున ప్రాతినిధ్యం వహిస్తారన్నారు. ఎంపికకు విచ్చేసే క్రీడాకారులు తప్పనిసరిగా ఒరిజినల్ ఆధార్ కార్డు వెంట తీసుకుని రావాలని, ఈ అవకాశన్ని సద్వినియోగం చేసుకోవాలని కార్యదర్శి శ్రీనివాస్ తెలిపారు.

ప్రజాభూమి



## విగ్రహ ఏర్పాటుకు వైకాపా నాయకుడి రూ. లక్ష వితరణ

ప్రజాభూమి, హిందూపురం టౌన్



హిందూపురం మండల పరిధిలోని కొటిపి లో నూతనంగా నిర్మించిన షిరిడి సాయిబాబా దేవాలయంలో విగ్రహ ఏర్పాటుకు ఆ గ్రామానికి చెందిన వైకాపా రాష్ట్ర సహాయ కార్యదర్శి కొటిపి హనుమంత్ రెడ్డి వితరణ గావించారు. గ్రామంలో నూతనంగా నిర్మించిన దేవాలయంలో శిరిడి సాయిబాబా విగ్రహం ఏర్పాటుకు తన వంతు సహాయంగా రూ.లక్ష ను బుధవారం గ్రామ పెద్దల సమక్షంలో ఆలయ కమిటీ ప్రతినిధులకు అందజేశారు. గ్రామంలో నిర్మిస్తున్న దేవాలయంలో విగ్రహం ఏర్పాటుకు హనుమంతరెడ్డి విరాళం అందజేయడం పట్ల ఆలయ కమిటీ ప్రతినిధులు కృతజ్ఞతలు తెలిపారు.

## కామన్ పీజీ ఎంట్రన్స్ విధానాన్ని రద్దు చేయాలి

### -జీ.వో.నె. 77న రద్దు చేయాలి -ఏఐఎస్ఎఫ్ నాయకుల నిరసన

ప్రజాభూమి, హిందూపురం టౌన్



విద్యార్థులకు శాపంగా మారిన గత ప్రభుత్వం తీసుకొచ్చిన కామన్ పీజీ ఎంట్రన్స్ టెస్ట్ విధానాన్ని వెంటనే రద్దు చేయాలని ఏఐఎస్ఎఫ్ జిల్లా ఉపాధ్యక్షులు నరసింహామూర్తి కోరారు. బుధవారం విద్యారంగ సమస్యలపై ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో తహసిల్దార్ కార్యాలయం వద్ద నిరసన వ్యక్తం చేసి తహసిల్దార్ వెంకటేష్ కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా నరసింహామూర్తి మాట్లాడుతూ, గత ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాల వల్ల యూనివర్సిటీ కేంద్రంలో విద్యార్థులు లేక కొన్ని విభాగాలను మూసివేయాల్సిన పరిస్థితి నెలకొందన్నారు. అదే విధంగా జీవో నెంబర్.77ను తీసుకురావడం వల్ల దాదాపు 10 లక్షల మంది విద్యార్థులు ఉన్నత విద్యకు దూరమవుతూ ఆవేదనకు గురవుతున్నారని తెలిపారు. విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ యువగళం పాదయాత్రలో ఇచ్చిన హామీలను నిలబెట్టుకోవాలని డిమాండ్ డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ నాయకులు వెంకటేష్, మహేష్, నరేంద్ర, నాగేంద్ర, తదితరులు పాల్గొన్నారు.

## రీసర్వే నాణ్యతగా చేపట్టాలి- జాయింట్ కలెక్టర్ శివ్ నారాయణ్ శర్మ

ప్రజాభూమి, అనంతపురము



భూ రీసర్వే నాణ్యతగా చేపట్టాలని జాయింట్ కలెక్టర్ శివ్ నారాయణ్ శర్మ సంబంధిత అధికారులను ఆదేశించారు. బుధవారం బుక్కరాయసముద్రం మండలంలోని రెడ్డిపల్లి గ్రామం వద్ద రీసర్వేలో భాగంగా చేపడుతున్న గ్రౌండ్ టు థింగ్ కార్యక్రమాన్ని జాయింట్ కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ రీసర్వేలో భాగంగా ముందస్తుగా రైతులకు నోటీసులు ఇవ్వాలని, రోజువారీగా లక్ష్యాన్ని ప్రణాళిక ప్రకారం చేపట్టాలని సూచించారు. నాణ్యతగా రీసర్వే చేపట్టడం అత్యంత ముఖ్యమైనదన్నారు. అనంతరం జాయింట్ కలెక్టర్ అనంతపురం రూరల్ మండలంలోని తాటిచెర్ల గ్రామం వద్ద రీసర్వే చేసిన అనంతరం చేపట్టిన వ్యాలిడేషన్ పనులను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో సర్వే ఏడి రూప్ల నాయక్, తహసీల్దార్ పుణ్యవతి, తదితరులు పాల్గొన్నారు.

## పాలచర్ల ఉపసర్పంచ్ అనారోగ్యంతో మృతి

ప్రజాభూమి, రాప్తాడు




మండల పరిధిలోని పాలచర్ల ఉప సర్పంచ్ కుమ్మర నరసింహులు(60)గురువారం అనారోగ్యంతో మృతి చెందాడు . కుటుంబ సభ్యులు తెలిపిన వివరాల మేరకు కుమ్మరి నరసింహులు వ్యవసాయ, ఉపాధి కూలీ పనులు చేసుకుంటూ జీవనం సాగించే వాళ్ళని మంగళవారం రాత్రి ఉన్న పాటుగా గుండెపోటుకు గురి కావడంతో కుటుంబ సభ్యులు, స్థానికులు చికిత్స నిమిత్తం అనంతపురం ప్రభుత్వ ఆసుపత్రికి తీసుకెళ్లారు ,బుధవారం ఉదయం చికిత్స పొందుతూ ఆసుపత్రిలో నరసింహులు మృతి చెందాడు అని కుటుంబ సభ్యులు తెలిపారు . మృతుడు నరసింహులకు ముగ్గురు కూతుర్లు ,ఒక కుమారుడు ఉన్నారు . ఇంటికి పెద్దదిక్కును కోల్పోవడంతో కుటుంబ సభ్యులు శోకసముద్రంలో మునిగిపోయారు.

## చలో ఢిల్లీ విజయవంతం చేయండి

### -గోడపత్రికలు విడుదల చేసిన బీసీ నాయకులు

ప్రజాభూమి, హిందూపురం టౌన్

చట్టసభల్లో బీసీ కులాలకు రిజర్వేషన్ సౌకర్యం కల్పించాలని, ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ యాక్ట్ తరహాలో బీసీలకు కూడా ప్రత్యేక చట్టం అమలు చేయాలని నిర్వహిస్తున్న చలో ఢిల్లీని విజయవంతం చేయాలని బీసీ సంఘం నాయకులు పిలుపునిచ్చారు. ఈ మేరకు బుధవారం స్థానిక ప్రెస్ క్లబ్ లో చలో ఢిల్లీ గోడ పత్రికలను విడుదల చేశారు. ఈ సందర్భంగా బీసీ సంఘం నాయకులు మాట్లాడుతూ, ఈ నెల 12, 13 వ తేదీల్లో జాతీయ బీసీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న చలో ఢిల్లీ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు తెలిపారు. దేశవ్యాప్తంగా 70 కోట్లకు పైగా బీసీ జనాభా ఉన్నట్లు తెలిపారు. బీసీ కులాలకు చట్టసభలో రిజర్వేషన్లు కల్పించాలని, రూ.2 లక్షల కోట్ల నిధులతో ప్రత్యేక కేంద్ర మంత్రిత్వ శాఖను ఏర్పాటు చేయాలని కోరారు. దీనికి తోడు న్యాయవ్యవస్థలో ఎస్సీ, ఎస్టీలకు విధంగా అయితే అట్రాసిటీ చట్టం అమలులో ఉందో అదే తరహాలో కుల దూషణ చట్టాలను బీసీ కులాలకు రూపకల్పన చేయాలని డిమాండ్ చేశారు. దక్షిణ భారతదేశ ఓబీసీ సంక్షేమ సంఘం, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర బీసీ సంఘం సంయుక్తంగా ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ నెల 12, 13వ తేదీల్లో ఢిల్లీ ఆంధ్ర భవన్ అంబేద్కర్ ఆడిటోరియంలో బీసీ మేధావుల సదస్సు తదితర కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందన్నారు. బీసీ కులాల వారందరూ ఐక్యతతో పోరాడి డిమాండ్ల సాధనకు ముందుకు రావాలన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ లో అసెంబ్లీలో బీసీ బిల్లు, బీసీ జనగణన కోసం తీర్మానం చేసి కేంద్రానికి పంపాలని కోరారు. అధిక సంఖ్యలో బీసీ నేతలు, మేధావులు చలో ఢిల్లీ కార్యక్రమంలో పాల్గొని విజయవంతం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో బీసీ నాయకులు కేవి చలపతి, రామచంద్ర, పార్వతమ్మ, పద్మావతి, రామకృష్ణప్ప, గంగాధరప్ప, భాస్కర్, నాగభూషణం, రామలింగప్ప, ఉల్కాలప్ప తదితరులు పాల్గొన్నారు.




## పుట్టపర్తి నియోజకవర్గంలో హంద్రీనీవా ద్వారా 193 చెరువులకు, 2 రిజర్వాయర్లు ఎప్పటిలోగా నీళ్లు ఇస్తారు ?ఎప్పటిలోగా పూర్తి చేస్తారు?

### పుట్టపర్తి నియోజకవర్గ రైతాంగ సమస్యలపై అసెంబ్లీ సమావేశంలో గళం వినిపించిన ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి

ప్రజాభూమి ప్రతినిధి,పుట్టపర్తి :

పుట్టపర్తి నియోజకవర్గంలో 6 మండలాల్లో ఉన్న 193 చెరువులు రెండు రిజర్వాయర్లు హంద్రీనీవా ప్రాజెక్టు ద్వారా ఎప్పట్లోగా పనులు పూర్తి చేసి నీరు ఇస్తారు తెలపాలని పుట్టపర్తి నియోజకవర్గ ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి ప్రభుత్వం ద్వారా అసెంబ్లీలో రాష్ట్ర సాగునీటి పారుదల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడుని ప్రత్యేకంగా కోరారు. ఈ చెరువులు నింపి పుట్టపర్తి నియోజకవర్గాన్ని సస్యశ్యామలం చేయాలనే ఆలోచనతో టీడీపీ అధినేత చంద్రబాబునాయుడు ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు 2018 లో రూ. 3 కోట్ల 40 లక్షలతో (డి పీఆర్ )డీటెయిల్డ్ ప్రాజెక్టు రిపోర్ట్ కోసం నిధులు మంజూరు చేశారని గుర్తు చేశారు. మా నియోజకవర్గంలోని ఈ 193 చెరువులతో పాటు రెండు రిజర్వాయర్లకు నీళ్లు ఇవ్వాలనే ఉద్దేశంతో ప్రభుత్వం ద్వారా కేటాయించిన బడ్జెట్ ఎంత? ఎప్పటిలోగా పనులు పూర్తి చేస్తారో తెలపాలని పుట్టపర్తి నియోజకవర్గ ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి బుధవారం జరిగిన అసెంబ్లీ సమావేశాల్లో ప్రశ్నోత్తరాల సమయంలో ప్రభుత్వం ద్వారా రాష్ట్ర సాగునీటి శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు గారిని ఈ సందర్భంగా సమాధానం అడిగారు. వీటి పనులకు రైతుల నుంచి ఎంత భూసేకరణ చేశారు రైతులకు చెల్లించిన పరిహారం ఎంత ఇంకా ఎంతమందికి చెల్లించాల్సి ఉంది ?ఆ మిగతా పరిహారం ఎప్పటిలోగా రైతులకు చెల్లిస్తారో ప్రభుత్వం ద్వారా తెలపాలని ఎమ్మెల్యే కోరారు. ముఖ్యంగా ముఖ్య ఉద్దేశం హంద్రీనీవా ప్రాజెక్టు ద్వారా ఈ నాలుగు జిల్లాల్లో ఉన్న సుమారు ఆరు లక్షల ఐదువేల ఎకరాలకు సాగునీరు ,ప్రజలకు త్రాగునీరు అందించే ఉద్దేశంతో చేపట్టిన పథకమని అన్నారు. ఉమ్మడి అనంతపురం జిల్లాలో 3లక్షల 25వేల ఎకరాలకు సాగునీరు ,ప్రజలకు త్రాగునీరు అందించే ఉద్దేశంతో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఒక గొప్ప ప్రాజెక్టుకు



శ్రీకారం చుట్టి ఆనాడు బాగా వెనుకబడిన కరువు ప్రాంతమైన ఈ పుట్టపర్తి ప్రాంతానికి ఈ హంద్రీ నీవా జలాలను అందించి సస్యశ్యామలం చేయాలనే మంచి ఉద్దేశానికి శ్రీకారం చుట్టిన ముఖ్యమంత్రి చంద్రబాబు గారికి మా నియోజకవర్గ ప్రజల తరపున ,నా తరపున ప్రత్యేక ధన్యవాదాలు అన్నారు. హెచ్ ఎన్ ఎస్ ఎస్ ద్వారా సాగునీరు త్రాగునీరు అందించాలని ఎంతో మంచి ఆలోచనలతో ముందుకు వెళ్తున్న ఈ ప్రభుత్వం ఏమైనా డిస్ట్రిబ్యూటర్ సెక్షన్ ఏర్పాటుకు డిపిఆర్ ప్రాజెక్టు రిపోర్టు తయారు చేశారా? వాటిని ఎప్పటిలోగా పూర్తి చేస్తారో సమగ్రంగా తెలపాలని ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి ఈ సందర్భంగా కోరారు. అదేవిధంగా హంద్రీనీవా కాలువ చుట్టుపక్కల ప్రాంతాల్లో రైతుల పొలాలు ఉన్నాయని ఈ పొలాలకు రైతుల వెళ్లాలంటే ఐదారు కిలోమీటర్లు, సుదూరం ప్రాంతం ప్రయాణించి వెళ్లాల్సి ఉందని ఈ కాలువలపై బ్రిడ్జి నిర్మాణాలు చేపడితే రైతులకు సౌకర్యవంతంగా ఉంటుందని మంత్రి రామానాయుడు దృష్టికి తీసుకు పోయారు. నియోజకవర్గంలోని హంద్రీనీవా కాలువలపై బ్రిడ్జిలు నిర్మించాలని చాలామంది రైతులు తమ దృష్టికి తీసుకువచ్చారని ఎమ్మెల్యే సభ దృష్టికి వెల్లడించారు. అలాంటి వాటిలో తరుగువాళ్ళపల్లి బుక్కపట్నం మండలం రాజంపల్లి మారాల కొత్తచెరువు మండలం పోతులకుంట మీర్జాపురం పాత దేవరపల్లి పుట్టపర్తి పెద్ద కమ్మవారిపల్లి ప్రాంతాల్లో హంద్రీనీవా కాలువలపై బ్రిడ్జిలు నిర్మించాలని కోరారు.

### పుట్టపర్తి ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి అడిగిన ప్రశ్నకు మంత్రి రామానాయుడు స్పందిస్తూ....

2019లో టిడిపి అధికారం కోల్పోయి తర్వాత వైసిపి ప్రభుత్వం అధికారంలోకి రావడం జరిగింది .అయితే వైసిపి ప్రభుత్వ హయాంలో 9. 7. 21న ఈ 193 చెరువులు తోపాటు 2 రిజర్వాయర్లు నింపేందుకు అప్పటి వైసీపీ ప్రభుత్వ పెద్దలు రూ.864 కోట్లతో పరిపాలన ఆమోదం తీసుకురావడం జరిగింది. ఆ తర్వాత 9 .9 .22న వీటికి అగ్రిమెంటు చేసుకోవడం మూడు సంవత్సరాల కాల పరిమితి కూడా విధించారు .ఎలాంటి పనులు చేయకుండా 3 ఏళ్లు గడువు పెట్టుకున్నారు. వీటికి ఈ 2025 కాలానికి గడువు కూడా ముగియనుంది. ప్రజలను మోసం చేయడానికి ఆనాటి వైసిపి ప్రభుత్వం 193 చెరువులు రెండు రిజర్వాయర్ల నిర్మాణాల పేరుతో డ్రామాలు ఆడి డబ్బులు దోచుకున్నారు. ఎలాంటి పనులు చేయకుండా కనీసం ఈ 193 చేరులకు ఏ పద్ధతిలో నీళ్లు ఇస్తారో ,కనీసం గ్రావిటీ కెనాల్ స్ట్రక్చర్స్ నిర్మాణం చేయకుండా ఒక ఎకరా భూ సేకరణ లేకుండా ఇలా ఇవేని లేకుండా ఇందులో ఏ ఒక్క పని చేయకుండానే ,కేవలం సిమెంట్ పైపులు మాత్రమే అక్కడికి సరఫరా చేసి ప్రజల్ని మోసం చేస్తూ సుమారు 200 కోట్లు నిధులు డ్రా చేసుకున్నారని మంత్రి నిమ్మల రామానాయుడు సభ ద్వారా వెల్లడించారు. పుట్టపర్తి నియోజకవర్గం ప్రజల్ని అప్పటి వైసిపి పెద్దలు మోసం చేశారని ప్రత్యేకంగా ప్రస్తావించారు. మా ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి ప్రత్యేక కోరిక మేరకు 193 చెరువులు తోపాటు 2 రిజర్వాయర్ల నిర్మాణం పనులకు ప్రభుత్వం తప్పకుండా చర్యలు తీసుకుంటుందని మంత్రి నిమ్మల రామానాయుడు సభ ద్వారా వెల్లడించారు. ఈ చెరువులకు నీరు తీసుకురావాలంటే సుమారు 3800 క్యూసెక్కుల నీరు అవసరమన్నారు. వైసిపి ప్రభుత్వ నిర్లక్ష్యం కారణంగా హెచ్ఎంఎస్ పనులు సాగకపోవడం వల్లనే ఈ దుస్థితికి కారణమన్నారు. ముఖ్యంగా హెచ్ ఎం ఎస్ ఎస్ ద్వారా నీటిని తీసుకురావాలి ఉంది. ఆ పనులు కూడా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు సాగుతున్నాయని మంత్రి తెలిపారు. 2014 నుంచి 19 వరకు టిడిపి హయాంలో అప్పటి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు హయంలోచేపట్టిన అభివృద్ధి పనులు తప్పితే 2019 నుంచి 2024 వరకు వైసిపి ప్రభుత్వం చేసిన పనులు శూన్యమన్నారు. అదేవిధంగా హంద్రీ నీవా కాలువలపై బ్రిడ్జి నిర్మాణానికి మంత్రి సానుకూలత వ్యక్తం చేశారు.

## "పీఎం సూర్య ఘర్ " అమలును వేగవంతం చేయాలి - జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి.

### - పీఎం సూర్య ఘర్ పథకం అమలులో జిల్లాను దేశంలోనే ప్రథమ స్థానంలో నిలపాలి : ఎంపీ అంబికా లక్ష్మీనారాయణ

ప్రజాభూమి బ్యూరో, అనంతపురము

జిల్లాలో "పీఎం సూర్య ఘర్" పథకం అమలును వేగవంతం చేయాలని, రోజువారీగా పురోగతి సాధించాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి. ఆదేశించారు. బుధవారం అనంతపురం నగరంలోని ఏపీఎస్పీడీసీఎల్ కార్యాలయంలో ఉన్న సమావేశ మందిరంలో పీఎం సూర్య ఘర్ ముఫ్త్ బిజిలీ యోజన పథకం, పీఎం కుసుమ్, తదితర అంశాలపై ఏపీఎస్పీడీసీఎల్ ఎస్ఈ, ఈఈలు, డిఈలు, ఏఈలతో అనంతపురం ఎంపీ అంబికా లక్ష్మీ నారాయణతో కలిసి జిల్లా కలెక్టర్ సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, జిల్లాలో పీఎం సూర్య ఘర్ పథకం కింద 46,782 దరఖాస్తులు వచ్చాయని, అందులో 2,752 దరఖాస్తులు వెండర్స్ ను ఎంపిక చేసుకోగా, 54 దరఖాస్తుల పరిశీలన పెండింగ్ ఉందని, 308 మందికి సబ్సిడీ జమ కావడం జరిగిందని తెలిపారు. పీఎం సూర్య ఘర్ పథకం కింద జిల్లాలో కేటాయించిన లక్ష్యాన్ని 45 రోజుల్లోపు పూర్తి చేయాలని ఆదేశించారు. ఇందులో నిదానంగా పనిచేయడానికి వీలులేదని, కేటాయించిన లక్ష్యానికి అనుగుణంగా వేగంగా పథకం అమలు చేపట్టాలన్నారు. వెండర్స్ వారిగా రిపోర్ట్ అందించాలని, వెండర్స్ అందరూ వారికి కేటాయించిన




లక్ష్యాన్ని తప్పనిసరిగా పూర్తి చేయాలన్నారు. ఈ పథకం అమలులో ప్రతిరోజు పురోగతి రావాలని, రోజువారిగా సమీక్ష నిర్వహించాలని ఆదేశించారు. ప్రతిరోజు ఒక ఏఈ ఒక దరఖాస్తును పూర్తి చేయాలని, మంజూరైన ప్రాజెక్టులు గ్రౌండ్ కావాలని, ఇళ్లపై సోలార్ ప్యానల్స్ బిగించడం చేయాలన్నారు. సోలార్ రూఫ్ టాప్ ఏర్పాటుకు అవసరమైన పరికరాలను వెండర్స్ సిద్ధంగా పెట్టుకోవాలన్నారు. ప్రతి దరఖాస్తు ఏ స్థాయిలో ఉందో ఆన్లైన్ పోర్టల్ లో కనిపించేలా చూడాలన్నారు. పెండింగ్ దరఖాస్తుల పరిశీలన పూర్తి చేయించాలన్నారు. క్షేత్రస్థాయిలో అధికారులు లక్ష్యం చేరుకునే విధంగా పనిచేయాలని ఆదేశించారు. ఫీడర్ లెవల్ పోలరైజేషన్ స్కీమ్‌కు సంబంధించి సబ్ స్టేషన్ పక్కన 50 ఎకరాల భూమి చూపించాల్సి ఉందని, ఇందుకు భూమిని గుర్తించాలని, ప్రభుత్వ భూమి తక్కువగా ఉంటే ప్రైవేట్ భూమిని గుర్తించాలన్నారు. రైతులు ట్రాన్స్ఫార్మర్లు, విద్యుత్ కనెక్షన్లు కావాలని అడుగుతున్నారని, రైతులకు ప్రాధాన్యత ప్రకారం గ్రీవెన్స్ లో అర్జీలు ఇచ్చిన వారికి, మొదటిసారి కనెక్షన్ తీసుకుంటున్న వారికి ప్రాధాన్యత ఇవ్వాలని సూచించారు. ఏపీఎస్పీడీసీఎల్ ఎస్ఈ, ఎల్డిఎం, వెండర్స్, బ్యాంకర్లతో కలిసి వాట్సాప్ గ్రూప్ ఏర్పాటు చేయాలని, సమస్యలు అందులో ప్రస్తావించాలని, వాటి పరిష్కారం కోసం చర్యలు తీసుకోవాలన్నారు. ఈ సందర్భంగా ఎంపీ అంబికా లక్ష్మీనారాయణ మాట్లాడుతూ, పీఎం సూర్య ఘర్ పథకం అమలులో జిల్లాని భారతదేశంలోనే ప్రథమ స్థానంలో నిలిపేలా అధికారులు పనిచేయాలన్నారు. ఈ పథకం అమలుపై ప్రత్యేక శ్రద్ధ పెట్టాలని, ఎస్సీ, ఎస్టీ దరఖాస్తులను ముందుగా పూర్తి చేయాలన్నారు. ఎన్డీఏ కూటమి ప్రజా ప్రతినిధులతో కలిసి అధికారులు ఈ పథకాన్ని ప్రజల్లోకి తీసుకెళ్లి అవగాహన కల్పించాలన్నారు. ప్రభుత్వ పథకాలపై అధికారులకు కూడా పూర్తి అవగాహన ఉండాలన్నారు. ప్రత్యేక డ్రైవ్ ఏర్పాటు చేసి కేటాయించిన లక్ష్యాన్ని చేరుకునేందుకు కృషి చేయాలని సూచించారు. ఈ సమావేశంలో ఏపీఎస్పీడీసీఎల్ ఎస్ఈ శేషాద్రి శేఖర్, ఎల్డిఎం నర్సింగరావు, ఈఈలు జెవి.రమేష్, రాజశేఖర్, డిఈలు శ్రీనివాసులు, రవిశంకర్, గురురాజు, ప్రభాకర్ రావు, శ్రీనివాసులు నాయుడు, చంద్రశేఖర్, సాయి శంకర్, వెంకటసుబ్బయ్య, ఏఈలు, పాల్గొన్నారు.

## భార్యాభర్తలు నడుమ మనస్పర్థలు

### -కుమారుడితో సహా ఆత్మహత్యయత్నానికి వెళ్లిన భర్త
### -సాంకేతిక పరిజ్ఞానంతో ప్రాణాలు కాపాడిన పోలీసులు

ప్రజాభూమి, హిందూపురం టౌన్

భార్యాభర్తలు ఇద్దరు గొడవ పడ్డారు.... భార్యపై ఆగ్రహానికి గురైన భర్త తన కుమారుడిని తీసుకొని ఆత్మహత్య చేసుకునేందుకు రైలు పట్టాలపై వెళ్ళాడు... ఇంతలోనే పోలీసులు అక్కడికి వెళ్లి వారిని రెప్పపాటునా కాపాడారు... ఏదో సినిమా అనుకుంటున్నారా... కాదు అక్షరాల నిజం. అచ్చం సినిమాలో లాగా ఈ సంఘటన హిందూపురం రైల్వే స్టేషన్ లో చోటు చేసుకుంది. ఇందుకు సంబంధించి శ్రీ సత్యసాయి జిల్లా పోలీసులు తెలిపిన మేరకు వివరాలు ఇలా ఉన్నాయి. హిందూపురం సమీపంలోని సేవా మందిరం కు చెందిన నాసిర్ ఖాన్ అతని భార్య రూబియాతో ముక్కడిపేట లో మంగళవారం రాత్రి గొడవపడ్డారు. దీంతో ప్రాణాలపై విరక్తి చెందిన భర్త నాసిర్ ఖాన్ తన ఆరు సంవత్సరాల కుమారుడు అయాన్ ఖాన్ ను, వెంట తీసుకుని చనిపోవడానికి వెళు



తున్నామని చెప్పి వెళ్లిపోయారు. దీంతో తీవ్ర ఆందోళనకు గురైన భార్య రూబియా వెంటనే 100 కాల్ చేసి విషయం తెలియజేసింది. దీనిపై స్పందించిన ఎస్.పి. వి.రత్న స్థానిక పోలీసులను అప్రమత్తం చేశారు. హిందూపురం వన్ టౌన్ సిఐ సూచనలతో పోలీస్ బృందాలను రంగంలోకి దింపారు. పోలీసులు నాలుగు బృందాలు గా ఏర్పడి ఎస్సై శ్రీధర్, ఏఎస్ఐ వెంకటరమణ, హెడ్ కానిస్టేబుల్ ప్రసాద్, బ్లూ కోట్స్ పోలీసులు జగన్నాథ నాయక్, స్పెషల్ పార్టీ కానిస్టేబుల్ తో పాటు, పరిగి ఎస్ఐ రంగడు గాలింపు చర్యలు చేపట్టారు. సాంకేతిక పరిజ్ఞానంతో నాసిర్ ఖాన్ కుమారుడితో కలిసి ఎక్కడ ఉన్నారన్న విషయాన్ని గుర్తించారు. మొబైల్ లొకేషన్ ఆధారంగా ఆచూకీ తెలుసుకొని రాత్రి10.40 గంటల సమయంలో హిందూపురం రైల్వే స్టేషన్ దగ్గర గల రైల్వే ట్రాక్ పై ఉన్నట్లు లొకేషన్ ద్వారా పసిగట్టారు. రైలువస్తుండగా నాసిర్ ఖాన్ తన కుమారుడితో పాటు ట్రాక్ పై ఉన్న విషయాన్ని గమనించి వెంటనే అక్కడ చేరుకున్న బ్లూ కోట్స్ కానిస్టేబుల్ జగన్నాథ నాయక్, స్పెషల్ పార్టీ కానిస్టేబుల్ ఇద్దరు దగ్గరకు వెళ్లి వెంటనే వారిని పక్కకు లాగారు. దీంతో రెప్పపాటులో ఇద్దరి ప్రాణాలను కాపా డారు. వెంటనే తండ్రి, కుమారుడిలను హిందూపురం వన్ టౌన్ పోలీస్ స్టేషన్ తీసుకువచ్చి కౌన్సిలింగ్ ఇచ్చి కుటుంబ సభ్యులకు అప్పజెప్పారు. సమాచారం అందుకున్న వెంటనే సంఘటన స్థలానికి చేరుకొని రెండు నిండు ప్రాణాలను కాపాడిన హిందూపురం పోలీసులను, శ్రీ సత్య సత్యసాయి జిల్లా ఎస్పీ వి.రత్న హిందూపురం టౌన్ పోలీస్ బృందాన్ని అభినందించారు. తన కుమారుడిని, భర్త ప్రాణాలు కాపాడిన పోలీసులకు రుబియాతోపాటు బంధువులు కృతజ్ఞతలు తెలిపారు.

## మహిళలు చట్టాలపై అవగాహన పెంచుకోవాలి

### -ముందస్తు అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకల్లో డిఎస్పీ, సిడిపిఓ

ప్రజాభూమి, హిందూపురం టౌన్

విద్యార్థి యువత, కష్టపడే తత్వం పెంచుకొని, ఉన్నత స్థానాల్ని అధిరోహించాలని హిందూపురం డిఎస్పీ వీకే మహేష్ కుమార్, సిడిపిఓ శాంతి పిలుపునిచ్చారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని బుధవారం స్థానిక ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాలలో మహిళా సాధికారక విభాగం ఆధ్వర్యంలో కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఎం.ప్రగతి అధ్యక్షతన జరిగిన సమావేశంలో డి.ఎస్.పి ప్రసంగిస్తూ రాష్ట్ర డిజిపి ఆదేశాల మేరకు పోలీసు శాఖ ఆయా డివిజన్లు, సర్కిల్ లో పరిధిలో ఉన్న కళాశాలల్లో చదువుతున్న విద్యార్థినులకు మహిళా చట్టాలపై అవగాహన పెంపొందించేందుకు ప్రత్యేక చర్యలు తీసుకున్నట్లు తెలిపారు. సిడిపిఓ శాంతి మాట్లాడుతూ, బాల్యవివాహాల వల్ల జరిగే అనర్థాలను గ్రామాల్లో వివరిస్తూ, సామాన్యులకు అవగాహన కల్పించే బాధ్యతను



విద్యార్థులే తీసుకోవాలన్నారు. జిల్లా నైపుణ్య అభివృద్ధి సంస్థ మేనేజర్ హరికృష్ణ మాట్లాడుతూ, విద్యార్థులు చదువుతోపాటు ప్రభుత్వం అందిస్తున్న ప్రత్యేక నైపుణ్యాల కోర్సులను పూర్తిచేసి ఉపాధి పొందాలన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపాల్ జి.వెంకటేసులు, సీఐ అబ్దుల్ కరీం, ఎస్సై శ్రీధర్, పోలీసు సిబ్బంది, కళాశాల పూర్వ విద్యార్థి, ఉపన్యాసకులు ఎం.ఆర్ కవిత, మహిళ శిశు సంక్షేమ అభివృద్ధి శాఖ సిబ్బంది విద్యార్థులు పాల్గొన్నారు.తదనంతరం మహిళా చట్టాలపై ఇటీవల పోలీసు శాఖ నిర్వహించిన వ్యాసరచన, వక్తృత్వం, చిత్రలేఖన పోటీలలో గెలుపొందిన విజేతలకు డి.ఎస్.పి, ప్రిన్సిపాల్ సిడిపివో లు బహుమతులు అందజేశారు.

ప్రజాభూమి

రాజమహేంద్రవరం,

## ఎమ్మెల్సీ రాజశేఖర్ ను అభినందించిన ఎమ్మెల్యే ఆనందరావు

ప్రజాభూమి అమలాపురం



ఉమ్మడి ఉభయ గోదావరి జిల్లాల పట్టభద్రుల ఎన్నికలలో ఘన విజయం సాధించిన కూటమి అభ్యర్థి పేరాబత్తుల రాజ శేఖర్‌ను అమలాపురం ఎమ్మెల్యే అయితా బత్తుల ఆనందరావు కలసి అభినందనలు తెలియ జేసారు. ఎమ్మెల్సీ రాజశేఖర్ విజయానికి ఆనందరావు తీవ్రంగా కృషి చేసారు. ఎన్నికల నోటిపికేషన్ రాకముందునుండి రాజశేఖర్‌ను పట్టభద్రులు కు పరిచయం చేసి ఆయన విజయానికి ఈ ప్రాంతం లోఎక్కువ కృషి చేసింది అయితాబత్తుల ఆనందరావు

## వైసీపీ ఎమ్మెల్సీ దువ్వాడ శ్రీనివాస్ పై పోలీస్ స్టేషన్ లో జనసేన నాయకులు ఫిర్యాదు

ప్రజాభూమి అమలాపురం



ఈ నెల జరిగినటువంటి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అసెంబ్లీ సమావేశాలు మొదటి రోజులో భాగంగా వైయస్సార్సీపి ఎమ్మెల్యే దువ్వాడ శ్రీనివాస్ పవన్ కళ్యాణ్ మీధ జనసైనికులు మీద చేసిన అనుచితవ్యాఖ్యలను ఖండిస్తూ ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లాల సంయుక్త కార్యదర్శి చిక్కం భీముడు పిలుపుమేరకు ఉప్పలగుప్తం పోలీస్ స్టేషన్ లో జనసైనికులు ఫిర్యాదు చేసారు. ఈ కార్యక్రమంలో ఉప్పలగుప్తం ఎంపీటీసీ తాళ్ళ లలిత, గ్రామకమిటి అధ్యక్షులు చిక్కం వెంకటకృష్ణ, జనసేన పార్టీ సీనియర్ నాయకులునాగులపల్లి రాజు బిక్కిన ఏసు,ఆకెటి శీను, ఆకేటి వెంకన్న, గనిశెట్టి లలిత శ్రీనివాస్, గొల్లకోటి వెంకటేష్,పినిశెట్టి సురేష్, కోడి శివ, చిక్కం బన్ను కోటూరి వీరాస్వామి సలాది తాతారావు విజ్జు ,నాగులపల్లి పరశురామ్ గారపాటి సత్తిరాజు సునీల్ ,ఆదిమూలం మహేంద్ర జనసేననాయకులు జనసైనికులు వీర మహిళలుపాల్గొన్నారు.

## అంగన్ వాడి చిన్నారులకు గుడ్ సీడ్ వితరణ

ప్రజాభూమి అమలాపురం




అమలాపురం సమీపంలోని సింగరాయ పాలెం అంగన్ వాడి కేంద్రంలోని చిన్నారులకు గుడ్ సీడ్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో పాదరక్షలు సాక్స్ లు వంటి కిట్లు పంపిణి చేసారు . సర్పంచ్ పెయ్యల రాజ్ కుమార్ అధ్యక్షతన బుధవారం అంగన్ వాడి కేంద్రంలోని చిన్నారులకు గుడ్ సీడ్ ఫౌండేషన్ ఫౌండర్, అమలాపురం అసెంబ్లీ నియోజకవర్గ వైసిపి సీనియర్ నాయకుడు కుంచే రమణారావు అందజేశారు.అంగన్ వాడి కేంద్రాలకు వచ్చే చిన్నారుల విద్య ఆరోగ్యం పట్ల ప్రత్యేక శ్రద్ధ చూపాలని రమణారావు కోరారు.ఈ సందర్భంగా రమణారావు అందిస్తున్న సేవా కార్యక్రమాలను పలువురు ప్రశంసించారు. కార్యక్రమంలోఅంగన్ వాడి సూపర్ వైజర్ మట్టపర్తి రమాదేవి, పాఠశాల హెచ్ఎం, గాలిదేవర కృష్ణారావు, అంగన్ వాడి టీచర్లు డి. సుశీల,డి.నాగ కుమారి,కె. విజయలక్ష్మి,ఎస్. మీరాబాయి,కెవి సత్యవతి,ఎన్ వి ఎల్ నరసాయమ్మ, టి.తులసిలక్ష్మి,పి. సంధ్యారాణి పాల్గొన్నారు.

## నేడు మద్యం షాపులకు లాటరీ

ప్రజాభూమి అమలాపురం

అంబెద్కర్ కోనసీమ జిల్లా లో గీతకార్మికలకు కేటాయించిన మద్యం షాపులకు గురువారం కలెక్టర్ ఆఫీసు నందు లాటరీ విధానంలో షాపులు కేటాయించడం జరుగుతుందని అబ్కారి అధికారి ఎస్ కె డి వి ప్రసాద్ తెలిపారుపంద్రెండు షాపులు శెట్టిబలిజలకు ఒక షాపు గౌడ్ లకు కేటాయించగా 261 ధరఖాస్తులు వచ్చాయని ఆశావహులు ఈ నె 6వ తేదీ ఉదయం కలెక్టర్ ప్రాంగాణంలోకి రావాలని ఆయన ఒక ప్రకటనలో తెలిపారు.

## మహిళల సృజనాత్మకతకు నన్నయ వేదిక

### రెండవ రోజు నారీఫెస్ట్ లో ఉత్సాహంగా పాల్గొన్న మగువలు

### వీసీ ఆచార్య ఎస్ ప్రసన్నశ్రీ

ప్రజా భూమి ప్రతినిధి
రాజమహేంద్రవరం



ఆదికవి నన్నయ యూనివర్సిటీ వీసీ ఆచార్య ఎస్. ప్రసన్నశ్రీ ఆదేశాల మేరకు యూనివర్సిటీ ఉమెన్స్ సెల్ వారు నిర్వహిస్తున్న నారీ ఫెస్ట్ వేడుకలు బుధవారం రెండవ రోజుకు చేరుకున్నాయి. నన్నయ యూనివర్సిటీ మరియు అనుబంధ కళాశాలల మహిళా సిబ్బందికి



వివిధ పోటీలు నిర్వహించారు. సృజనాత్మక చేతిపనులు, చిరుధాన్యాలతో ఆహార పదార్థాలు తయారీ, పూల అలంకరణ, ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు చిత్రలేఖన పోటీలు జరిగాయి. ఈ పోటీలను వీసీ ఆచార్య ఎస్. ప్రసన్నశ్రీ సందర్శించి విద్యార్థులకు శుభాకాంక్షలు తెలియజేశారు. ప్రభుత్వ పాఠశాలల్లో చదివే విద్యార్థులకు అమితమైన నైపుణ్యాలు ఉన్నాయని, వాటిని వెలికితీయడానికి ఇటువంటి కార్యక్రమాలు దోహదపడతాయని చెప్పారు. ప్రతీ విద్యార్థి ఏదో సాంస్కృతిక, కళాలపై ఆసక్తిని పెంపొందించుకోవాలని సూచించారు. అనంతరం యూనివర్సిటీ కన్వెన్షన్ సెంటర్ లో మహిళ ఆత్మ రక్షణ కొరకు మార్షల్ ఆర్ట్స్ కార్యక్రమాన్ని నిర్వహించారు. మహిళలు ప్రమాదాల నుండి ఎలా తప్పించుకోవాలని అంశంపై ప్రాక్టికల్ గా అవగాహన కల్పించారు. మధ్యాహ్నం సృజనాత్మక చేతిపనులు, పూల అలంకరణ పోటీలు నిర్వహించారు. వినూత్న రీతిలో మహిళలు ఈ పోటీలలో సృజనాత్మకతను కనపరిచారు. యూనివర్సిటీ సెమినార్ హాల్ లో చిరుధాన్యాలతో ఆహార పదార్థాలు తయారీ పోటీలకు విశేష స్పందన వచ్చింది ఆరోగ్యకరమైన ఆహారపదార్థాలను మగువలు తయారు చేసి ప్రదర్శించారు. . ఈ కార్యక్రమంలో రిజిస్ట్రార్ ఆచార్య జి.సుధాకర్, ఉమెన్స్ సెల్ కోఆర్డినేటర్ డా.పి.ఉమామహేశ్వరిదేవి, చీఫ్ పెట్రన్ డా.ఎన్.సజనారాజ్, ట్రెజరర్ డా.బి.విజయకుమారి, డా.కె.రమణేశ్వరి, డా.కె.సుబ్బారావు తదితరులు పాల్గొన్నారు.బుధవారం (6 తేది న) నారీ ఫెస్ట్ వేడుకలు విజయవంతం చేయండి. మార్చి 6వ తేదీన ఆదికవి నన్నయ యూనివర్సిటీ కన్వెన్షన్ సెంటర్లో అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకను ఘనంగా నిర్వహిస్తామని వీసీ తెలియజేశారు. విశ్వవిద్యాలయం నిర్వహించిన వివిధ పోటీలలో విజేతలకు నారీ ఫెస్ట్ కార్యక్రమంలో యూనివర్సిటీ జ్ఞాపకాలను, సర్టిఫికెట్లను అందజేస్తారని అన్నారు. ఈ వేడుకలలో వివిధ సాంస్కృతిక కార్యక్రమాలు విద్యార్థులు మరియు మహిళలచే ప్రదర్శించబడతాయని చెప్పారు. మహిళా దినోత్సవం సందర్భంగా నిర్వహించే కార్యక్రమాలను యూనివర్సిటీ ఉమెన్స్ సెల్ ఆధ్వర్యంలో జరుగుతాయన్నారు. మహిళలందరూ ఈ కార్యక్రమానికి హాజరై నారీ ఫెస్ట్ ను జయప్రదం చేయాలని సూచించారు.

## సమిష్టి భాగ స్వామ్యంతో ఘనంగా మహిళా దినోత్సవం:కలెక్టర్ మహేష్ కుమార్

ప్రజాభూమి అమలాపురం



ఈనెల 8 వ తేదీ అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని జిల్లాస్థాయిలో అధికారులు సమిష్టి భాగస్వామ్యంతో ఘనంగా నిర్వహించాలని అంబేద్కర్ కోనసీమ జిల్లా కలెక్టర్ ఆర్ మహేష్ కుమార్ ఆదేశించారు. బుధవారం రాష్ట్ర మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రివర్యులు గుమ్మడి సంధ్యారాణి ఆ శాఖ ముఖ్య కార్యదర్శి సూర్యకుమారి లు అమరావతి నుండి వీడియో కాన్ఫరెన్స్ 26 జిల్లాల కలెక్టర్లతో నిర్వహించి అంతర్జాతీయ మహిళా దినోత్సవ ఏర్పాటులకు సంబం ధించి దిశా నిర్దేశం చేశారు ఈ వీడియో కాన్ఫరెన్స్ అనంతరం జిల్లా కలెక్టర్ అధికారులను ఉద్దేశించి మాట్లాడుతూ మహిళా సాధికారత సాధన, మహిళల రక్షణ, భద్రత సంక్షేమం కోసం ప్రవేశపెట్టిన వివిధ పథకాల లబ్ధిదారుల జాబితాలను జిల్లా గ్రామీణ అభివృద్ధి, జిల్లా పరిశ్రమల కేంద్రం మహిళా శిశు సంక్షేమ శాఖ సిద్ధం చేయాలని అదేశించారు జిల్లాలో శాసన మండలి పట్టభద్రుల ఎన్నిక ప్రక్రియలో ఫలితాలు వెల్లడైనందున ఎన్నికల సంఘం ఎన్నికల ప్రవర్తన నియమావళిని అమలులో లేని దృష్ట్యా ప్రజాప్రతి నిధులను కూడా తప్పనిసరిగా ఈ వేడుకలలో భాగస్వామ్యం చేయాలని ఆదేశిం చారు. రాష్ట్ర ముఖ్య మంత్రి మహిళా సాధికారత కోసం తీసుకుంటున్న చర్యల పురోగతిని జిల్లా మహిళలకు తెలియజేసేందుకు వీలుగా వేడుకలలో ఎల్ఈడి స్క్రీన్లు ప్రత్యక్ష ప్రచారం కొరకు ఏర్పాటు చేయాలని ఆదేశించారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవం పురస్కరించు కొని మహిళలకు నియోజకవర్గాల వారీగా కుట్టు శిక్షణ కేంద్రాలను ప్రారంభించాల్సి ఉంటుందని ఆయన అన్నారు. వివిధ వర్గాలలోని కుట్టు శిక్షణకు ఆసక్తి గల మహిళలను ఎంపీడీవోలు మున్సిపల్ కమిషనర్లు ఎంపిక చేసి శిక్షణ కేంద్రాలకు పంపించడం జరుగుతుందన్నారు. డ్వాక్రా సంఘాలు తయారుచేసిన లీడింగ్ వ్యాపారాలకు కొరకు ఈ కామర్స్ ఆన్లైన్ విధానం ద్వారా మార్కెటింగ్ సౌలభ్యం కల్పిస్తున్న వివరాలను కుదుర్చుకున్న ఒప్పందాలపై నివేదికను సిద్ధం చేయా లన్నారు అదేవిధంగా బ్యాంకు లింకేజీ రుణాలు, ప్రధానమంత్రి ఉపాధి కల్పన విశ్వకర్మయోజన తదితర కార్యక్ర మాల ద్వారా లబ్ధిని ఈ వేడుక ద్వారా లబ్ధిదారులకు అందించాల న్నారు. వివిధ శాఖలు తమ యొక్క కార్యకలాపాలను ప్రస్ఫుటంగా ప్రతిబింబించే విధంగా స్టాల్స్ ను ఏర్పాటు చేయాలని సూచించారు. జిల్లా జాయింట్ కలెక్టర్ టి నిషా%శీ%తి మాట్లాడుతూ జిల్లాలో వివిధ శాఖల వారీగా మహిళల సాధికారత భద్రత సంక్షేమం కొరకు అమలు కాపాడుతున్న పథకాల నివేదికలు సమర్పించాలని ఆదేశించారు స్త్రీ పురుష నిష్పత్తి, లింగ నిర్ధారణ నిషేధిత చట్టం బాల్యవివాహాలు నిరోధం వితంతు వృద్ధాప్య మహిళా పింఛన్లు వివరాలతో పాటుగా రక్తహీనత మాతా శిశు మరణాల రేట్లు తగ్గింపు ప్రధాన మంత్రి మైక్రో ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్లు, జిల్లాలో పొందు తున్న మహిళల వివరాలు సమర్పించాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో డిఆర్డిఏ పిడి శివశంకర ప్రసాద్ ఎల్డిఎం కేశవ వర్మ, జిల్లా పరిశ్ర మల కేంద్రం సహాయ సంచాలకులు శివరాం ప్రసాద్, ఐసిడిఎస్ పిడి శాంతి కుమారి, మెప్మా పీడీ ప్రియంవద తదితరులు పాల్గొన్నారు.

## మానవ వనరుల వినియోగం పై శిక్షణ

### కలెక్టర్ మహేష్ కుమార్

ప్రజాభూమిఅమలాపురం




అంబేద్కర్ కోనసీమ జిల్లాలో వివిధ శాఖల్లో కార్యకలాపాలకు సంబం ధించి మానవ వనరుల లభ్యత శిక్షణ కార్యక్ర మాలపై జిల్లాస్థాయి అధికారులు నివేదికలు సమర్పించాలని జిల్లా కలెక్టర్ మహేష్ కుమార్ ఆదేశించారు. బుధవారం స్థానిక కలెక్టర్ కార్యాలయంలో నైపుణ్య అభివృద్ధి శాఖ జిల్లా కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వివిధ శాఖలలో మానవ వనరుల వినియోగం వాటికి అవసరమైన శిక్షణలను నైపుణ్య అభివృద్ధి సంస్థ ద్వారా ఇప్పించేందుకు ప్రతిపాదనలు సిద్ధం చేసి నైపుణ్యాభివృద్ధి విభా గానికి సమర్పించా లని ఆదేశించారు వ్యవసాయం ఉద్యానం జిల్లా గ్రామీణ అభివృద్ధి సంస్థ జిల్లా పరిశ్రమల కేంద్రం జిల్లా చేనేత జోలి శాఖ, వైద్య ఆరోగ్యశాఖ ఏపీ ట్రాన్స్కో జలవన రులు తదితర విభాగా లలో మానవ వనరుల అవసరం వాటికి సం బంధిత నైపుణ్య శిక్ష ణలు అందించేందుకు ప్రతి శాఖ మార్చి 19 నాటికి నివేదికలు సమర్పించా లని ఆదేశం చారు. నిరుద్యోగ యువతీ యువకుల ప్రగతి కోసం ప్రతి నెల నియోజకవర్గాల వారీగా జాబ్ మేళాలు నిర్వ హిస్తూ ఉద్యోగ ఉపాధి అవకాశాలను పెంపొం దించాలన్నారు. సేంద్రీయ వ్యవసాయ సాగు విధానాలు, ఆక్వా చేపల విలువ ఆధారిత పరిశ్రమలు, పర్యాటకం దేవాలయాల్లో సిబ్బంది నైపుణ్యత తదితర అంశాలపై నివేదికలను క్రోడీకరించి జిల్లా స్థాయి లో శిక్షణ కార్యక్రమాలు నైపుణ్యాభివృద్ధి సంస్థ ద్వారా కల్పించేందుకు పటిష్టమైన చర్యలు గైకొనడం జరుగుతుంద న్నారు ఈ కార్యక్రమంలో జిల్లా నైపుణ్యాభివృద్ధి సంస్థ అధికారి హరి శేషు జిల్లా విద్యాశాఖ అధికారి వసంత లక్ష్మి డి ఆర్ డి ఎ పి డి శివ శంకర్ ప్రసాద్ జిల్లా వ్యవసాయ అధి కారి బోసు బాబు ఉద్యా న అధికారి దిలీప్ పరిశ్ర మల కేంద్రం సహాయ సంచాలకులు శివరాం ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## గృహ నిర్మానుదారులకు శుభవార్త...!కూటమి ప్రభుత్వంలో అర్హులందరికీ సొంత ఇల్లు కల్పనే లక్ష్యం.

### రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి సుభాష్.

ప్రజాభూమి,రామచంద్రపురం.



రామచంద్రాపురం నియోజకవర్గంలో నూతనంగా గృహాలు నిర్మించుకునే వారికి ఇదొక శుభవార్త. సొంత ఇల్లులేని అర్హులందరికీ గృహాల కల్పనే లక్ష్యంగా కూటమి ప్రభుత్వం తగు చర్యలు తీసుకుంటుందని రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ పేర్కొన్నారు. రామచంద్రాపురం నియోజక వర్గంలోని రామచంద్రాపురం రూరల్, రామచంద్రాపురం మునిసిపాలిటీ, కె.గంగవరం, కాజులూరు మండలాల్లో గృహాలు నిర్మించుకొనే లబ్ధిదారులకు కూటమి ప్రభుత్వం గృహ నిర్మాణ సంస్థ ద్వారా ఇల్లు లేని అర్హులైన పేదలందరికి గృహ నిర్మాణానికి ఒక్కొక్క ఇంటికి రూ.2 లక్షల 50 వేల రూపాయిలు మంజూరు చేయడం జరుగుతుందని రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ ఒక ప్రకటనలో తెలిపారు. ఇది కాకుండా అధనంగా ఎస్సీ ,చేనేత కుటుంబాలకు రూ.50 వేలు, ఎస్టి లకు రూ. 75 వేల రూపాయలు అదనంగా మంజూరు చేయడం జరుగుతుందని మంత్రి సుభాష్ తెలిపారు. ఈ పథకములో ఇల్లు నిర్మాణం కోసం అర్హత ఉన్న లబ్ధిదారులంతా సమీప గ్రామ సచివాలయములో కుల,ఆదాయ, నివేశన స్థలము యొక్క పొజిషన్ సర్టిఫికట్ (రిజిస్టర్డ్ డాక్యుమెంట్ లేనిచో),లబ్ధిదారు ఆధార్ కార్డు, భార్య/భర్త ఆధార్ కార్డు,రేషన్ కార్డు, బ్యాంకు అక్కౌంట్, ఆధార్ కార్డ్ కు లింక్ చేసిన ఫోన్ నెంబరు తదితర జిరాక్స్ కాపీలుతో ఇంటి మంజూరుకు వీలుగా సంబంధిత గ్రామ సచివాలయం నందు ఇవ్వాలని కోరారు. ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ఈ పథకం చేపట్టిందని మంత్రి సుభాష్ వివరించారు.

## మద్యం , ఇసుక దందాల్లో కోట్లు దోపిడీ: భూ దందాలో సైతం ఆరితేరిపోతున్నారు

### ఎన్నికల ముందు చేసిన శపథం మాటేమిటో...?

### ఈవీఎం ఎమ్మెల్యే తీరుతో విసుపోతున్న ప్రజలు

### ఆదిరెడ్డి వాసు తీరుపై మాజీ ఎంపీ భరత్ వ్యంగ్యాస్త్రాలు

ప్రజా భూమి ప్రతినిధి రాజమహేంద్రవరం



పేకాట క్లబ్బులు, ఇసుక దందా లతో రోజుకి లక్షలకు లక్షలు వెనకేసుకుంటూ వస్తున్న ఈ.వీ.ఎం ఎమ్మెల్యే ఆదిరెడ్డి వాసు తాజాగా కోట్లాది రూపాయల భూ వ్యవహారాల్లో కూడా తల దూరుస్తూ తనకు తానే సాటి అని నిరూపించుకుంటున్నారని వైయస్సార్‌సీపీ రాష్ట్ర అధికార ప్రతినిధి, మాజీ ఎంపీ మార్గాని భరత్ రామ్ బుధవారం ఘాటుగా విమర్శించారు. మొదటి నుంచి ఈ.వి.ఎం ఎమ్మెల్యే దందాల గురించి చెబుతూనే ఉన్నామని ఆయన పేర్కొన్నారు. తాను బురదలో ఉంటూ, ఎదుటి వారిపై బురద జల్లడం ఆయనకు అలవాటేనని ఎన్నో సంఘటనలు రుజువు చేస్తున్నాయని భరత్ పేర్కొన్నారు. మీడియా సైతం కోడై కూస్తున్నా సరే, ఈ.వీ. ఎం ఎమ్మెల్యే తీరు మారడం లేదని ఆయన వ్యాఖ్యానించారు. వైసిపి అధికారంలో ఉండగా, అందులోని కొంతమందితో అంటకాగి, తనపనులు నెరవేర్చుకుని, ఇప్పుడు కూడా అదే పంథాలో వెళుతూ ఇది వ్యాపార లక్షణం అంటి చాటిచెబుతున్నారని ఆయన ఎద్దేవా చేశారు. రాజమండ్రిలో ఇంతవరకూ ఏ ఎమ్మెల్యే కూడా లేని అప్రతిష్ఠ మూట గట్టు కున్న ఘనత ఏవిఎం ఎమ్మెల్యే ఆదిరెడ్డి వాసుకే దక్కుతుందని మార్గాని భరత్ పేర్కొన్నారు. గౌతమీ సూపర్ బజార్ కి చెందిన దేవీచౌక్ లోని 300 గజాల స్థలం లీజు విషయంలో వైసిపి ప్రభుత్వ హయాంలో తనకు 5 కోట్ల రూపాయల లంచం ఇ చ్చా ్ర ం ట ూ తీవ్రమైన ఆరోపణలు చేసి, కరపత్రాలు సైతం ముద్రించి తనపై బురదజల్లారని ఆయన గుర్తుచేశారు. తాము అధికారంలోకి వస్తే,అక్రమ లీజు రద్దుచేసి, అవినీతికి పాల్పడిన వారిని జైలుకి పంపుతానని శపథం కూడా చేసారని,తీరా ఎమ్మెల్యే అయ్యాక అదే స్థలంలో అదే లీజుదారుడు నిర్మాణాలు చేస్తుంటే, ఏం చేస్తున్నారని భరత్ ప్రశ్నించారు. మరి డబ్బు ఏమైనా ముట్టిందా అందుకేనా ఇప్పుడు నోరు మెదపడం లేదని ఆయన మండిపడ్డారు. ఎదుటివారిపై ఆరోపణలు చేసి, దులిపేసుకోవాలంటే కుదరదని, ఎన్నికల ముందు చెప్పినట్లు ఈ లీజు వ్యవహారంపై వాస్తవం ఏమిటో తేల్చాలని భరత్ సవాల్ చేసారు. లేని పక్షంలో తాము కూడా ధర్నాకు దిగుతామని , వదిలిపెట్టేది లేదని ఆయన హెచ్చరించారు. పందిరి మహాదేవుడు సత్రానికి సంబంధించి దేవదాయశాఖ అధీనంలో ఉన్న జె ఎన్ రోడ్డులోని కోట్లాది రూపాయల విలువైన సుమారు నాలుగెకరాల భూమిని వైసిపి హయాంలో కొందరు అన్యాయంగా తక్కువ రేటుకి కొట్టేయాలనుకుంటే, తాను అడ్డుకున్నానని భరత్ ప్రస్తావించారు. ఇప్పుడు అదే స్థలాన్ని తక్కువ ధరకు కొట్టేయాలన్న ప్రయత్నం జరుగుతోందని ఆయన అనుమానం వ్యక్తంచేశారు. ఇందుకు ఈవీఎం ఎమ్మెల్యే అండ దండలు ఉన్నాయని ఆయన ఆరోపించారు. ఎందుకంటే ఎమ్మెల్యే బంధువు ఇంట్లో పెళ్లి వేడుకకు సదరు స్థలాన్ని శుభ్రం చేయడం ఇందుకు నిదర్శమని ఆయన పేర్కొన్నారు. దీనిపై తాను వేసిన ప్రశ్నకు ఇంతవరకు సమాధానం కూడా లేదని భరత్ పేర్కొన్నారు. ఈ రెండు ఘటనలు చూస్తే, ప్రతిష్టాత్మక రాజమండ్రి నుంచి ఎంతోమంది ఎమ్మెల్యేలు గెలిచి మంచి పేరు తెచ్చుకున్నారని, ఇంతవరకు ఏ ఎమ్మెల్యే మీద లేని భూ దందా ఆరోపణలు ఈ.వి.ఎం ఎమ్మెల్యే ఉన్నాయని భరత్ వ్యాఖ్యానించారు. ఇక మద్యం షాపుల్లో సైతం ఈవీఎం ఎమ్మెల్యే పెట్టుబడులు పెట్టి, వాటిని అనుచరులతో నడిపిస్తున్నారని, ఈ విషయం నగరంలో ఎవరినీ కదిపినా తెలుస్తుందని భరత్ పేర్కొన్నారు.ఆయన తండ్రి గతంలో వైసిపిలో ఉండడం వలన తమ పార్టీలో కొందరితో సంబంధాలు కొనసాగిస్తూ, వైసిపి వాళ్ళను కూడా కలుపుకుని మద్యం సిండికేట్ మూడు పువ్వు ఆరుకాయలుగా ఈవీఎం ఎమ్మెల్యే నడుపుతున్నారని జనం నుంచి వినిపిస్తోందని ఆయన పేర్కొన్నారు. మద్యం షాపులను బార్లుగా మార్చేస్తున్నారని, ఇక బెల్టు షాపులైతే విచ్చలవిడిగా తెరిచేస్తున్నారని భరత్ ఆరోపించారు. అలాగే ఇసుక దందా కూడా యథేచ్ఛగా సాగిస్తున్నారని ఆయన విమర్శించారు. ఎన్నికల ముందు ఒక విధంగా ఎన్నికలయ్యాక మరోవిధంగా ఈవీఎం ఎమ్మెల్యే వ్యవహారం ఉందని ప్రజలు విస్తుపోతున్నారని భరత్ పేర్కొన్నారు. ప్రజలు అన్నీ గమనిస్తున్నారని తీరు మారకపోతే తగిన గుణపాఠం చెబుతారని ఆయన అన్నారు.

## బి.ఎస్.పి కార్యకర్తల మహా సదస్సును జయప్రదం చేయండి

ప్రజాభూమి అమలాపురం




అట్టడుగు ప్రజలందరికి అండగానిలుస్తు ప్రజాస్వామ్య వ్యవస్థను కాపాడే పార్టీ బిఎస్ పి అని ఆ పార్టీ నాయకులు స్పష్టం చేసారు. అమలాపురం లోని ఎర్రవంతెన వద్ద గల బి ఎస్ పి కార్యాలయంలో బుధవారము జరిగిన సమావేశంలో నాయకులు పాల్గొన్నారు .మార్చి పదిన విజయవాడ వెన్యూ పంక్షన్ హాల్లో జరుగు బహుజన సమాజ్ పార్టీ కార్యకర్తల మహా సదస్సును జయప్రదం చేయాలనీ జిల్లా ఇంచార్జ్ కాశి లక్ష్మీ భవానీ అన్నారు. దీనికి సంబం దింవిన కరపత్రాలను ఆవిష్కరించారు . అంబేద్కర్ కోనసీమ జిల్లాలో ఉన్నా బహుజనులు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి జాన్ మోషే,జిల్లా ఆర్గనైసింగ్ కార్యదర్శి కోలా త్రిమూర్తులు,అమలాపురం నియోజకవర్గం అధ్యక్షులు పెండెం శ్రీనివాస్,ఉపాధ్యక్షులు బుడితి దయా మహేష్, ప్రధాన కార్యదర్శి జె.ఎస్.డి.రాజు,తదితరులు పాల్గొన్నారు

## సీఎం పర్యటన ఏర్పాట్లను పరిశీలిస్తున్న జిల్లా కలెక్టర్

ప్రజాభూమి మార్కాపురం



మార్కాపురం లో ఈనెల 8న మహిళా దినోత్సవ సందర్భంగా ముఖ్యమంత్రి చంద్రబాబు పర్యటన నేపథ్యంలో హెలిప్యాడ్, సభా ప్రాంగణ స్థలాలను పరిశీలిస్తున్న జిల్లా కలెక్టర్ తమిమ్ అన్సరియా, ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డిఈ కార్యక్రమంలో పాల్గొన్న జాయింట్ కలెక్టర్, సబ్ కలెక్టర్,జిల్లా లోని అన్ని శాఖల అధికారులు

## మూవ్మెంట్ ఫర్ పీస్ అండ్ జస్టిస్ 20 వ ఆవిర్భావ దినోత్సవం

ప్రజాభూమి మార్కాపురం



మార్కాపురం మూవ్మెంట్ ఫర్ పీస్ అండ్ జస్టిస్ ఆవిర్భవించి మార్చి 5.. నేటికి 20 సంవత్సరాలు పూర్తి అయిన సందర్భంగామార్కాపురం పట్టణంలోని స్ఫూర్తి వెల్ఫేర్ మానసిక వికలాంగుల ఆశ్రమంలో యంపీజే ఆవిర్భావ వేడుకలను ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ఎంపీజే రాష్ట్ర అధ్యక్షులు షేక్ అబ్దుల్ రజాక్ మాట్లాడుతూ ఎంపీజే గత 20 సంవత్సరాల నుండి నిరంతరం ప్రజా సమస్యలను ప్రభుత్వ అధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించేందుకు కృషి చేస్తుందని, అలాగే పీడితులకు అండదండగా ఉంటూ వారి గొంతుకగా న్యాయ సహాయం అందిస్తుందని, అదేవిధంగా దేశంలో రాష్ట్రంలో మతోన్మాద, ఫాసిస్టు శక్తుల ప్రాబల్యం పెరుగుతున్న దృష్ట్యా వారిని ఎదుర్కోవడానికి ప్రజలను చైతన్యవంతం చేస్తూ మత మతసామరస్యాన్ని కాపాడెఃదుకు అవిరళ కృషి చేస్తుందని తెలిపారు. తదనంతరం మానసిక వికలాంగులతో కేక్ కట్ చేయించి పండ్లు, పలహారాలు ఇవ్వడం జరిగింది. ఎండ తీవ్రత దృష్ట్యా ఫ్యాన్ లేక ఇబ్బంది పడుతున్న దృశ్యాన్ని చూసి కొత్త ఫ్యాన్ ఇప్పించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎంపీజే పట్టణ అధ్యక్షులు షేక్ నాగూర్ మీరావాలి, పట్టణ ఉపాధ్యక్షులు సయ్యద్ మస్తాన్ వలి, షేక్ అబ్బాస్, జిల్లా నాయకులు షేక్ అమీర్ పాల్గొన్నారు.

## డిఎస్పీని మర్యాదపూర్వకంగా కలసిన ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ ఎగ్జిక్యూటివ్ మెంబరు

ప్రజాభూమి మార్కాపురం



మార్కాపురం ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ ఐ ఆర్ సి ఎస్.ఎగ్జికూటివ్ మెంబరు మరియు మానవత స్వచ్ఛంద సేవాసంస్థ కన్వీనర్ కపురం శ్రీనివాసరెడ్డి స్థానిక DSP నాగరాజు ను కలిసి, మార్కాపురం పోలీస్ సబ్ డివిజన్ పరధిలోవున్న యర్రగొండ పాలెం, కంభం మరియు దోర్నాల మండలాల పరిధిలో నూతనంగా ఏర్పాటు చేయబోతున్న "మానవత. స్వచ్ఛందసేవాసంస్థ" శాఖలకు తమ సంపూర్ణ సహాయ సహకారాలు అందించాలని కోరారు.ఆంధ్ర రాష్ట్రంలో 126 శాఖలతో, 95 వేల మంది. సభ్యులతో అనేకసేవాకార్యక్రమాతో ప్రజలకు సేవజేస్తూ అందరి అభిమానాన్ని చూరగొంటున్నటు వంటి విలువలతోగూడిన సంస్థ మన మానవత స్వచ్ఛంద సేవాసంస్థని కపురం శ్రీనివాస రెడ్డి తెలిపారు.ఈ సంస్థ, చివరి మజిలీలలో అనాధవృద్ధులకు,దిక్కులేని శవాల దహన సంస్కారాలకు సహాయ సహకారాలను దించడమే ఈ సంస్థ ప్రధాన లక్ష్యం. "దుఃఖ సమయంలో వున్న వారికి, వారి చివరి కన్నీటిబొట్టునైనా ఆపగలిగే ప్రయత్నమే"ఈ సంస్థ మహోన్నత మైన లక్ష్యమని డీఎస్పీ కి కపురం శ్రీనివాస రెడ్డి తెలిపారు.

## రోడ్డు ప్రమాద బాధితులకు నగదు రహిత చికిత్స పథకం ప్రారంభించిన ఎన్ డి ఏ ప్రభుత్వం

ప్రజాభూమి మార్కాపురం



మార్కాపురం రోడ్డు ప్రమాదానికి గురైన బాధితులకు నగదు రహిత చికిత్సను అందించేందుకు ప్రత్యేక పథకాన్ని కేంద్ర రోడ్డు రవాణా, హైవేల శాఖ మంత్రి నితిన్ గట్కరి ప్రకటించారని బిజెపి నియోజకవర్గ కిసాన్ మోర్చా జిల్లా అధ్యక్షుడు బొంతల కృష్ణ ఒక ప్రకటనలో తెలిపారు.ఈ పథకం కింద ఎవరైనా రోడ్డు ప్రమాదంలో గాయపడితే చికిత్సకు అయ్యే ఖర్చులు గరిష్టంగా రూ 1.50 లక్షలు ప్రభుత్వమేభరిస్తుంది. ప్రస్తుతం పైలెట్ ప్రాజెక్టుగా అమలు చేస్తున్న ఈ పథకాన్ని 2025 మార్చి నాటికి దేశవ్యాప్తంగా.విస్తరించనున్నారు.హిట్ అండ్ రన్ కేసుల్లో చనిపోయే వారి కుటుంబాలకు 2 లక్షల చొప్పున ఎక్స్గ్రేషియాను అందిస్తారు. రోడ్డు ప్రమాద బాధితులకు తక్షణ వైద్యం కోసం ఆసుపత్రులకు తరలించే గుడ్ సమ్మరిటన్ల రివార్డు మొత్తాన్ని 5 వేల రూపాయల నుంచి 25 వేలకు పెంచుతున్నట్లు కేంద్ర రోడ్డు రవాణా హైవేల శాఖ మంత్రి నితిన్ గట్కరి తెలిపి నట్లు బొంతల కృష్ణ తెలిపారు

## నామాల కాలువ నుఅభివృద్ధి చేయండి: గ్రామస్తులు

ప్రజాభూమి, రామచంద్రపురం

శ్రీవారు స్నానం చేసి నామాలు ధరించిన నామాల కాలువను అభివృద్ధి చేయాలని కొత్త నెన్నూరు గ్రామస్తులు రామచంద్రాపురం మండలం ఎంపీడీవో ను కోరారు. బుధవారం ఎంపీడీవో ఇందిరమ్మ మండలంలోని కొత్త నెన్నూరు దగ్గర సాక్షాత్తు శ్రీ వారు స్నానం చేసి నామాలు ధరించిన నామాల గట్టుపై ఉన్న శ్రీ వెంకటేశ్వర స్వామి వారిని దర్శించుకున్నారు. అనంతరం గ్రామస్తులు చందాలు వేసుకుని అక్కడ జరుగుతున్న అభివృద్ధి పనులను ఆమె పరిశీలించారు. అనంతరం ఆయక పవిత్ర స్థలం విశిష్టత గురించి గ్రామస్తులను ఆమె అడిగి తెలుసుకున్నారు. గ్రామస్తులు మాట్లాడుతూ ప్రతిరోజు అనేకమంది భక్తులు స్వామి దర్శనానికి వస్తున్నారని నామాలు కాలు దగ్గరికి దారు లేక అనేక ఇబ్బందులు పడుతున్నారన్నారు. భక్తుల కోసం గ్రామస్తులు చందాలు వేసుకుని రోడ్డును కొద్దిగా బాగు చేయడంతో పాటు నామాల కాలువ గట్టుపై ఉన్న పిచ్చి మొక్కలను అలాగే ప్రభుత్వ అధికారులు కూడా స్పందించి ఈ యొక్క పవిత్ర స్థలాన్ని అభివృద్ధి చేయాలని ఎంపీడీవోను కోరారు





## ఘనంగా మూవ్ మెంట్ ఫర్ పీస్ అండ్ జస్టిస్ ఆవిర్భావ దినోత్సవం

ప్రజాభూమి, ప్రొద్దుటూరు

మూవ్ మెంట్ ఫర్ పీస్ అండ్ జస్టిస్ సంస్థ 2005 మార్చి 5 న ఆవిర్భవించి నేటికీ 20 సంవత్సరాలు పూర్తి చేసుకున్న శుభ సందర్భంగా బుధవారం ఎంపీజే సభ్యులు స్థానిక జిల్లా ఆసుపత్రి లో రోగులకు పండ్లు, బ్రెడ్ ప్యాకెట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సలీం, రాయలసీమ ఇంచార్జ్ ఎండి అయూబ్ ఖాన్ మాట్లాడుతూ ఎంపీజే సంస్థ పేదలకు పీడితులకు అణగారిన వర్గాలకు మహిళలకు అండగా ఉంటూ వారి హక్కులు ఇప్పిస్తూ ప్రజా సేవలో ముందు ఉంటూ బీదరికం అనారోగ్యం అజ్ఞానాలను నిర్మూలిస్తూ ఆర్థిక దౌర్జన్యాలను అన్యాయాలను అరికడుతూ ప్రభుత్వ పాలన యంత్రాంగాలను వారి బాధ్యత పట్ల జాగృతి పరుస్తూ శాంతి భద్రతలను కాపాడుకుంటూ ప్రజల్లోకి చురుగ్గా వెళుతున్న సంస్థ , భవిష్యత్తులో ఎంపీజే సంస్థ ఇంకా ప్రజలకు వారి హక్కులను ఇప్పిస్తూ సేవ చేస్తూ ప్రజల మద్దతుతో ముందుకు వెళ్లాలని సూచించారు. జిల్లా ఆసుపత్రి సూపరింటెంట్ ఆనంద్ బాబు మాట్లాడుతూ ఎంపీజే సంస్థ సేవా కార్యక్రమం చేయడం చాలా హర్షించదగ్గ విషయం అన్నారు, ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు జాకీర్ ఉస్మి, పట్టణ అధ్యక్షులు హుస్సేన్ బాష, ఉపాధ్యక్షులు నజీర్,కార్యదర్శి మహ్మద్ రఫీ, మీడియా కార్యదర్శి మహమ్మద్ అస్లం, కోశాధికారి ఇస్మాయిల్, సభ్యులు ముక్తార్, రవి, అల్లా బకాష్, పాల్గొన్నారు.



## ఈ-పంట నమోదు పై తనిఖీ చేసి పరిశీలించన ఆర్డిఓ రామ్మోహన్

ప్రజా భూమి, చంద్రగిరి:

చంద్రగిరి నియోజకవర్గం, పాకాల మండలం, కె.వడ్డేపల్లి పంచాయతీ రెవెన్యూలో బుధవారం ఆర్డిఓ రామ్మోహన్ ఈ-పంట నమోదు పై ఆకస్మికంగా తనిఖీ చేసి పరిశీలించారు. కె.వడ్డేపల్లి పంచాయతీ 659 సర్వేలో నాటిన వరి పంటను పరిశీలించారు.ఈ-పంట నమోదు ప్రక్రియ రైతులకు వేగవంతంగా చేయాలని పేర్కొన్నారు.రైతులతో మర్యాదపూర్వకంగా నడుచుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో వి.ఏ.ఏ కౌశిక్,వీ.ఆర్.ఓ కృష్ణ పిళ్ళై,లక్ష్మి,వానాద్రి,రైతులు, తదితరులు పాల్గొన్నారు.



## పొలం పిలుస్తుంది కార్యక్రమంలో భాగంగా మిరప పంటను పరిశీలించిన ఏ ఓ

ప్రజాభూమి మార్కాపురం



మార్కాపురంమండలంలోని కొండేపల్లి, రామచంద్రపురం గ్రామాల యందు పొలం పిలుస్తుంది కార్యక్రమం మండల వ్యవసాయ అధికారి దేవి రెడ్డి శ్రీనివాసులు గారి అధ్యక్షతన నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో భాగంగా మండల వ్యవసాయ అధికారి దేవిరెడ్డి శ్రీనివాసులు గారు మాట్లాడుతూ రైతులకు సబ్సిడీపై ఏపీ.ఎం.ఐ.పి స్కీం ద్వారా డ్రిప్పు మరియు స్ప్రింక్లర్లు అందుబాటులో కలవని తెలియజేశారు అలాగే మే నెలలో రైతులు తమ పొలాల యందు లోతు దిక్కులు చేసుకోవాలని, తొలకరికి ముందే భూమి సారవంతంగా చేయుటకు పచ్చి రొట్టె ఎరువులు అయిన జీలుగ, జనుమ, పిల్లిపెసర సబ్సిడీపై అందుబాటులో ఉంటాయని రైతులకు తెలియజేశారు. కావున రైతులందరూ ఖచ్చితంగా పచ్చిరొట్ట విత్తనాలను వేసుకొవాలని, దీని ద్వారా 45 రోజుల పంట కాలంలో పంటను పొలంలో దుక్కి చేసుకున్న యడల మొక్కలకు పోషకాలు బాగా అంది పంట దిగుబడి పెరుగుతుందని తెలియజేశారు. అదేవిధంగా గవర్నమెంట్ ఆఫ్ ఇండియా వారు చేపట్టిన స్కూల్ సాయిల్ హెల్త్ ప్రోగ్రాం ప్రాజెక్ట్ లో భాగంగా కొండేపల్లి గ్రామంలో ఒంగోలు సాయిల్ హెల్త్ ల్యాబ్ ఏ.డి.ఏ సుచరిత గారి ఆధ్వర్యంలో భూసార పరీక్షలపై అవగాహన కార్యక్రమాలు నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో భాగంగా ఆమె మాట్లాడుతూ కొండపల్లి గ్రామంలో రైతుల పొలంలో తీసిన 50 మట్టి శాంపిల్ ఫలితాలను రైతులందరికీ 12 పారామీటర్స్ విలువలు ఎంత శాతం ఉన్నాయో వివరించారు. అలాగే డీ.ఆర్.సి ఏవో శ్రీ శైలజ గారు మాట్లాడుతూ భూసార పరీక్ష ఫలితాలకు అనుగుణంగా ఎరువు వాడకం ఉండాలని, తద్వారా పెట్టుబడి తగ్గి దిగుబడి పెంచుకొనుటకు మంచిగా ఈ ఫలితాలు ఉపయోగపడతాయని ఆమె తెలియజేశారు. అలాగే కొండేపల్లి స్కూల్ హెచ్.ఎం టి. భారతి గారు మాట్లాడుతూ ఈ స్కూల్ సాయిల్ హెల్త్ ప్రోగ్రాం ద్వారా పిల్లలకు చాలా ఉపయోగకరంగా ఉంటుందని ఈ నేటి బాలలే రేపటి పౌరులు కావున భూమి యొక్క సారవంతం పై పిల్లలకు మంచి అవగాహన పెరుగుతుందని తెలియజేశారు. రైతులందరికీ సాయిల్ హెల్త్ కార్డు రిజల్ట్ పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో కొండేపల్లి, రామచంద్రాపురం గ్రామ వి.ఏ.ఏలు హైమావతి, ఖైరున్ మరియు రైతులు పాల్గొన్నారు.

## బెల్లం అమ్మకాలపై వివరాలు తెలపాలన ఎక్సైజ్ అధికారులు

ప్రజాభూమి మార్కాపురం



మార్కాపురం ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం నాటు సారాయి నిర్మూలనకు ప్రతిష్టాత్మకంగా ప్రారంభించిన నవోదయం 2.0 కార్యక్రమంలోభాగంగామార్కాపురం ప్రొహిబిషన్ మరియు ఎక్సైజ్ ఇన్స్పెక్టర్ ఎం వెంకట రెడ్డి ఈ తారీకు నుండి5 న మార్కాపురం పట్టణంలోని హోల్ సేల్ బెల్లం వ్యాపారస్తులతో సమావేశంనిర్వహించడం జరిగింది. ఈ సమావేశం లో హోల్ సేల్ బెల్లం వ్యాపారస్తులు ప్రతి 15 రోజులకు ఒకసారి తమ వ్యాపారానికి సంబంధించిన క్రయ విక్రయాలకు సంబంధించిన సమాచారాన్ని ప్రొహిబిషన్ మరియు ఎక్సైజ్ స్టేషన్ వారికి వ్యాపారం లావాదేవీల గురించి సమాచారం ఇవ్వాలని, ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వ లక్ష్యమైన నాటు సారాయి రహిత రాష్ట్రంగా తీర్చిదిద్దేందుకు ప్రతి ఒక్కరూ వారి సహాయసహకారాలు అందించాలని కోరారు. అలాగే నాటు సారా తయారు చేసే వారికి బెల్లం సరఫరా చేసిన ఎడల వారిపై కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందనిప్రొహిబిషన్ మరియు ఎక్సైజ్ సీఐ ఎం వెంకటరెడ్డి. మరియు ఇన్స్పెక్టర్, మార్కాపురంకోరారు.

## వల్లివేడు పంచాయతీ మహిళలతో ముఖాముఖి కార్యక్రమం: పులివర్తి సుధా రెడ్డి

**- ముస్లిం కాలనీలో ఓవర్ హెడ్ ట్యాంక్ మరమత్తులు చేసి,త్రాగునీటి సమస్యను పరిష్కారం....**

**ఎమ్మెల్యేపులివర్తినానికిప్రత్యేకధన్యవాదాలు తెలియజేసిన ముస్లింలు...**

ప్రజాభూమి, చంద్రగిరి:




పాకాల మండలం, వల్లివేడు,ఈ-పాలగుట్టపల్లి,పేరసానిపల్లి పంచాయతీల లోని మహిళలతో,టిడిపి మహిళా నేత పులివర్తి సుధారెడ్డి ముఖాముఖి కార్యక్రమం బుధవారం నిర్వహించారు.మహిళలతో ముఖాముఖి కార్యక్రమానికి విచ్చేసిన పులివర్తి సుధా రెడ్డికి మహిళలు హారతులు పట్టి,గజమాలవేసి ఘన స్వాగతంపలికారు. గ్రామంలో వెలసిన అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలోపాకాల జడ్పిటిసి నంగా పద్మజ బాబు రెడ్డి, టిడిపి పాకాల మండల మహిళా అధ్యక్షురాలు చాముండేశ్వరి,చంద్రగిరి నియోజకవర్గ మహిళా అధ్యక్షురాలు సావిత్రి పాల్గొన్నారు.ఈ సందర్భంగా పులివర్తి సుధా రెడ్డి మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన ఆరు మాసాలలో వల్లివేడు పంచాయతీలో ముస్లిం కాలనీలో ఓవర్ హెడ్ ట్యాంక్,డ్రైనేజీ,లైట్లు మరమత్తులు చేసిందని పేర్కొన్నారు.ముస్లిం కాలనీలో ఓవర్ హెడ్ ట్యాంక్ మరమత్తులు చేసి,త్రాగునీటి సమస్యను పరిష్కరించారనిఅన్నారు. మహిళలు,చదువుకున్న ప్రతి ఒక్కరూ వ్యాపారవేత్తగా ఎదగాలని పేర్కొన్నారు.పాకాల మండలంలో మహిళల కోసం గార్మెంట్ పరిశ్రమము ఏర్పాటు చేస్తామని తెలియజేశారు.ప్రతి మహిళ ఆర్థికంగా అభివృద్ధి చెంది,కుటుంబానికి ఆసరాగా నిలవాలని అన్నారు.చదువుకున్న యువతకు ఉచిత శిక్షణ ఇచ్చి,ఉపాధి అవకాశాలు కల్పిస్తామని పేర్కొన్నారు.అనంతరం పంచాయతీల లోని సమస్యలను మహిళలను అడిగి తెలుసుకొని,పరిష్కరించే దిశగా చర్యలు చేపడుతామని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో టిడిపి మండల అధ్యక్షుడు బోయపాటి నాగరాజు నాయుడు,స్థానిక టిడిపి నేతలు,కూటమి ప్రభుత్వం నాయకులు,కార్యకర్తలు,మహిళలు,స్థానికులు పాల్గొన్నారు

## సుప్రీం కోర్టు మాజీ ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ చంద్రచూడ్ చేతులు మీదుగా జనరల్ సర్జరీ మాస్టర్ పట్టా పొందిన డాక్టర్. శర్మిష్ఠారాయ్..!

ప్రజాభూమి, చంద్రగిరి:



డిల్లీ యూనివర్సిటీ కి చెందిన మౌలానా ఆజాద్ మెడికల్ కళాశాల లో ఈ రోజు సాయంత్రం జరిగిన కాన్వోకేషన్ పంపిణీ కార్యక్రమం లో తిరుపతి కి చెందిన డాక్టర్. డొక్కా శర్మిష్ఠారాయ్, సుప్రీం కోర్టు మాజీ ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ చంద్రచూడ్ చేతులు మీదుగా పట్టా అందుకోవడం జరిగింది. 2020 వ సంవత్సరంలో జరిగిన పిజీ మెడికల్ నీట్ పరీక్ష లో రాష్ట్ర స్థాయిలో 108వ ర్యాంక్ సాధించి, డిల్లీ యూనివర్సిటీ లో జనరల్ సర్జరీ లో సీట్ పొందడం జరిగింది. ప్రస్తుతం జనరల్ సర్జరీ ఫస్ట్ క్లాస్ లో పాసై ఈరోజు పట్టా పొందడం జరిగింది. వీరి తండ్రి డొక్కా చి న గ ం గ య్య చంద్రగిరిలో మండలంలో వెలుగు ప్రాజెక్ట్ లో ఏపియం గాను,తల్లి యస్వీ యూనివర్సిటీ లో జూనియర్ అసిస్టెంట్ గా పనిచేస్తున్నారు. భవిష్యత్ లో సూపర్ స్పెషాలిటీ చేసి, పేదరోగులకు సేవ చేయాలని ఆమె తెలిపారు.

## జనసేన 12వ ఆవిర్భవ దినోత్సవసభను జయప్రదం చేయండి: దేవర మనోహర్..!

ప్రజా భూమి,చంద్రగిరి:



చంద్రగిరిజనసేన పార్టీ కేంద్ర కార్యాలయంలో బుధవారంనిర్వహించిన జనసేన పార్టీసమావేశంలోచంద్రగిరి నియోజకవర్గ ఇన్చార్జ్ దేవరమనోహర్ఆధ్వర్యంలోరాష్ట్ర కార్యదర్శి సుభాషిని,మండల పార్టీ అధ్యక్షులు, ఇన్చార్జులుసమక్షంలో ఈనెల 14న పిఠాపురంలో జరిగే జనసేన 12వ ఆవిర్భావ దినోత్సవ సభవాల్ పోస్టర్ నుఆవిష్కరించి, సభను జయప్రదం చేయాలని దేవర మనోహర్ కోరారుఈ సందర్భంగా నియోజకవర్గ ఇన్చార్జ్ దేవర మనోహర్ మాట్లాడుతూజనసేన పార్టీఅధినేత పవన్ కళ్యాణ్ పిలుపుమేరకు చంద్రగిరి నియోజకవర్గనలుమూలల నుండి గ్రామీణ స్థాయికార్యకర్తలతో పిఠాపురంలో జరిగే అవిర్భవ దినోత్సమునకు తరలి రావలని తెలిపారు.2019 నుండి 2025 వరుకు ప్రజా సమస్యల పైఅనేక పోరాటాలు చేసామని,ఆ పోరాటం ఫలితంతోఎన్డీఏ కూటమి అధికారాన్నిచేపట్టిం దన్నారు.నాకు ఎమ్మెల్యే టికెట్ వస్తే ఎలాంటి కసితో పని చేస్తానోఅంతేకసిగా కూటమి విజయానికి పనిచేశానన్నారు.6మండల పార్టీల అధ్యక్షులు చంద్రగిరి కేంద్రపార్టీ కార్యాలయంలో అందుబాటులోఉంటారనిప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేసారని,జనసేన అధినేత పవన్ కళ్యాణ్ ఆశయ సాధనకు,కార్యకర్తల కష్టాలకు అండగా ఉంటానని అన్నారు.పిఠాపురం వచ్చేవారికి రవాణా సౌకర్యం ఏర్పాటు చేస్తున్నామని, పదేండ్లకష్టానికి ఫలితం ప్రతిబింబించేలా, పండగా వాతావరణంలోజనసేన ఆవిర్భావ సభకు జనసైనికులు,పవన్ కళ్యాణ్ అభిమానులు,కార్యకర్తలు, నాయకులు,భారీగా తరలివచ్చి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని అన్నారు.ఈ కార్యక్రమంలోమండల అధ్యక్షులు, ఇన్చార్జీలు కిషోర్ ,వెంకట్, యువరాజ్, నాని, యువకిశోర్, రూపేష్, కిరణ్ ,రాకేష్ ,వీర మహిళలు విజయనిర్మల,మంజుల వాణి,మండల నాయకులు జనసైనికులు పాల్గొన్నారు.

Printed and Published and owned by A.RAMAMOHANREDDY,Printed at Mohaneeswar Publications, D.No. 59-2-1,Ashoknagar 1st lane.Mogalrajpuram,Vijayawada-520008,Krishna district, Andhra Pradesh and Published from D.NO. 59-2-1,Ashoknagar1st lane,Mogalrajpuram,Vijayawada-520008,Krishna district, Andhra Pradesh, Editor :A.RAMAMOHANREDDY, RNI NO. APTEL/2011/41440, Phone No. Cell : 9502116677